అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
శుక్రవారం 2-6-2023 సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 101 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు వెల : 6.50

బతుకు అంటేనే దుర్భరం అన్న రోజుల నుంచి సంక్షేమం అంటే ఇదే అన్న స్థితికి చేరింది తెలంగాణ. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకం రూపకల్పనలో వినూత్నమైనది, అమలులో విప్లవాత్మకమైనది. ప్రతీది పేదల అభ్యున్నతికి తీసుకొచ్చిందే. పథకాల రూపకల్పనలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు తన మార్కు చూపించారు.





2 కోట్ల ఎకరాల మాగాణ.. నా తెలంగాణ

నాడు బీడు భూములు.. నేడు పచ్చని భూములు, నాడు కరెంటు కోతలు.. నేడు నిరంతర వెలుగులు, నాడు క్షామం.. నేడు క్షేమం. ఇదీ తెలంగాణ సాధించిన విజయం, తెలంగాణ రైతన్న గడించిన ఘనవిజయం. రెండు కోట్ల ఎకరాల మాగాణం అని గర్వంగా చెప్పకొనే గెలుపు. రూ.లక్ష కోట్ల సంపద సృష్టించాం అని పండుగ చేసుకొనేంత సంబురం.

'రైతుబంధు'



ఉమ్మడి రాష్ట్రంలో కరువు, పేదరికంతో అల్లాడిన తెలంగాణ రైతన్న.. సాగుకు పెట్టుబడి కూడా పెట్టలేని దుస్థితికి చేరాడు. పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి, అధిక వడ్డీల బారిన పడి ప్రాణాలు తీసుకున్నాడు. ఈ పరిస్థితిని తరిమికొట్టేందుకు సీఎం కేసీఆర్ రైతుబంధుకు శ్రీకారం చుట్టారు. ప్రతి రైతుకు ఎంత భూమి ఉంటే అంత భూమికి ఏటా ఎకరాకు రూ.10 వేలు చొప్పన 65 లక్షల మందికి పెట్టుబడి సాయం అందిస్తున్నారు. 2018 వానకాలం సీజన్ నుంచి ఇప్పటి వరకు 10 సీజన్లలో ఏకంగా రూ.65,192 కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేశారు. ఇంత భారీ మొత్తం రైతుల ఖాతాల్లో జమ చేసిన ఏకైక ప్రభుత్వం దేశంలో తెలంగాణ మాత్రమే.

ఉచిత విద్యుత్తు

2016 ఏప్రిల్ 1 నుంచి 9 గంటల ఉచిత విద్యుత్తును, 2018 జనవరి 1 నుంచి 24 గంటల ఉచిత, నాణ్యమైన విద్యుత్తును తెలంగాణ సర్కారు అందిస్తున్నది. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే.

లక్ష కోట్లు పెరిగిన వ్యవసాయ సంపద

2014-15లో పంటలు, పశు సంపద, చేపల నుంచి వచ్చిన ఆదాయం రూ.73,658 కోట్లు మాత్రమే. ఇందులో పంటల వల్ల వచ్చిన ఆదాయం రూ.41,706 కోట్లు. అదే 2020-21లో వ్యవసాయం, అనుబంధ రంగాల నుంచి వచ్చిన మొత్తం ఆదాయం రూ.1.80 లక్షల కోట్లు. ఇందులో పంటల నుంచి వచ్చిన ఆదాయం రూ. 80 వేల కోట్లు. అంటే ఏడేండ్ల కాలంలో లక్ష కోట్ల ఆదాయం పెరిగింది.

బీమాతో ధీమా

రైతు ఏ కారణం చేత మరణించినా ఆ కుటుంబానికి ఆర్థిక అండ కల్పించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. ఇందుకోసం రైతుబీమా పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం ద్వారా ఆ రైతుకుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నారు. దీనికి బీమా పాలసీ మొత్తాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తున్నది. ఇలా నాలుగేండ్లలో 1,00,782 రైతు కుటుంబాలకు రూ.5,039 కోట్లు పరిహారంగా చెల్లించింది.

గత ఏడేండ్లలో 43.26 లక్షల మందిని రైతులకు రూ.857.27 కోట్లతో 38.34 లక్షల క్వింటాళ్ల వివిధ రకాల పంటల విత్తనాలు రాయితీపై సరఫరా

మద్దతు ధర, కొనుగోలు కేంద్రాలు

రైతులు పండిస్తున్న ప్రతి గింజకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే. ధాన్యం మాత్రమే కాకుండా, ఇతర పంటలను కూడా ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నది. కందులు, మక్కలు, జొన్నలు, శనగలు, పొద్దుతిరుగుడు వంటి పంటలను కొంటున్నది. 2014 నుంచి ఇప్పటి వరకు రూ.10,805 కోట్ల విలువైన 41.09 లక్షల టన్నుల ఉత్పత్తులను ప్రభుత్వం కొన్నది.



సంక్షేమ జయ కేతనం.. నా తెలంగాణ

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలపై చేస్తున్న ప్రతి పైసాకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రతిఫలం దక్కుతున్నది. ఆసరా పింఛన్లతో వయోవృద్ధులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా దక్కడంతోపాటు, కుటుంబంలోనూ ఆదరణ పెరిగింది. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో బాల్య వివాహాలకు అడ్డుకట్ట పడింది. మాతా శిశు మరణాల రేటు కూడా గణనీయంగా తగ్గింది. గొర్ల పంపిణీ పథకం ద్వారా రాష్ట్రంలో మాంసం ఉత్పత్తి గతంతో పోల్చితే 22 శాతం పెరిగింది. చేపల ఉత్పత్తిలోనూ దూసుకుపోతున్నది. గురుకుల విద్యాలయాల స్థాపన ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల విద్యాభివృద్ధిలో నవశకం మొదలైంది. డ్రాపౌట్స్ తగ్గి, ఉన్నత చదువులు చదివే బాలికల సంఖ్య పెరిగింది. మైనారిటీ బాలికల విద్యలో దేశంలోనే తెలంగాణ నంబర్ 1గా నిలవటం గర్వకారణం. ఒక్కటని కాదు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకం ఆశించిన స్థాయికి మించి సత్ఫలితాలను ఇస్తున్నది. సంక్షేమ పథకాల అమలులో దేశానికే తెలంగాణ రోల్ మాడల్‌గా నిలుస్తున్నది.



ఆధ్యాత్మిక వైభవం.. నా తెలంగాణ

తెలంగాణ రాష్ట్రం ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరించుకున్నది. దేశంలో ఎక్కడా లేని విధంగా ఓ ప్రణాళికాబద్ధంగా ఆలయాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. దేశంలోనే అత్యంత పురాతన పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా పేరొందిన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దాదాపు రూ.1,200 కోట్ల వ్యయంతో పునర్నిర్మించిన ప్రభుత్వం, ఇదే క్రమంలో రాష్ట్రంలోని ఇతర ప్రముఖ ఆలయాలను సైతం క్రమంగా అభివృద్ధి చేస్తున్నది. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్(ఎస్‌డీఎఫ్) పథకం కింద జిల్లాల్లో ఆలయాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నది.




దళితబంధు దర్జా.. నా తెలంగాణ

దళితుల సముద్ధరణకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా దళితబంధుకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నది. సొంత వ్యాపారాలు, తెలిసిన, నచ్చిన ఉపాధి మార్గాన్ని ఎంచుకుని జీవించడానికి దళితకుటుంబాలకు ఎలాంటి షరతులు, బ్యాంకు లింకేజీ లేకుండా ఏక మొత్తంగా రూ.10 లక్షల నగదును అందిస్తున్నది. పథకం ద్వారా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 38,323 దళిత కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని అందజేసింది. రూ.4,400 కోట్ల నిధులను వెచ్చించింది. ఈ పథకానికి 2023-24 బడ్జెట్‌లోనూ భారీగా నిధులను కేటాయించింది. హుజూరాబాద్‌లో పూర్తిస్థాయిలో అమలు చేయగా, మిగిలిన 118 నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి 1,100 మంది చొప్పన దళితబంధు పథకం ద్వారా ఆర్థిక సాయాన్ని అందజేయాలని నిర్ణయించింది. అందుకోసం బడ్జెట్‌లో రూ.17,700 కోట్లు కేటాయించింది.

దళితబంధు అమలుకు గుర్తించిన అర్హులు 38,323 మంది

నగదు పొందిన లబ్ధిదారులు 38,323 మంది (100%)

గ్రౌండింగ్ పూర్తయిన యూనిట్లు 38,323 (100%)



ధరిత్రికి హరిత హారం.. నా తెలంగాణ

రాష్ట్ర ప్రభుత్వ చర్యలతో తెలంగాణలో గ్రీన్‌కవర్ 18 శాతం నుంచి 31.6 శాతానికి పెరిగింది.

2015లో తెలంగాణలో గ్రీన్‌కవర్ 19.854 చదరపు కిలోమీటర్లు ఉండగా, 2021 నాటికి అది 21,214 చదరపు కిలోమీటర్లకు పెరిగింది.

పచ్చదనం పెంపులో హైదరాబాద్‌కు గ్రీన్‌సిటీ అవార్డు దక్కింది. లివింగ్ గ్రీన్ ఫర్ ఎకనమిక్ రికవరీ అండ్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ అవార్డునూ హైదరాబాద్ దక్కించుకున్నది.

తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ మానసపుత్రికగా చేపట్టిన 'తెలంగాణకు హరితహారం' కార్యక్రమంతో రాష్ట్రమంతా పచ్చదనం పరుచుకుంటున్నది. హరితహారం ద్వారా ఇప్పటి వరకు 268.13 కోట్ల మొక్కలను నాటారు. 19 వేల ఆవాసాలు, గ్రామపంచాయతీల్లో పార్కులను ఏర్పాటు చేశారు. పల్లెలు, పట్టణాల్లో ప్రకృతి వనాలు, పార్కులు ఏర్పాటుతో ఆహ్లాదకర వాతావరణం నెలకొన్నది. యాదాద్రి మాడల్ ప్లాంటేషన్ హరితహారంలో ఒక అద్భుతం. పట్టణాల స్థానికసంస్థల బడ్జెట్‌లో కనీసం10 శాతం కచ్చితంగా హరితహారం, మొక్కల పెంపకం, సంరక్షణ, నర్సరీలు తదితర వాటి కోసం ఖర్చు చేయాలని నిర్ణయించారు. హరితహారం కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవటానికి హరితనిధిని ఏర్పాటు చేశారు.



చదువుల తల్లి.. నా తెలంగాణ

తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంగ్లిష్ మీడియంలో చదివించాలని చూస్తున్నారు. సర్కారు బడుల్లో తెలుగు మీడియంలోనే బోధించడంతో ఇలాంటి వారికి ప్రైవేట్ చదువులే దిక్కవుతున్నాయి. దీంతో ఫీజు భారం మోయక తప్పని పరిస్థితి తలెత్తింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని 26 వేల సర్కారు బడుల్లో 1-8 తరగతులకు ఇంగ్లిష్ మీడియం చదువులను ప్రారంభించారు. రాబోయే విద్యాసంవత్సరం నుంచి 9వ తరగతి వరకు విస్తరించనున్నారు.

సర్కారు బడుల స్వరూపాన్ని సమగ్రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు - మన బడి, మన బస్తీ - మన బడి కార్యక్రమాన్ని చేపట్టింది. మూడు విడుతల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టగా, 2022-23లో మొదటి విడతలో 1,240 బడులు సిద్ధమయ్యాయి. అందులో పూర్తయినవి పూర్తయినట్టు ప్రారంభోత్సవాలు చేశారు. మొత్తం 3 విడతల్లో 3,41,265 డ్యూయల్ డెస్క్‌బల్లలు, 1,39,585 గ్రీన్ చాక్‌పీస్ బోర్డులను అమర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

డిజిటల్ క్లాసులకు 2014కు ముందు సైట్ బడ్జెట్ రూ.300 కోట్లే కాగా, ప్రస్తుతం రూ.451 కోట్లకు చేరింది.

తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా 35 గురుకుల పాఠశాలలు నడుస్తున్నాయి. 2020-21లో రూ.160 కోట్లు, తాజాగా 172 కోట్లు ఇచ్చారు.

జారీచేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ





నిండు కుండ.. నా తెలంగాణ

రూ.38,405.2 కోట్లు
2004-14 వరకు పదేండ్లలో తెలంగాణ ప్రాజెక్టులపై ఉమ్మడి సర్కారు పెట్టిన ఖర్చు

రూ.1.69 లక్షల కోట్లు
2014-23 వరకు 9 ఏండ్లలో ప్రాజెక్టులపై తెలంగాణ సర్కారు వెచ్చించిన మొత్తం

75 ఏండ్లలో దేశవ్యాప్తంగా పెరిగిన సాగు విస్తీర్ణం 7.7%

9 ఏండ్లలో తెలంగాణలో పెరిగిన సాగు విస్తీర్ణ శాతం 117%

9 ఏండ్లలో పెరిగిన సగటు భూగర్భ జల మట్టం 4.14 మీటర్లు

ఏడేండ్లలో తెలంగాణ సర్కారు పూర్తి చేసిన పెండింగ్ ప్రాజెక్టులు: కల్వకుర్తి, రాజీవ్ భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, మిడ్‌మానేర్, సింగూరు కెనాల్స్, ఎల్లంపల్లి, కిన్నెరసాని, పాలెంవాగు, కుమ్రంభీం, మత్తడివాగు, నీల్వాయి, జగన్నాథపూర్

తెలంగాణ ఏర్పాటు తరువాత మొదలుపెట్టి పూర్తిచేసిన ప్రాజెక్టులు: కాళేశ్వరం, చనాకా కొరాట బరాజ్, సమ్మక్కసారక్క బరాజ్, భక్తరామదాసు, తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం



పవర్ హౌస్.. నా తెలంగాణ

- రాష్ట్రం ఏర్పడినప్పుడు మన విద్యుత్తు స్థాపిత సామర్థ్యం 7,778 మెగావాట్లు మాత్రమే. గత 9 ఏండ్లలో దీన్ని రెట్టింపు కంటే ఎక్కువగా సాధించాం. ప్రస్తుతం 18,567 మెగావాట్లకు స్థాపిత సామర్థ్యం చేరుకున్నది.
- రాష్ట్రం ఏర్పడినప్పుడు 128 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగం (6.6.2014 నాడు) ఉండగా, 14.3.2023 నాడు ఏకంగా 297.89 మిలియన్ యూనిట్ల వినియోగం జరిగింది. ఇది కూడా ఒక రికార్డు.

వ్యవసాయానికి 24 గంటల పూర్తి ఉచిత విద్యుత్తు

వ్యవసాయంతోపాటు రాష్ట్రంలోని ప్రతి రంగానికి 24 గంటలపాటు నిరంతరాయంగా విద్యుత్తును అందించేందుకు వీలుగా రూ.39,321 కోట్లతో ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలను బలోపేతం చేశారు. 2018 జనవరి 1 నుంచి పూర్తిస్థాయిలో నిరంతరాయంగా 24 గంటల విద్యుత్తును పూర్తి ఉచితంగా కొనసాగిస్తున్నారు. ఇది దేశంలోనే రికార్డు. అందుకే అనేక రాష్ట్రాల నుంచి అధికారులు, రైతులు, సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు వచ్చి ఇక్కడ రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్తును అధ్యయనం చేస్తున్నాయి.



భువన భవన విజయం.. నా తెలంగాణ

తెలంగాణలో రోడ్లు, భవనాల శాఖ అద్వితీయమైన విజయాలను నమోదు చేసింది. తొమ్మిదేండ్లలోనే 102లక్షల చదరపు అడుగుల మేర భవనాలు, 8,578 కిలోమీటర్లమేర రోడ్లు, 382 వంతెనలను నిర్మించి తనకు మరే రాష్ట్రమూ సాటిరాదని నిరూపించింది. నూతన సచివాలయం, 125 అడుగుల పొడవైన అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్మారక చిహ్నం వంటి కట్టడాలను నిర్మించింది. తెలంగాణ ఏర్పాటుకు ముందు కేవలం 30.43 లక్షల చదరపు అడుగుల ప్రభుత్వ భవనాలు ఉండగా, తెలంగాణ ఏర్పాటైన తర్వాత తొమ్మిదేండ్లలో 300 రెట్లు అధికంగా.. అంటే 102.02 లక్షల చదరపు అడుగుల మేర కొత్త నిర్మాణాలు పూర్తి చేసింది.

బీఆర్ అంబేద్కర్ సచివాలయం

రూ.617 కోట్లతో ప్రభుత్వం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మించింది. 28 ఎకరాల్లో 7,79,982 చదరపు అడుగుల విస్తీర్ణంలో 7 అంతస్థుల్లో 265 అడుగుల ఎత్తుతో దీనిని నిర్మించారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఆయా శాఖల ముఖ్య అధికారులు, ఆయా శాఖల కార్యాలయాలను విశాలంగా నిర్మించారు. అన్ని శాఖలూ ఒకే సముదాయంలో ఉండటం దీని ప్రత్యేకత. ఇంత ఎత్తయిన సచివాలయం ఏ రాష్ట్రంలోనూ లేదు. 26 నెలల రికార్డు సమయంలో దీని నిర్మాణాన్ని పూర్తి చేశారు.



పరిశ్రమల ప్రాభవం

- దేశం నుంచి అంతర్జాతీయ మార్కెట్‌కు జరుగుతున్న ఎగుమతుల్లో తెలంగాణ హవా కొనసాగుతున్నది. దేశం నుంచి జరుగుతున్న 75 శాతం ఎగుమతులు ఐదు రాష్ట్రాలనుంచే జరుగుతుండగా, అందులో తెలంగాణ కూడా ఒకటి.
- రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సామాజిక, ఆర్థిక నివేదిక-2022 ప్రకారం, 2021-22లో తెలంగాణ నుంచి రూ. 2,65,510 కోట్ల విలువైన సరుకు, సేవలు అంతర్జాతీయ మార్కెట్‌కు ఎగుమతి అయ్యాయి.
- 2014-23 మధ్య పరిశ్రమల కోసం టీఎస్ఐఐసీ ద్వారా 28,500 ఎకరాల కేటాయింపు.
- టీఎస్ఐఐసీ ఆధ్వర్యంలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో పారిశ్రామికవాడల ఏర్పాటు.
- వీటి ద్వారా వచ్చిన పెట్టుబడులు రూ. 2.62 లక్షల కోట్లు, 17.62 లక్షలమందికి ఉద్యోగాలు.



ఆరోగ్యం.. ఆనందం

ఉమ్మడి రాష్ట్రంలో కునారిల్లిన వైద్యారోగ్య రంగం స్వరాష్ట్రంలో తొమ్మిదేండ్లలోనే దేశానికి ఆదర్శంగా ఎదిగింది. సీఎం కేసీఆర్ మార్గనిర్దేశనంలో అమలు చేస్తున్న విప్లవాత్మక పథకాలు, వినూత్న కార్యక్రమాలు ప్రజావైద్యంపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయి. ఫలితంగా ఒకప్పుడు నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అని పాడుకున్న రోజుల నుంచి.. నేను పోత బిడ్డో సర్కారు దవాఖానకు అని సంబురంగా వెళ్లే రోజులు వచ్చాయి.

న్యూట్రిషన్ కిట్ : గర్భిణుల్లో పోషకాహార లోపం, రక్తహీనత లేకుండా కాపాడేందుకు ప్రభుత్వం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్ పథకాన్ని ప్రారంభించింది.

కేసీఆర్ కిట్.. మాతాశిశు సంరక్షణపై ప్రత్యేక కేసీఆర్ కిట్లు, అమ్మ ఒడి వాహనాలు వంటి పథకాలను ప్రవేశపెట్టారు. ఇప్పటివరకు 13.91 లక్షల మంది లబ్ధి పొందగా, ప్రభుత్వం రూ.1,420 కోట్లు ఖర్చు చేసింది.

కంటివెలుగు: అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా కోటిన్నర మందికి పరీక్షలు నిర్వహించి 80 లక్షల మందికి కండ్లద్దాలు పంపిణీ చేశారు.



ఐటీలో మేటీ.. నా తెలంగాణ

ఐటీ ఎగుమతులు 26%, ఉద్యోగాలు 24% వృద్ధి

ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 లక్షల మందికి ఉపాధి

దేశంలో స్టార్టప్ క్యాపిటల్‌గా నిలిచిన తెలంగాణ

భారీగా పెరిగిన పెట్టుబడులు రెట్టింపైన కొలువులు

ద్వితీయ శ్రేణి నగరాలకూ విస్తరించిన సాఫ్ట్‌వేర్

కొత్తగా గ్రిడ్ పాలసీ: హైదరాబాద్ గ్రోత్ డిస్పర్షన్ (గ్రిడ్)పాలసీలో భాగంగా ఔటర్ రింగు రోడ్డు లోపల ఉన్న 11 పారిశ్రామిక వాడలను ఐటీ పార్కులుగా అభివృద్ధి చేసేందుకు ఆదేశాలను జారీ చేసింది.

ప్రస్తుతం ఐటీ ఎగుమతులు 26 శాతం ఉండగా, ఐటీ ఉద్యోగావశాలు 24 శాతం వృద్ధి చెందాయి. ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో స్థానం పొందిన 20కి పైగా బహుళ జాతి కంపెనీలు(ఎంఎన్‌సీ) హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయి.

స్టార్టప్ క్యాపిటల్: టీహబ్ తో వేల స్టార్టప్‌లు పుట్టుకొచ్చాయి. హైదరాబాద్ కేంద్రంగా స్టార్టప్‌లు తమ కార్యకలాపాలను నిర్వహిస్తూ, విశ్వవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రణాళికలు రచించుకుంటున్నాయి. ఇటీవల హైదరాబాద్ కేంద్రంగా జరిగిన టై గ్లోబల్ సమ్మిట్-100 ఎమర్జింగ్ స్టార్టప్‌ల జాబితాలో టీ-హబ్ లోని 13 స్టార్టప్‌లకు చోటు లభించింది.



విశ్వ నగర దృశ్యం..

హైదరాబాద్‌ను దేశంలో అగ్రభాగాన నిలిపింది తెలంగాణ ప్రభుత్వం. తొమ్మిదేండ్లలోనే బెస్ట్ సిటీగా మార్చి ప్రపంచ దేశాలను హైదరాబాద్ వైపు తిప్పింది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు జీహెచ్ఎంసీ విశేష కృషి చేస్తున్నది.

జీహెచ్ఎంసీ పరిధిలో ప్రతిరోజు ఆరు వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయి. వీటిని 4,500 స్వచ్ఛ ఆటోల ద్వారా ఇంటింటి నుంచి, కమర్షియల్ ప్రాంతాల నుంచి సేకరిస్తున్నారు. వీటిని నగరంలోని 17 ట్రాన్స్‌ఫర్ స్టేషన్లకు తరలిస్తున్నారు.

రవాణా వ్యవస్థను సిగ్నల్ రహితం గా మార్చింది. తొలి విడతలో రూ.5,937 కోట్లతో 48 చోట్ల ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్టులతో తొమ్మిదేండ్లలోనే 35 చోట్ల (రూ.3,248.53 కోట్లు) ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు, ఆర్వోబీలు, ఆర్‌యూబీలను అందుబాటులోకి తీసుకువచ్చింది. మరో 13 చోట్ల రూ.3,515.33 కోట్ల విలువైన పనులు పురోగతిలో ఉన్నాయి.

జారీచేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ

సంపాదకీయం

మరో మలుపులో ఉక్రెయిన్ సంక్షోభం

పశ్చిమ దేశాల కుట్రలో పావుగా మారిన ఉక్రెయిన్ మీద రష్యా ప్రారంభించిన సైనిక చర్య గురువారం నాటికి 463వ రోజులో ప్రవేశించింది. జెలెన్స్కీ సేనల వద్ద పాత అస్త్రాలు ఇంకేమాత్రం లేవు. ఊఇప్పుడు అమెరికా, నాటో కూటమి దేశాలు అందించిన ఆధునిక

> నెలల తరబడి బఖుమత్ అనే పట్టణాన్ని స్వాధీనం చేసుకొనేందుకు ప్రైవేటు రష్యా సాయుధ దళాలు జరిపిన దాడులతో మే 21న ఆ పట్టణం స్వాధీనమైంది. తరువాత పుతిన్ సేనలకు దాన్ని అప్పగించారు. తొలుత ఉక్రెయిన్ నేత జెలెన్స్కీ బుకాయించినప్పటికీ తొమ్మిది రోజుల తరువాత ఉక్రెయిన్ మిలిటరీ అంగీకరించింది. పశ్చిమ దేశాలు పుతిన్ సేనలను ఎదుర్కొనే ఎత్తుగడలను మార్చినట్లు కనిపిస్తోంది. దానికి అనుగుణంగానే మాస్కో కూడా వ్యవహరిస్తోంది. ఏ క్షణమైనా పరిస్థితి మరింతగా దిగజారే సూచనలు కనిపిస్తున్నాయి.

అస్త్రాలు, వాటిని ఉపయోగించేందుకు అవసరమైన శిక్షణ తీసుకుంటున్నారు. ఉక్రెయిన్ మిలిటరీ, దానితో పాటు దాడులకు సిద్ధం అవుతున్న కిరాయి మూకలు ఎదురుదాడులకు అనువైన తరుణం కోసం ఎదురు చూస్తున్నట్లు వార్తలు. దానికి ముందుగా గత కొద్ది రోజులుగా మాస్కో నగరం మీద, సరిహద్దులోని రష్యా ప్రాంతాల మీద ఉక్రెయిన్ జరుపుతున్న డ్రోన్ దాడులను చూస్తే రెండు దేశాల మధ్య ప్రారంభమైన పోరు కొత్త మలుపు తిరుగుతోందనటానికి సూచికగా పరిగణిస్తున్నారు. తమ భూ భాగాన్ని రక్షించుకొనేందుకు ఆత్మ రక్షణ దాడులు జరుపుతున్నట్లు చెబుతున్న ఉక్రెయిన్ ఇప్పుడు పశ్చిమ దేశాల కుట్రలో భాగంగా ఏకంగా రష్యా మీదకు కాలుదువ్వుతోంది. నిజానికి అక్కడ జరుగుతున్నది పశ్చిమ దేశాల పరోక్ష యుద్ధం అన్నది తెలిసిందే. దాని కొనసాగింపుగా నేరుగా మంగళవారం మాస్కో నగరం, బుధవారంనాడు రష్యాలోని కొన్ని ప్రాంతాల్లోని, నివాసాలు, ఒక చమురు శుద్ధి కర్మాగారం మీద డ్రోన్ల దాడి జరిపారు. కొన్ని భవనాలు దెబ్బతినటం, ఒకరి మృతి, కొందరు గాయపడటం తప్ప పెద్దగా నష్టమేమీ జరగనప్పటికీ సంక్షోభాన్ని మరో మలుపు తిప్పేందుకు చూస్తున్నారన్నది స్పష్టం. పుతిన్ సేనలు ఉఉకెయిన్ మీద క్షిపణి దాడులను కొనసాగిస్తూనే ఉన్నాయి.



తాజా దాడులు ఉగ్రవాద చర్య అనీ దీని వెనుక అమెరికా హస్తం ఉందని రష్యా విమర్శించింది. ఈ దాడులతో తమకు ప్రత్యక్షంగా ఎలాంటి సంబంధం లేదని, వాటిని చూస్తూ తాము సంతోషిస్తున్నామని ఉక్రెయిన్ ప్రకటించటాన్ని బట్టి ఉగ్రదాడులన్నది స్పష్టం. మాస్కో నగరం, ఇతర ప్రాంతాల మీద జరిగిన డ్రోన్ దాడుల గురించి తమకు స్పష్టత లేదని, ఏదో జరిగిందన్న సమాచారం తప్ప నిర్దిష్టంగా ఏమీ చెప్పలేమని, సమాచారాన్ని సేకరిస్తున్నామని అమెరికా భద్రతా మండలి ప్రతినిధి కిర్బీ చెప్పటం తప్పించుకొనే మాట తప్ప మరొకటి కాదు. పరోక్షంగా లేదా ప్రత్యక్షంగా గానీ రష్యా భూ భాగాల మీద దాడులను తమ ప్రభుత్వం సమర్ధించదని అన్నాడు. అమెరికా ఏమి చెప్పుకున్నప్పటికీ దాని మోసకారితనం దాస్తే దాగేది కాదు. మే మూడవ తేదీన క్రెమ్లిన్ మీద జరిపిన డ్రోన్ దాడిలో ఉక్రెయిన్ ప్రత్యేక దళాలు లేదా మిలిటరీ గూఢచారుల హస్తం ఉందని అమెరికా అధికార వర్గాలు చెప్పినట్లు న్యూయార్క్ టైమ్స్ పత్రిక రాసింది. అదే విధంగా క్రిమియా వంతెన పేల్చివేత తమ పనేనని తొమ్మిది నెలల తరువాత ఉక్రెయిన్ మే 27న అంగీకరించింది. ఇవేవీ అమెరికా లేదా నాటో హస్తం లేకుండా జరిగేవి కాదు.

అమెరికా, ఇతర పశ్చిమ దేశాల ఆధునిక అస్త్రాలను కూడా అడ్డుకోగల సత్తా ఉన్న రష్యా ఏకంగా తన రాజధాని మీదకు వదిలిన డ్రోన్లను ఎలా అడ్డుకోలేకపోయిందన్న ప్రశ్న తలెత్తింది. తమ రక్షణ వ్యవస్థలు మామూలుగానే పని చేశాయని, ఇంకా మెరుగుపరుచుకోవాల్సి ఉందని అధ్యక్షుడు పుతిన్ చెప్పాడు. ఖండాంతర క్షిపణుల వంటి భారీ దాడులను ఎదుర్కొనేందుకు అవసరమైన ఏర్పాట్లన్నీ ఉన్నాయని, తక్కువ ఎత్తులో ఎగురుతూ వచ్చే డ్రోన్లకు సంబంధించి ఉన్న లోపాన్ని సరిచేస్తున్నట్లు అధికారులు వివరించారు. బెల్‌గోరోడ్ ప్రాంతం మీద డ్రోన్ల దాడి జరిపింది తామేనని ఫ్రీడమ్ ఫర్ రష్యా లెజియన్ అనే సంస్థ చెప్పుకుంది. వీరు ఉక్రెయిన్ మీద జరుపుతున్న దాడులను ప్రతిఘటిస్తున్న అక్కడి రష్యన్ తెగవారని చెబుతున్నారు. రష్యా మీద రష్యన్లే తిరగబడుతున్నారన్న పశ్చిమ దేశాల ప్రచారదాడిలో భాగంగా ఇలాంటి ప్రకటనలు కూడా వెలువడవచ్చు. నెలల తరబడి బఖుమత్ అనే పట్టణాన్ని స్వాధీనం చేసుకొనేందుకు ప్రైవేటు రష్యా సాయుధ దళాలు జరిపిన దాడులతో మే 21న ఆ పట్టణం స్వాధీనమైంది. తరువాత పుతిన్ సేనలకు దాన్ని అప్పగించారు. తొలుత ఉక్రెయిన్ నేత జెలెన్స్కీ బుకాయించినప్పటికీ తొమ్మిది రోజుల తరువాత ఉక్రెయిన్ మిలిటరీ అంగీకరించింది. పశ్చిమ దేశాలు పుతిన్ సేనలను ఎదుర్కొనే ఎత్తుగడలను మార్చినట్లు కనిపిస్తోంది. దానికి అనుగుణంగానే మాస్కో కూడా వ్యవహరిస్తోంది. ఏ క్షణమైనా పరిస్థితి మరింతగా దిగజారే సూచనలు కనిపిస్తున్నాయి. దానికి పశ్చిమ దేశాలదే బాధ్యత అవుతుంది.

కట్టు కథలు నమ్మడంలో భారతీయులే - ఫస్ట్..!



డాక్టర్ దేవరాజు మహారాజు

ఈ విద్వేషానికి, విధ్వంసాలకు, ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న మారణ హెూమాలకూ కారణం కేవలం అతడొక్కడే! అతడూ, అతని ముఠా అతడి అనుచరులూ కారణం!! అతడి పేరు - దేవుడు. అతని ముఠా పేరు - మతం. అతడి అనుచరులే మత బోధకులూ, భక్తులు!!

ఐదువేల ఏండ్ల క్రితం కృష్ణుడు ఉండేవాడు అని పిట్ట కథలు చెప్పేవారు కాస్త చారిత్రక ఆధారాలేమిటో తెలుసుకుంటే బావుండును. పదకొండో శతాబ్దం వరకు భారతీయ పురాణాలలో ఎక్కడా కృష్ణ శబ్దమే లేదు. వాసుదేవ అనే శబ్దం జాతక కథలలో మాత్రమే ఉంది. ఇరానియన్ యాత్రికుడు అల్-బరూనీ రాసుకున్న యాత్రా విశేషాలలో కూడా వసుదేవ పేరు ఉందే గాని, కృష్ణ శబ్దం లేదు - 'జాతక కథలు' బౌద్ధ సాహిత్యానికి సంబంధించినవి.

తల్లి దండ్రులు లేక తనయుడెట్లు బుట్టు
కన్య మేరి క్రీస్తును కన్నదెట్లు
స్త్రీ పురుష కలయికే శిశు జన్మమే కదా
కల్పితాలు - కట్టు కథలే సుమీ!
సృష్టి కర్తనంటు యెహెూవా నుండగా
శిలువ వేసి చంపె క్రీస్తు నెట్లు
రక్షకుండు తనను రక్షించుకోలేదు
లోక రక్షకుడంటె నమ్మడ మెట్లు
సూర్యాస్తమయం అవనిలోనే లేదు
అబద్ధాల నెట్లు పలికె ఆది గ్రంథం
సృష్టి కర్త స్పృహ లేకపోయెనా

బైబిల్ కథలన్ని కట్టు కథలే - అంటూ ఓ ఆధునిక కవి ఎన్నో ప్రశ్నలు గుప్పించాడు. జవాబుల్లేని ప్రశ్నలు అన్ని మతాల మత గ్రంథాల్లోనూ ఉన్నాయి. భక్తులు తమ ఆదాయంలోని దశమ భాగం చర్చ్‌కి ఇవ్వడం మానేస్తే మొట్టమొదట క్రైస్తవాన్ని వదిలేసేవాడు పాస్టరే! అలాగే అల్లా సర్వశక్తి సంపన్నుడు అని చెప్పడానికి ఓ కట్టు కథ చెపుతారు.

"ఓ నా ప్రభూ! నువ్వు మృతులను ఎలా సజీవులుగా చేస్తావో చూపు" అన్నాడు ఇబ్రహీం.

"ఏం? నీకు నమ్మకం లేదా?" - అన్నాడు అల్లాహ్.


"ఉంది. కానీ, నా మనసు తృప్తి పడడానికి అడుగుతున్నాను" - ఇబ్రహీం.

"అయితే, నాలుగు పక్షులను తీస్కో. వాటిని మచ్చిక చేసుకో. తర్వాత వాటిని కోసి వాటి విడి భాగాల్ని కొండమీద పెట్టు. ఆ తర్వాత వాటిని రమ్మని పిలువు. అంతే - అవి ఎగురుకుంటూ వస్తాయి" - అన్నాడు అల్లాహ్. "అందువల్ల అల్లాహ్ శక్తిమంతుడు అని తెలుసుకో" అని కూడా చెప్పాడు అల్లాహ్. ఇబ్రహీం మాట్లాడలేదు. వివేకవంతుడైన ఆధునికుడైతే అక్కడ మరో ప్రశ్న అడిగేవాడు. 'చనిపోయినవే బతికి వచ్చాయని రుజువేమిటీ? ఆ వచ్చేవి కొత్త పక్షులు కావచ్చు కదా?' - అని! తమ జాతి పక్షి చనిపోతే వెంటనే ఇతర పక్షులు అక్కడికి అరుచుకుంటూ వస్తాయి. ఉదాహరణకు మీరు ఒక పామును కొట్టి చంపండి. దాని జీవద్రవాలు ఉత్ప్రేరకాలుగా పనిచేసి, కాసేపటికి ఆ చోటికి మరో పాము వస్తుంది. ఇది జంతు ప్రవృత్తిలో ఒక భాగం. ఎవరి శక్తియుక్తులూ అక్కర లేదు. అన్ని మత గ్రంథాలలో అభూత కల్పనలు కోకొల్లలు. అవన్నీ నిజమే అని ఇంకా ఈ ఆధునిక కాలంలో కూడా గుడ్డిగా నమ్ముతున్న వారి సంఖ్యే అధికం. ఇతర దేశాల వారి కన్నా కట్టు కథలు నమ్మడంలో భారతీయులదే మొదటి స్థానం. ఉదాహరణకు...

హిందూ మత గ్రంథాల్లోని కుమారస్వామి జననం గూర్చి చూద్దాం! అక్కడ ఒక సన్నివేశం ఏమిటంటే... అగ్ని దేవుడు శివుణ్ణి చూడడానికి వచ్చాడు. అదెప్పుడూ? శివ పార్వతులు కామక్రీడలో ఉన్నప్పుడు - చెప్పాపెట్టకుండా అలా అకస్మాత్తుగా వచ్చినందుకు శివుడికి కోపం వచ్చింది. అగ్నిపై తన వీర్యాన్ని చల్లుతాడు. ఆ వీర్యం మంటకు అగ్ని తాళలేకపోతాడు. బ్రహ్మను తలుచుకుంటాడు. బ్రహ్మ శరవణ సరసికి వెళ్ళమని సలహా ఇస్తాడు. అగ్ని అక్కడికి పరుగుతీస్తాడు. తీరా అక్కడేం జరుగుతోంది? సప్త రుషుల భార్యలు జలకాలాడుతున్నారు. ఇక నేం అగ్ని తన మంటలు మరిచిపోయి కామోద్రిక్తుడవుతాడు. అనూహ్యంగా అక్కడికి వచ్చిన అగ్నిని చూసి, అరుంధతి తక్షణమే బట్టలు చుట్టుకుంటుంది. మిగిలిన ఆరుగురు ఆ పని చేయరు. పైగా, అగ్నితో కలిసి తృప్తి పొందుతారు. ఆ సమయంలో అగ్ని ఒంటిపై ఉన్న శివుని వీర్యం - ఆ ఆరుగురు రుషి భార్యల గర్భాల్లోకి ప్రవేశిస్తుంది. స్పృహలోకి వచ్చిన ఆ ఆరుగురు మహిళలు భయంతో తమ తమ గర్భ పిండాలను శరవణ సరసిలో తామరాకులపై వదులుతారు. ఎవరి ఇళ్ళకు వారు తిరుగు ముఖం కడతారు. వారి భర్తలు మహారుషులు కదా? తమ భార్యలు ఏ పనిచేసి వస్తున్నారో మంత్రశక్తి వల్ల పసిగడతారు. కోపోద్రిక్తులై వారిని తిరస్కరిస్తారు. ఎంతైనా రుషి పత్నులు శివుని వీర్యాన్ని మోసారు కదా అని బ్రహ్మ కరుణించి, మళ్ళీ మధ్యలో కల్పించుకుని వారికి వరం ఇస్తాడు. జ్యోతిర్లోకంలో వారిని కృత్తికలుగా ప్రకాశించమని దీవిస్తాడు. అప్పుడు శరవణ సరసిలో ఆరుగురు రుషుల భార్యలు తామరాకుల మీద వదిలేసిన పిండాలు అతుక్కుని ఒక్కటై, షణ్ముఖ రూపాన్ని దాలుస్తాయి. ఆ షణ్ముఖ (ఆరు ముఖాల) రూపమే కుమారస్వామి అవుతాడు.

> ఆధునికత పెరుగుతున్న కొద్దీ, చదువుకుని ఉద్యోగాలు చేస్తున్న మహిళలు చేతి గాజుల్ని, కాలి మెట్టెల్ని వదిలేస్తున్నారు. దానివల్ల హిందూ సంప్రదాయం దెబ్బతింటుందని, పురుషుల ఆధిపత్యం తగ్గిపోతుందని మనువాదుల భయం. అందుకే నాడి గురించి, శక్తి గురించి బూటకపు విజ్ఞానం ప్రచారం చేస్తున్నారు. ఈ మత పిచ్చి గాళ్ళకు అంత తెలివి ఉంటే... కాలి రెండో వేలి నుండి స్త్రీ గర్భాశయానికి వెళ్ళే "నాడి" ఏదో స్పష్టంగా చెప్పాలి. వైద్య శాస్త్రం చదువుకున్న వారికి 'హ్యూమన్ అనాటమీ' క్షుణ్ణంగా తెలిసి ఉంటుంది. వారికి ఎవరికీ తెలియని ఒక 'నాడి' ఈ మనువాదులకు ఎలా తెలిసిందీ? ఇతర మతాల మహిళలు ఎవరూ మట్టెలు పెట్టుకోరు. మరి వారంతా బాగున్నారు కదా? హాయిగా కాపురాలు చేసుకుంటూ, పిల్లల్ని కని పోషించుకుంటున్నారు.

ఈ చిన్న కథలోని విషయాల గూర్చి ఆలోచిస్తే మనకు ఏమనిపిస్తుంది? హిందూ పురాణాల నిండా అక్రమ లైంగిక సంబంధాలు బాహాటంగా కనిపిస్తాయని తెలుస్తుంది. ప్రపంచంలో ఎక్కడా ఏ ప్రార్థనా స్థలాలలో కనిపించని స్త్రీ పురుష లైంగిక భంగిమల శిల్పాలు హిందూ దేవాలయాల్లోనే కనిపిస్తాయి. పురాణాలన్నీ వందల ఏండ్ల క్రితం రాయబడ్డవి. శిల్పాలు కూడా ఆ కాలంలోనే చెక్కబడ్డాయి. అప్పటి సమాజ స్థితి గతులను బట్టి అవి ఉనికిలోకి వచ్చాయి. మనం ఈ అత్యాధునిక యుగంలో ఉండి వాటిని తప్పు పట్టాల్సిన పనిలేదు. కానీ, అవి గొప్పవని, అవే మన సంస్కృతీ సంప్రదాయాలని వాటిని పాటిస్తూ ఉండాలని చెప్పే అవివేకులకు కొన్ని విషయాలు స్పష్టం చేయక తప్పదు - ఈ కుమారస్వామి జననంలో ఎక్కడైనా, ఏ మాత్రమైనా వాస్తవం ఉందా? అన్నింటికి అన్నీ అభూత కల్పనలే కదా? అగ్నే మండుతూ ఉండేది. అలాంటి అగ్నిని శివుడి వీర్యం మండించిందట. అంటే అది ఇంకా ఎంత వేడిగా ఉండాలి? ఒళ్ళు కాలి గగ్గోలు పెడుతూ శరవణ సరసి పారిపోయిన అగ్ని అక్కడ ఆరుగురు మునిపత్నులను ఎలా మోహించాడు. ఒకేసారి ఆరుగురిని ఎలా సంతృప్తి పరిచాడు? సరే ఆ విషయం అలా ఉండనిద్దాం... మునిపత్నుల గర్భాల్లో అగ్ని దేవుని వీర్యం ఉండాలి గానీ, అతడి ఒంటిమీద పడిన శివుని వీర్యం ఎలా ప్రవేశించిందీ? పోనీ అది కూడా అలా ఉండనిద్దాం... ఉన్న ఫళాన ఆరుగురి గర్భాల్లో ఆరు పిండాలు ఎలా ఏర్పడ్డాయీ? సరే... గర్భాల్ని బయటికి తీసి తామరాకుల మీద వేయగలిగే సామర్థ్యం వారికి ఎలా వచ్చింది? సరే... అది అలా ఉండనిద్దాం. వేరు వేరు ఆకుల మీద ఉన్న పిండాలు ఏ శక్తి వల్ల దగ్గరయ్యాయి? దగ్గరై ఒక్కటయ్యాయి? ఒక్కటై ఎలా షణ్ముఖుడు ఏర్పడ్డాడూ? ఎక్కడికక్కడ ఇంత మంత్రశక్తా? ఇన్ని మహిమలా? ఇన్నిన్ని అభూత కల్పనలా? కాక్ అండ్ బుల్ స్టోరీస్ కంటే అధ్వాన్నంగా, అసందర్భ ప్రేలాపనల్లా, వదరుబోతు మాటల్లా సాగే వీటిని... భక్తి శ్రద్ధలతో విని తరించాలా? కనీస



ఇంగితం లేని ఈ కట్టు కథలు గొప్ప పురాణాలా? గొప్ప సంప్రదాయ రచనలా? ఆ దేవ దేవుడే స్వయంగా మానవులకు అందించిన మహత్తర జ్ఞాన సాగరాలా? వివేచన పెరిగిన ఆధునికులు వీటిని ఆమోదించాలా? మెదడు లేని జడ పదార్థాలు ఆమోదించాల్సిందే? 'కల్పిత గాథలు' అని చెప్పండి చాలు. ఆమోదించడానికి ఎవరికీ ఏ అభ్యంతరమూ ఉండదు. వందల సంవత్సరాలుగా కోట్ల మంది జీవితాల్ని అన్యాయంగా దుర్భరం చేసిన వైదిక మత ప్రభోదకులు అందుకు ఒప్పుకోరు కదా?

నిత్య జీవితంలో మనం చూస్తున్న మరొక విషయం గమనించండి. మూఢ విశ్వాసానికి సైన్సును జోడించి అబద్ధపు ప్రచారాలు చేస్తున్న వారిని చూస్తే జాలీ, కోపం రెండూ కలుగుతాయి. అయితే అలాంటి విషయాల గూర్చి సరైన వివరణలు ఇచ్చి జనాన్ని ఆలోచింపజేయాలి. హిందువుల్లో వివాహిత స్త్రీలు కాళ్ళకు 'మట్టెలు' పెట్టుకుంటారు. వివాహ సమయంలో పెళ్ళికొడుకు మొదటిసారి పెళ్ళికూతురి కాలి రెండో వేలికి తొడుగుతాడు. ఇప్పుడు దాని వెనక గొప్ప ఆరోగ్య సూత్రముందని మనువాదులు ప్రచారం చేస్తున్నారు. మట్టెలు ధరించే కాలి రెండో వేలు నుండి ఒక నాడి వారి గర్భాశయానికి వెళుతుందని, దాని వల్ల రుతుక్రమం సరిగా ఉంటుందని, గర్భాశయానికి రక్తప్రసరణ బాగా జరుగుతుందని ఢంకా బజాయించి చెపుతున్నారు. వెండి మంచి వాహకం గనుక, భూమి నుండి శక్తిని గ్రహించి దాన్ని శరీరానికి అందిస్తుందని కూడా చెపుతున్నారు. సారాంశం ఏమిటంటే, గతంలో స్త్రీలను బానిసలుగా చూశారు. కాళ్ళకు, నడుముకు, మెడకు అన్ని శరీర భాగాలకు గొలుసులు వేసి, ఒక బానిసలాగా అదుపులో ఉంచుకున్నారు. కాలక్రమంలో వాడే లోహాలు మారాయి. ఇనుము, వెండి, బంగారమైంది. ఒకప్పటి బానిసత్వపు గొలుసులే ఆభరణాలయ్యాయి. హిందూ స్త్రీలు ఆభరణాలు తగిలించుకునే పద్ధతి ఎలా మొదలయ్యిందో నేటి మహిళలకు తెలియదు. డబ్బున్నవాళ్ళయితే ఆభరణాల్ని ఆడంబరంగా కూడా ప్రదర్శించుకుంటారు. స్త్రీలను హద్దులో అదుపులో ఉంచుకోవడానికి ఇవన్నీ ఉండాల్సిందేనన్నది మనువాదుల కుట్ర. అందుకోసం లేని సైన్సును తెచ్చి - తమ ఖాళీ మెదళ్ళను ప్రదర్శించుకుంటున్నారు.

ఆధునికత పెరుగుతున్న కొద్దీ, చదువుకుని ఉద్యోగాలు చేస్తున్న మహిళలు చేతి గాజుల్ని, కాలి మెట్టెల్ని వదిలేస్తున్నారు. దానివల్ల హిందూ సంప్రదాయం దెబ్బతింటుందని, పురుషుల ఆధిపత్యం తగ్గిపోతుందని మనువాదుల భయం. అందుకే నాడి గురించి, శక్తి గురించి బూటకపు విజ్ఞానం ప్రచారం చేస్తున్నారు. ఈ మత పిచ్చి గాళ్ళకు అంత తెలివి ఉంటే... కాలి రెండో వేలి నుండి స్త్రీ గర్భాశయానికి వెళ్ళే "నాడి" ఏదో స్పష్టంగా చెప్పాలి. వైద్య శాస్త్రం చదువుకున్న వారికి 'హ్యూమన్ అనాటమీ' క్షుణ్ణంగా తెలిసి ఉంటుంది. వారికి ఎవరికీ తెలియని ఒక 'నాడి' ఈ మనువాదులకు ఎలా తెలిసిందీ? ఇతర మతాల మహిళలు ఎవరూ మట్టెలు పెట్టుకోరు. మరి వారంతా బాగున్నారు కదా? హాయిగా కాపురాలు చేసుకుంటూ, పిల్లల్ని కని పోషించుకుంటున్నారు. ఆ మహిళలకు లేని మహాద్భుతమైన ఆరోగ్యం, సుఖ సంతోషాలు ఈ హిందూ మహిళలకు యేం లభిస్తోందనీ? తాళి బొట్టు, గాజులు, మట్టెలు వదిలేసి, పైటలు తగిలేసి స్వేచ్ఛగా తిరుగుతున్న స్త్రీ వాదుల జీవితాలు సజావుగానే ఉన్నాయి. ఏదేమైనా అబద్ధపు సైన్సు చెప్పి భయపెట్టడం దండగ. కాలంతో పాటు మార్పులు సహజం. ఫ్యూడల్ వ్యవస్థ ఇంకా కొనసాగాలని కొందరు తాపత్రయ పడుతుంటారు. వారి కోరిక నెరవేరదు. మనువాదుల అబద్ధాల సైన్సును విశ్లేషించుకునే తెలివితేటలు ఇప్పుడు సామాన్య పౌరులకు కూడా ఉన్నాయి!

కేంద్రంలో బీజేపీ, ఆరెస్సెస్ అధికారం చేపట్టాక, దేశం గడ్డుకాలం ఎదుర్కొంటోంది. మత ప్రాదికన సామాజిక శత్రుత్వాలు పెరిగిపోయిన దేశాల్లో భారత్‌దే ఇప్పుడు అగ్రస్థానం. సిరియా 7.4, అఫ్ఘనిస్తాన్ 8 అయితే భారత్ 9.4గా ఉంది. తక్కువ స్కోరు ఉంటే ఆ దేశంలో సుహృద్భావ వాతావరణం ఉన్నట్టు. స్కోరు పెరిగిన కొద్దీ సామాజిక శత్రుత్వాలు పెరిగినట్టు లెక్క. 10లో భారత్ - 9.4 స్థానంలో ఉంది. ఈజిప్టు 7.4, పాకిస్థాన్ - సోమాలయా 7.6, మాలి 7.9, ఇజ్రాయిల్ 8, నైజీరియా 8.5ల కంటే భారతదేశంలో పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్న విషయం స్పష్టంగా తెలిసిపోయింది. భారత పౌరులు ఈ విషయం గ్రహించి, బాధ్యతగా వ్యవహరించాల్సి ఉంది.

- వ్యాసకర్త: కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు విజేత, జీవశాస్త్రవేత్త.



గ్రీష్మ తాపాక్షరం

తూర్పుకు బయలుదేరిన దేహపు
నుదురుపై వాలిన వెచ్చని గాలి
స్వేద బిందువులై రాలటంతో
ఎండా కాలపు స్పర్శలు మొదలయ్యాయి

నా కాయంపై ఆచ్ఛాదనలన్నీ
నాకు బరువై పోతున్నాయి
దిగంబరం కాలేక కప్పుకున్న వస్త్రపు పోగుల్ని
వొలిచి పక్కన పెట్టాలనే ఆతృత
ఏ నూలుపోగూ లేని వొంటిని
స్వాగతిస్తోంది మనసు

చీకట్లను చీల్చుకుంటూ...
ఉదయ భానుడు సప్తశ్వరథ మారుడై వేగంగా
వస్తున్నట్టు ఆకాశపు దార్లు
వెలుతురు బాకుల్ని విసురుతున్నాయి

వేకువ కువకువ సంగీతం
వెచ్చగా పచ్చని పైర్లను వాటేసుకుంటూ
సూర్యరశ్మి రూపాంతరమై
నిలువెల్లా నిటారుగా పొడుస్తోంది

ఇనుమును కరిగిస్తున్న భగ భగల కొలిమిలా
భగ్గున మండుతోంది ఎండ
ఎవరికీ ఎవరూ పట్టనట్టు
మనుషులంతా రోడ్లపై అడుగుల వేగం పెంచారు
వాహనాలూ మొదళ్ళలాగే వేడెక్కుతున్నాయి

రుతువులన్నీ ఒకేలా వుండవు
అని చెప్పేందుకే గ్రీష్మం కోపతాపాలతో
చిర్రు బుర్రు లాడుతున్నట్టుంది


తడి ఆరిపోయిన నాలుకలు
ఎడారి ఇసుక మేటలను స్మరిస్తూ..
అడుగడుగునా చలివేంద్రాలుంటే
బాగుండేదని ఘోషిస్తున్నట్టు పొడిపొడి నిట్టూర్పులు

లోపలి బయటి మంటల గురించి
ఎంత చెప్పుకున్నా..
ఎండాకాలం వర్ణనాతీతం
అది శ్రమ జీవుల కలికాలపు దుఃఖం

సుఖాల సంగతి ఏమో గానీ...
చెమట చుక్కలతో తడిసి
తీరని హక్కులతో వెరసి
ఒళ్లంతా ఉప్పు చారల్ని కప్పుకున్న
అభాగ్యుల మీద
ఈ క్షణమే ఇప్పుడే వున్నపళంగా
కాసింత మంచు వర్షం కురిస్తే
ఆనంద తాండవం చేయాలని వుంది
అంతే ఇది చాలు ఈ క్షణం..!

- డా. కటుకోర్ఝ్వల రమేష్
సెల్:9949083327

మణిపూర్ లోయల్లో చిందుతున్న నెత్తుటికి కారకులెవరు?



ఎస్. విజయ్ కుమార్
9573715656

ఆరోజు మే 3వ తేదీ. అది మణిపూర్‌లోని ఇంఫాల్ పట్టణంలోని న్యూ లాంబులేన్ వద్ద సాయంత్రం కావస్తుంది. చెట్లు మెల్లగా గాలికి కదులుతున్నాయి. పెద్ద ర్యాలీ అటువైపు వస్తుంది. గాలిలో ఒక్కసారే వేగంగా కదిలిన ఛాయ, తెల్లని బొలెరోలో నుంచి సడెన్‌గా బుల్లెట్ దూసుకొచ్చి ర్యాలీలో ఉన్న ఓ మనిషి తొడలోకి చొచ్చుకు పోయింది. ఓ పెద్ద జర్క్. బుల్లెట్ దెబ్బతో వాతావరణం వేడెక్కింది. అక్కడి శరీరాల్లో రక్తం వేగంగా ప్రవహించడం మొదలెట్టింది. కళ్ళు ఎర్రబడ్డాయి. చేతులు బిగుసుకున్నాయి. నినాదాలు ఊపందుకున్నాయి. వెనక బడిన తమ కొండల్లోకి మేయితీలకు గిరిజనులుగా గుర్తించమని నాలుగు వారాల్లో కేంద్రానికి రిపోర్ట్ పంపమని ఆర్డర్ పాస్ చేసిన దాన్ని నిరసిస్తూ ఆల్ ట్రైబల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ మణిపూర్ (ATSUM) పిలుపునిచ్చిన 'గిరిజన సంఘీభావ యాత్ర' సందర్భంగా అనేక కొండ జిల్లాల్లో నిరసన ర్యాలీ శాంతియుతంగా ముగియగా, చురచంద్ పూర్, మోయిరాంగ్, మోట్‌బంగ్ మరియు మోరేలో కాల్పులు, విధ్వంసం, ఘర్షణలు జరిగాయి. ఆ తర్వాత ఘర్షణలు చెలరేగుతూనే ఉన్నాయి. రాష్ట్రంలో మెయితీ కమ్యూనిటీ ఎక్కువగా నివసించే ఇంఫాల్, బిష్ణుపూర్ లోయ, కుకీ, నాగ తెగలు ఎక్కువగా నివసించే చుర్ చాంద్‌పూర్, కుంగ్పొక్పి జిల్లాలతో సహా అనేక ప్రాంతాల్లో అనేక గృహాలు ధ్వంస మయ్యాయి. 70మంది పైగా ప్రాణాలు పోగా, 9వేల ఇండ్లు ధ్వంసమయ్యాయి, 20వేల మంది నిరాశ్రయు లయ్యారు. ఇతర ప్రాంతాల్లో క్యాంప్‌లలోకి పంపబడ్డారు. మణిపూర్ చల్లని లోయల్లో, కొండల్లో రేగిన చిచ్చుకు కారకులెవ్వరు?

మణిపూర్ చుట్టూ కొండలతో తొంబై శాతం చుట్టబడి పదిశాతం లోయలతో ఉంటుంది. కుకీ, నాగ, జోమి లాంటి ప్రధాన తెగలలో పాటు 34రకాల తెగలు కొండ ప్రాంత జిల్లాల్లో నివసిస్తారు. లోయల్లో మెయిటీ తెగ వాళ్లు ఎక్కువగా ఉంటారు. మెయిటీ జాతి 53శాతం పది శాతం లోయ ప్రాంతంలో ఉంటుండగా, 40శాతం జనాభా ఉన్న కుకీ, నాగ, జోమి తెగలు తొంబై శాతం కొండ ప్రాంతాల్లో ఉంటున్నారు. ఈ డెమోగ్రఫీ సహజం గానే కొంత తేడాని చూపిస్తుంది. కానీ ఇన్నేండ్లుగా జియోగ్రఫీ, డెమోగ్రఫీలో అంతరాలు ఉన్న కలిసే ఉన్న మేయితి, కుకీ, నాగ తెగలు ఇప్పుడు భగ్గుమని బరస్ట్ అవడానికి కారణం పాలకులు అంటించిన అగ్గే. 41శాతం హిందువులు, 41శాతం క్రిస్టియన్లు, 8శాతం మంది ముస్లింలు. మెయితీలు హిందువులు, ముస్లింలుగా ఉన్నారు. సనాతన మేయితీలు 8.5శాతం మంది ఉంటారు. మేయితీలు, సనాతన మహస్, ముస్లింలు వీళ్ళందరినీ మేయితీలే అంటారు. అధికారంలో వాళ్ళే ఎక్కువ, ముఖ్యమంత్రులు వాళ్ళే, ఎమ్మెల్యేలంతా వారే. రాజకీయ ప్రాబల్యం వారిదే. సామాజికంగా, సాంస్కృతికంగా వాళ్ళదే ఆధిక్యం. అయినా నేడు వారు ఎస్‌టి హోదా కోరుతున్నారు. మెయితీల డిమాండ్‌కి అనుకూలంగా హైకోర్టు స్పందించి పైగా వెంటనే కేంద్రానికి సిఫార్సు చేయమని ఏప్రిల్ 19న చెప్పింది. దీనితో కుకీ ఇతర తెగలు భగ్గుమని లేచాయి. హైకోర్టు తప్పుడు పద్ధతుల్లో వ్యవహరించిందని సుప్రీం కోర్టు చెప్పింది. ఎస్‌టి హోదాకు కొన్ని పద్ధతులుంటాయి. షెడ్యూల్ ప్రాంతం, వెనకబాటు ఉండాలి. వారి ఆచార సంప్రదాయాలు ఇవన్నీ పరిగణలోకి తీసుకుని రాష్ట్రపతికి గవర్నర్ సిఫార్సు చేయాలి. 342ప్రకారం నోటిఫై చేసి ఎస్‌టి హోదాను ఇచ్చే అవకాశం ఉంటది. ఇవేవీ అక్కడ జరగలేదు.

మొదటి బీసీ కమిషన్‌లో ఎస్‌టిలుగా చేర్చుకోవడానికి అవకాశం ఉండగా తాము ఉన్నత జాతీయులమని మెయితీలు ఎస్‌టీ గుర్తింపును



తిరస్కరించారు. గతంలో కాదన్నా గుర్తింపే ఇప్పుడు కావాలని కొన్ని వర్గాలు అడగటంలో ఏంటి అంతరార్థం? రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి సక్రమంగా డీల్ చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం, అధికార బీజేపీ పార్టీ సభ్యులే పక్షపాత ధోరణితో మెయితీలను ఎగేసే యత్నం చేశారు. ఇది ఒక కుకీలకు అగ్గిలో ఆయిల్ పోసినట్లయింది. మరో వైపు ఆదివాసీల దీర్ఘకాలిక డిమాండ్లు ఉండనే ఉన్నాయి. ప్రభుత్వాలు అటవీ చట్టాల పేరుతో వారిని సొంత భూముల నుండీ తరమాలని చూస్తునే ఉన్నాయి. 2006 చట్టం వారికీ సాంత్వన కలిగిస్తది అనుకుంటే అది అమలే సరిగా జరగలేదు. 2017నుండి అధికారంలో బీజేపీ ప్రభుత్వం కుకీ తెగలను తీవ్రవాదులుగా చూస్తున్నది. కుకీలు, నాగలు క్రిస్టియన్‌లు కూడా. పైగా మేయితీలలో హిందువులు కాబట్టి వీరు లోయలో అధికులు, 60అసెంబ్లీ స్థానాలలో వీరి రాజకీయ ప్రాబల్యం ఉంటుంది. అందుకే వీరి మెప్పుకోసం ఎస్‌టీ డిమాండ్‌కి బీజేపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి డైరెక్ట్ సపోర్ట్ చేయడం ప్రారంబించింది. అంతే కాదు మేయితీల్లో చొరబడి హిందూ క్రైస్తవుల భేదాన్ని వాడుకొని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుంది. ఇది కొండ ప్రాంత నాగ, కుకీలలో మరింత అపనమ్మకాన్ని పెంచింది. బీజేపీ తన రాజకీయ ప్రయోజనం కోసం ఏ రాష్ట్రంలో అయినా శత్రువులను ఎంపిక చేసుకుంటది. ముస్లింలు ప్రధాన శత్రువుగా చూపిస్తుంది. కానీ మణిపూర్‌లో మైనారిటీలు క్రిస్టియన్‌లు కాబట్టి కుకీ లను శత్రువులుగా చూపే ప్రయత్నం చేస్తుంది. అందుకే ప్రజల్లో విషబీజాలు నాటి పబ్బం గడుపుకునే ఈ వికృత బుద్ధి వల్లనే నేడు మణిపూర్ తగలబడుతోంది.

కొన్నేండ్ల క్రితం వరకు కుకీ, నాగ తెగలు తమ అస్తిత్వం, ప్రత్యేక లాండ్ కోసం ఉద్యమించాయి. దేశానికి స్వాతంత్ర్యం వరకు సొంత రాజ్యాలుగా కొనసాగిన మణిపూర్, 1949లో బలవంతంగా కలిపారనే అభిప్రాయం అక్కడి వాసుల్లో బలంగా ఉండేది. అంతకు ముందు 1865 అటవీ చట్టం రానంత వరకూ, 1872లో బ్రిటిష్ ఆక్రమణ కానంత వరకూ తమ కొండల్లో, లోయల్లో స్వేచ్ఛగా జీవించే వారు. వారి అటవీ చట్టాలు ముఖ్యంగా 1927 చట్టం వారిని సొంత భూమి నుండీ దూరం చేసే కుట్ర సాగింది. స్వాతంత్ర్య అనంతరం ఇదే తంతు ఈ దేశంలో కలిపినంక కూడా కొనసాగింది. బీజేపీ అధికారంలోకి వచ్చాక కొండ జిల్లాలోని అనేక ప్రాంతాలు రిజర్వ్‌డ్ ఫారెస్ట్‌లుగా, రక్షిత అడవులుగా ప్రకటించబడ్డాయి వందలాది మంది కుకీ గిరిజనులు వారి సాంప్రదాయ నివాస ప్రాంతం నుండి తొలగించబడ్డారు. బాధితులకు పునరావాసం కల్పించడంలో వైఫల్యం చెందారు. మార్చిలో, కాంగ్‌పోక్పి జిల్లాలోని థామస్ గ్రౌండ్‌లో హింసాత్మక ఘర్షణ జరిగింది. తర్వాత రాష్ట్ర మంత్రివర్గం రెండు కుకీ ఆధారిత తీవ్రవాద సంస్థలతో త్రైపాక్షిక సస్పెన్షన్ ఆఫ్ ఆపరేషన్స్ (SoO) చర్చలను ఏకపక్షంగా ఉపసంహరించు కుంది. కొంత మంది వ్యాపారులు చేస్తున్న మాదక ద్రవ్యాలు, గసగసాల సాగుని గిరిజనుల మీదికి నెట్టింది రాష్ట్ర ప్రభుత్వం. అంతేకాక ఇంఫాల్‌లోని గిరిజన కాలనీ ప్రాంతం లోని మూడు చర్చిలు ప్రభుత్వ భూమిలో "అక్రమ నిర్మాణాలు" అని ఏప్రిల్ 11న కూల్చివేసింది. ఇది కూడా గిరిజనుల్లో కోపానికి దారితీసింది.

> ప్రభుత్వాల అసమర్థత వల్ల దేశంలో రాష్ట్రాల్లో కొత్త ఉద్యోగాల కల్పన లేదు. దాదాపు ఎనభై శాతం అక్షరాస్యత కలిగిన మణిపూర్‌లో ఉద్యోగాల ఊసే లేదు. ఇదీ కూడా అసమ్మతికి అంతర్లీన ఆజ్యమే. వీటిని దారి మళ్లింపు కుట్రలో భాగమే రిజర్వేషన్లకై ఎగదోసే దొంగ తెలివి. ఇందులో బీజేపీ ఆరితేరినదే కదా! ఈ ట్రాప్‌లో మేయితీ లు పడ్డారు. ఇవన్నీ అంతర్భాగంగా ఉండగా "మూలిగే నక్కపై తాటి కాయ పడ్డట్టు" ఎస్‌టీ హోదా ఇవ్వమని, నాలుగు వారాల్లో కేంద్రానికి నివేదిక ఇయ్యమని, హైకోర్టు చెప్పడంతో నిప్పు రాజుకుంది. నిప్పుని రాజేసింది, ఎగదోసింది కాషాయులేనన్నది తెలియని సత్యం.

అలాగే ఎప్పటినుంచో మయన్మార్ నుండి అక్రమ వలసలు జరుగుతున్నాయని అందుకే విద్యార్థి సంఘాలు రాష్ట్రంలో నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటి జన్స్ (ఎన్‌ఆర్‌సీ) అమలు కోసం నిరసనలు చేస్తున్నాయి. అది పక్కకు పెట్టి కేంద్ర ప్రభుత్వం రెండు బిల్లులు 1.పౌరసత్వ సవరణ బిల్లు-2016, 2.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ బిల్లు-2019. పౌర సత్వం చట్టం ద్వారా 2014కి ముందు పొరుగున ఉన్న బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్థాన్ నుండి ఇండియాలోకి ప్రవేశించిన ముస్లిం కాని మతాల వారికి పౌరసత్వం ఇవ్వడం. అంటే మరో మాటలో చెప్పాలంటే పక్కన పక్కన బంగ్లాదేశ్ నుండి, (బర్మానుండి బంగ్లా దేశ్ గుండా కూడా) వచ్చిన అన్ని వలసలని లీగలైజ్ చేయడం, తద్వారా అక్కడ ఒత్తిడి పెరిగి గొడవలు పెరగడం. ఇక రెండవ కారణం బలహీన వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించడం ద్వారా తేనేతుట్టెను కదిపినట్లే అయ్యింది. రిజర్వేషన్ ద్వారా ఉద్యోగాలూ వస్తాయనే ఆశ కలుగుతుంది. వాస్తవంగా అన్నీ మూసేస్తుంటే అమ్ముతుంటే కొత్త ఉద్యోగాలు ఎలా వస్తాయి? ప్రభుత్వాల అసమర్థత వల్ల దేశంలో రాష్ట్రాల్లో కొత్త ఉద్యోగాల కల్పన లేదు. దాదాపు ఎనభై శాతం అక్షరాస్యత కలిగిన మణిపూర్‌లో ఉద్యోగాల ఊసే లేదు. ఇదీ కూడా అసమ్మతికి అంతర్లీన ఆజ్యమే. వీటిని దారి మళ్లింపు కుట్రలో భాగమే రిజర్వేషన్లకై ఎగదోసే దొంగ తెలివి. ఇది బీజేపీ ఆరితేరినదే కదా! ఈ ట్రాప్‌లో మేయితీ లు పడ్డారు. ఇవన్నీ అంతర్భాగంగా ఉండగా "మూలిగే నక్కపై తాటి కాయ పడ్డట్టు" ఎస్‌టీ హోదా ఇవ్వమని నాలుగు వారాల్లో కేంద్రానికి నివేదిక ఇయ్యమని హైకోర్టు చెప్పడంతో నిప్పు రాజుకుంది. నిప్పుని రాజేసింది, ఎగదోసింది కాషాయులేనన్నది తెలియని సత్యం. కొండలు తవ్వేందుకు, అక్రమ మైనింగ్ చేసేందుకు డైరెక్ట్‌గా రాలేక ఇండైరెక్ట్‌గా మెయితీ రిజర్వేషన్ సాకుతో కులం, మతం ఆయుధంతో కాషాయం ముందుకు వస్తుంది. పావులు గా మేయితీలని వాడుకుంటుంది. ఆ ఆయుధాలకు బలయ్యేది అంతిమంగా మణిపూరి వాసులే.

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

శుక్రవారం 2-6-2023

www.navatelangana.com

సంపుటి : 9 | సంచిక : 101 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | 12 పేజీలు | వెల : 6.50



'కూలిబంధు' ప్రవేశపెట్టాలి

- మధ్యతరగతి వరకే రైతుబంధు అమలు చేయాలి
- సామాజిక, ఆర్థిక అసమానతలను పోగొట్టాలి
- వృత్తులను ఆధునీకరించే ప్రణాళిక రూపొందించాలి
- అన్ని జిల్లాల్లోని ప్రాజెక్టులపై దృష్టిసారించాలి
- నిరుద్యోగుల్లో అసంతృప్తిపై కేంద్రీకరించాలి
- బీఆర్‌ఎస్ ప్రభుత్వం అప్రజాస్వామిక ధోరణులను విడనాడాలి
- హిందూ, ముస్లింల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీ
- తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నవతెలంగాణతో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

అన్ని రంగాల్లో... తెలంగాణ అభివృద్ధి కావాలి

తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామి కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆకాంక్షించారు. రైతుబంధు తరహాలో వ్యవసాయ కార్మికులు, సెంటు భూమి లేని వారికి 'కూలిబంధు'ను ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుబంధును వందల ఎకరాలున్న భూస్వాములకు ఇవ్వకుండా పరిమితి విధించాలని కోరారు. మధ్యతరగతి రైతుల వరకే రైతుబంధును అమలు చేయాలని సూచించారు. రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక అసమానతలను పోగొట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. వృత్తులను ఆధునీకరించే ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. కాళేశ్వరంతోపాటు అన్ని జిల్లాల్లోని సాగునీటి ప్రాజెక్టులపై కేంద్రీకరించాలని, నిధులు కేటాయించి వాటిని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అప్రజాస్వామిక ధోరణులను విడనాడాలని, రాజకీయ పార్టీలు, ప్రతిపక్షాలు, పౌరసమాజంతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. అయితే హిందూ, ముస్లింల మధ్య చిచ్చు పెట్టేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నవతెలంగాణ ప్రతినిధి బొల్లె జగదీశ్వర్‌కు తమ్మినేని ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు...

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రగతిపై ఏమంటారు?

ఈ తొమ్మిదేండ్లలో కొన్ని అంశాల్లో తెలంగాణ మంచి అభివృద్ధి సాధించింది. కొన్ని సంక్షేమ పథకాల అమల్లో దేశంలోనే ముందున్నది. అందుకు మనం సంతోషపడాలి. తలసరి ఆదాయం, జీఎస్‌డీపీలో ముందున్నందుకు గర్వపడాలి. తెలంగాణలో హైదరాబాద్ ఉండడం, పారిశ్రామిక సంస్థలుండడంతో ఆదాయం ఎక్కువగా ఉంటున్నది. మనకున్న ఈ వనరులతో మరింత అభివృద్ధి సాధించే అవకాశమున్నది. గత ప్రభుత్వాలతో పోల్చితే బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని అభినందించాలి. అభివృద్ధి అనేది ప్రజల జీవితాల్లో మార్పు తేవాలి. కుటుంబాల స్థాయిలో అభివృద్ధిని పరిగణనలోకి తీసుకోవాలి. ఆర్థికం, ఆరోగ్యం, విద్యాస్థాయి, సామాజిక, సాంఘిక హోదా మెరుగుపడినప్పుడే ఆ కుటుంబాలు నిజంగా అభివృద్ధి చెందినట్టు అవుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. విద్యావైద్యంలో వెనుకబాటును అధిగమించాలి. సాంస్కృతిక జీవనంలోనూ అభివృద్ధి కావాల్సి ఉన్నది. రాష్ట్రంలో నేటికీ మూఢ విశ్వాసాలు, ఫ్యూడల్ సంస్కృతి కొనసాగుతున్నది.

> మతోన్మాదం వలలో ప్రజలు పడొద్దు

తెలంగాణలో సామాజిక తరగతుల స్థితిగతులపై ఏమంటారు?

కొన్ని పథకాల్లో ఉన్న అహేతుకతను సరిచేయాలి. భూములున్న వారికి రైతుబంధు అమలవుతున్నది. పెట్టుబడి సాయం అందించడం పట్ల మాకు అభ్యంతరం లేదు. దానికి పరిమితిని విధించాలి. వందలకొద్దీ ఎకరాలున్న భూస్వాములకు రూ.లక్షలు ఇవ్వడం సరైంది కాదు. మధ్యతరగతి రైతుల వరకు పరిమితం చేయాలి. ఆ వనరులు ఇతరులకు ఉపయోగించడానికి వీలవుతుంది. భూమి ఉన్న వారికి రైతుబంధు ఉన్నది. మరి భూమి లేకుండా రెక్కల కష్టం మీద ఆధారపడే వ్యవసాయ కార్మికులకు సాయమేదీ?. రెండెకరాలున్న రైతు చనిపోతే రూ.ఐదు లక్షల రైతు బీమా వస్తున్నది. సెంటు భూమి లేని వారు చనిపోతే ఏమీ రావడం లేదు. ఇది అన్యాయం. అందుకే రైతుబంధు తరహాలో 'కూలిబంధు' ప్రవేశపెట్టాలి. దళితబంధు తరహాలో బీసీ బంధు పెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఆర్థిక సాయానికి ఆర్థిక స్థితిగతులు ప్రాతిపదికగా ఉండాలి. సామాజిక వెనుకబాటు తనానికి సామాజిక ప్రాతిపదిక ఉండాలి. ఎస్సీలు అంటరానితనం, ఊరికి దూరంగా ఉండడం, వెలివేత వంటి వివక్షను ఎదుర్కొంటున్నారు. దీన్ని నివారించాలి. సామాజిక అసమానతలను, ఆర్థిక అసమానతలను తొలగించే పనిచేయాలి. తెలంగాణ ఏర్పాటు కావడంలో నీటి వనరులకు సంబంధించి ఆంధ్రాకు ఎక్కువ ప్రాజెక్టులు వెళ్లాయన్న చర్చ జరిగింది. ఇప్పుడు తెలంగాణలోనూ కొన్ని జిల్లాలకే నీళ్లు వెళ్లే ప్రాజెక్టులు చేపట్టడం, నిధులు కేటాయించడం సరైంది కాదు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు కొన్ని జిల్లాలకే వెళ్తాయి. ప్రభుత్వం దానిపై కేంద్రీకరించింది. ఉమ్మడి ఖమ్మంకు సీతారామ ప్రాజెక్టు, ఉమ్మడి వరంగల్‌కు దేవాదుల ప్రాజెక్టు, ఉమ్మడి నల్లగొండకు డిండి ప్రాజెక్టు, ఎలిమినేటి మాధవరెడ్డి కెనాల్, ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు కల్వకుర్తి ఎత్తిపోతల, ఉమ్మడి రంగారెడ్డికి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులను పూర్తి చేయాలి. అది జరిగితే తెలంగాణ అభివృద్ధి మరింత సాకారమవుతుంది.

రాష్ట్రంలో నిరుద్యోగుల్లో అసంతృప్తి పెరుగుతున్నది. దానిపై ఏమంటారు?

నిరుద్యోగ యువతకు ఆశించిన మేరకు ఉద్యోగాలు కల్పించలేదు. దీంతో నిరుద్యోగుల్లో అసంతృప్తి పెరుగుతున్నది. దీన్ని ప్రభుత్వం పరిష్కరించాలి. బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించడం లేదు. దీన్ని గుర్తించిన సీఎం కేసీఆర్ బీసీలకు రూ.లక్ష సాయం అందిస్తున్నారు. బీసీ వృత్తుల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలి. కల్లు గీత కార్మికుల నీరాను అభివృద్ధి చేయాలి. గొర్రెలకు రుణాలు ఇవ్వడం వరకే పరిమితం కాకుండా మాంసాన్ని ఎగుమతి చేసే సౌకర్యాలను కల్పించాలి. వృత్తులను ఆధునీకరించడం కోసం ప్రణాళిక రూపొందించాలి. చేపల అభివృద్ధికి ...7లో

స్పీడు పెంచిన సారు..

అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా సీఎం కార్యాచరణ...

- ప్రతి రోజూ సచివాలయానికి
- సమీక్షల మీద సమీక్షలు
- క్రమబద్ధీకరణలు..పలువురికి పదవులు
- పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలంటూ ఆదేశాలు
- ఎలక్షన్లే టార్గెట్‌గా 21 రోజులపాటు దశాబ్ది ఉత్సవాలు

ముఖ్యమంత్రి కేసీఆర్ కారు స్పీడు పెంచారు. వచ్చే డిసెంబరులో నిర్వహించబోయే శాసనసభ ఎన్నికలే లక్ష్యంగా ఆయన బరిలోకి దిగారు. ఏప్రిల్ 30 దాకా తన నివాసమైన ప్రగతి భవన్ నుంచే పరిపాలన సాగించిన సీఎం కేసీఆర్... డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరిట నిర్మించిన నూతన సచివాలయాన్ని ప్రారంభించిన నేపథ్యంలో అక్కడి నుంచే పాలన కొనసాగిస్తున్నారు. తద్వారా గతంలో 'సీఎం సచివాలయానికి రారు...' అనే ముద్రను ఆయన చెరిపేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడు కొత్త సెక్రటేరియల్‌లో అనునిత్యం వివిధ శాఖలు, రంగాల పురోగతిపై సమీక్షల మీద సమీక్షలు నిర్వహిస్తూ బిజీగా గడుపుతున్నారు.



(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఇప్పటికే ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. దీంతోపాటు, ఈ నెలాఖరులో తెలుగుతల్లి ఫ్లైఓవర్ పక్కన ఏర్పాటుచేసిన అమరవీరుల స్మారక కేంద్రాన్ని సీఎం ప్రారంభించనున్నారు. నూతన సచివాలయానికి రాజ్యాంగ నిర్మాత పేరును పెట్టటంద్వారా దేశం దృష్టిని ఆయన ఆకర్షించారు. ఇవన్నీ రాజకీయంగా కేసీఆర్ ముందుచూపునకు నిదర్శనాలని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన ఇటీవల పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివిధ శాఖలు, విభాగాల్లో ఏండ్ల తరబడి పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ దస్త్రంపై సంతకం చేశారు. ఫలితంగా మొత్తం 11,103 మంది ఉద్యోగులు, సిబ్బంది పర్మినెంట్ అయ్యారు. వీరిలో 5,544 మంది విద్యాశాఖకు చెందిన వారే ఉన్నారు. వీరిలో కూడా 3,897 మంది కాంట్రాక్టు అధ్యాపకులు ఉన్నారు. ఇక తమ డిమాండ్ల సాధన, సమస్యల పరిష్కారం కోసం కొద్ది రోజుల క్రితం వరకు ఆందోళనలు నిర్వహించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శు(జేపీఎస్)లు, వీఆర్‌ఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, విద్యుత్ సంస్థల్లో పని చేసే ఆర్టిజన్లకు పలు హామీలను ఇవ్వటం ద్వారా సీఎం వారి ఆందోళనలను విరమింపజేశారు. మరోవైపు శుక్రవారం నుంచి హైదరాబాద్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా మూడు వారాలపాటు నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల ద్వారా ఆయన స్పీడు మరింతగా పెంచనున్నారని తెలిసింది. 21 రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో ఒకవైపు బీఆర్‌ఎస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రచారంలో పెడుతూనే మరోవైపు గత పాలకుల వైఫల్యాలను ఎండగట్టేందుకు వీలుగా ఆయన వ్యూహం రచించారు. తద్వారా కాంగ్రెస్, బీజేపీలపై విమర్శలు గుప్పించనున్నారు. మోడీ హయాంలో మతోన్మాదం ఎలా పెచ్చరిల్లిందనే విషయాన్ని ఆయన ప్రజలముందు పెట్టనున్నారు. దాంతోపాటు బీజేపీ చేపట్టిన ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ దుష్ఫలితాలను కూడా ప్రజలకు విడమరిచి చెప్పనున్నారని బీఆర్‌ఎస్ వర్గాలు తెలిపాయి. ఇదే సమయంలో యువతకు అటు ప్రభుత్వపరంగా, ఇటు పార్టీ పరంగా పలు కీలక పదవులను కట్టబెట్టటం ద్వారా వారిని ఎలక్షన్లలో వినియోగించుకునేందుకు సీఎం మార్గం సుగమం చేసుకుంటున్నారు. మంత్రి కేటీఆర్ పెట్టుబడుల కోసమంటూ ఇటీవల లండన్, అమెరికాల్లో పర్యటించారు. అక్కడి ప్రవాస తెలంగాణవాసులను కలిసి....రానున్న ఎన్నికల్లో సహాయ సహకారాలను అందించాలంటూ కోరారు. వివిధ పరిశ్రమాధిపతులు, వ్యాపార, వాణిజ్యవేత్తలు, ప్రతినిధులతో ఆయన సమావేశాలు నిర్వహించి, కొంతమేర పెట్టుబడులను ఆకర్షించినప్పటికీ ఆ పర్యటన అంతిమ లక్ష్యం...'వచ్చే ఎన్నికలే'నని వినికిడి. మరో మంత్రి హరీశ్‌రావు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, అభివృద్ధి కార్యక్రమాలంటూ జిల్లాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఆయన సభలు ఇప్పటికే 'ఎన్నికల మీటింగుల'ను తలపిస్తున్నాయి. వారిద్దరినీ ఇప్పటికే రంగంలోకి దించటం ద్వారా కేసీఆర్... రాష్ట్రంలో 'ఎలక్షన్ మూడ్'ను తెప్పించారు. కాలికి గాయం కారణంతో నిన్న మొన్నటి వరకూ విశ్రాంతి తీసుకున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సైతం బుధవారం నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించటం విశేషం. తద్వారా ఆమె కూడా రంగంలోకి దిగినట్టయింది. ఇక దశాబ్ది ఉత్సవ వేదికల ద్వారా రాష్ట్రస్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలను జనానికి వివరించాలంటూ కేసీఆర్ ఇప్పటికే మంత్రులు, తమ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులను ఆదేశించారు. అందుకనుగుణంగా నియోజకవర్గాల్లోనే ఉండాలి తప్ప హైదరాబాద్‌లో ఎవరూ కనబడకూడదంటూ ఆయన సూచించారు. ఎన్నికలయ్యేంత వరకూ జనంతోనే ఉండాలని ఆదేశించారు. ఈ రకంగా రానున్న అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా గులాబీ దళపతి అన్ని వైపుల నుంచి శరవేగంగా పావులు కదుపుతుండటం గమనార్హం.

నేటి నుంచి మూడు వారాలపాటు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు..



సచివాలయంలో పతాకావిష్కరణ చేయనున్న సీఎం

వివరాలు 7లో..

ఆర్టీసీ కార్మికులకు తీపికబురు

4.9 శాతం డీఏను ప్రకటించిన యాజమాన్యం

- జూన్ వేతనంతో కలిపి డీఏ అందజేత
- ప్రకటించిన ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్‌డీ సజ్జనార్

7లో..

టెన్త్ పుస్తకం నుంచి ప్రజాస్వామ్యం మాయం

ఆవర్తన పట్టిక, ఇంధన వనరుల చాప్టర్లు కూడా...



న్యూఢిల్లీ : పాఠ్యపుస్తకాల నుండి తొలగింపుల ప్రక్రియను ఎన్సీఈఆర్టీ కొనసాగిస్తోంది. తాజాగా పదో తరగతి పుస్తకాల నుండి ప్రజాస్వామ్యం, ఆవర్తన పట్టిక, ఇంధన వనరులు అనే చాప్టర్లను తొలగించింది. విద్యార్థులపై భారం తగ్గించేందుకు ప్రారంభించిన హేతుబద్ధ చర్యలలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నామంటూ మరోసారి అరిగిపోయిన రికార్డును వినిపించింది. పదో తరగతి పాఠ్యపుస్తకాల నుంచి ఈ సంవత్సరం ప్రారంభంలోనే పరిణామ సిద్ధాంతాన్ని తొలగించిన విషయం తెలిసిందే. దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తూ 1800 మంది శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు బహిరంగ లేఖ రాశారు. ఎన్సీఈఆర్టీ తాజాగా విడుదల చేసిన పాఠ్యపుస్తకాల నుండి కూడా మరికొన్ని చాప్టర్లు అదృశ్యమయ్యాయి. ఇందులో ఆవర్తన పట్టిక కూడా ఉంది. పర్యావరణం, ఇంధన వనరులు వంటి చాప్టర్లు కూడా ...7లో

అన్ని రంగాల్లో తెలంగాణది తనదైన ముద్ర



బీజేపీ, కాంగ్రెస్ ముఖ్యమంత్రి అభ్యర్థులెవరు?

- ఓఆర్‌ఆర్‌పై ఆధారాలుంటే బయటపెట్టాలి
- మీడియాతో మంత్రి కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదేండ్లలో అన్ని రంగాల్లో తెలంగాణ తనదైన ముద్ర వేయగలిగిందని మంత్రి కేటీఆర్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. దమ్ముంటే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ ముఖ్యమంత్రి అభ్యర్థులెవరో ప్రకటించాలని సవాల్ చేశారు. ఓఆర్‌ఆర్‌పై ఆధారాలుంటే బయటపెట్టాలన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలన్న స్ఫూర్తికి అనుగుణంగా తెలంగాణ గత పదేండ్లుగా పని చేస్తూ సమగ్ర, సమతుల్య, సమ్మిళిత, సమతుల్య అభివృద్ధిని సాధించిందని తెలిపారు. వైద్య రంగంలో నూతన వైద్యశాలలో మెడికల్ కాలేజీలతో సమగ్రమైన మార్పు, నూతన పాఠశాలలో, గురుకులాల ఏర్పాటు, మన ఊరు మన బడి వంటి కార్యక్రమాల ద్వారా విద్యారంగంలో గుణాత్మకమైన మార్పు సాధ్యమైందని చెప్పారు. గ్రామీణ, పట్టణ, అగ్రకులాలు, అణగారిన వర్గాలు అనే ఎలాంటి భేదం లేకుండా సమ్మిళిత ...6లో

ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను తక్షణమే అరెస్టు చేయాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి.నర్సింహారావు, టి.జ్యోతి



- మహిళా రెజ్లర్స్‌కు మద్దతుగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ర్యాలీ

నవతెలంగాణ-ముషీరాబాద్

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి.నర్సింహారావు, టి.జ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెజ్లర్లు చేపట్టిన ఆందోళనకు మద్దతుగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గురువారం నిరసన తెలిపారు. హైదరాబాద్ గోల్కొండ చౌరస్తా నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సీపీఐ(ఎం) నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో డిజి.నర్సింహారావు, జ్యోతి మాట్లాడారు. మహిళా రెజ్లర్ల న్యాయమైన పోరాటానికి సీపీఐ(ఎం) పూర్తి మద్దతు తెలియజేస్తుందని చెప్పారు. ఎంపీని కాపాడుకునే ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వం.. దేశానికి ఖ్యాతి తెచ్చిన మహిళా రెజ్లర్లతో అవమానకర రీతిలో వ్యవహరిస్తున్నదన్నారు. వారి ఆందోళనను అణచివేసేందుకు పూనుకుంటుందని, కేంద్ర ప్రభుత్వ వ్యవహారశైలిని నిరసించాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. కె.నాగలక్ష్మి మాట్లాడుతూ.. 40 రోజులుగా ఢిల్లీ వీధుల్లో ఆందోళన చేస్తున్న మహిళా రెజ్లర్లకు న్యాయం జరిగే వరకూ సీపీఐ(ఎం) అండగా నిలుస్తుందన్నారు. సాటి క్రీడాకారులందరూ సంఘీభావం తెలిపి మద్దతుగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి, సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్, నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మహేందర్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నగర నాయకులు ఎం.శ్రీనివాసరావు, ఎం.వెంకటేష్, కేఎన్ రాజన్న, జి.నరేష్, ఎన్.మారన్న, సి.మల్లేష్ ఆర్.వెంకటేష్, జి.కిరణ్, అశోక్, ఎం.అజయ్ బాబు, ...7లో

నవతెలంగాణ

అన్ని రంగాల్లో తెలంగాణ తనదైన ముద్ర

(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధి జరుగుతున్నదన్నారు. పరిపాలన సంస్కరణలు దేశంలో ఎక్కడా లేనంతగా ముందుకెళ్తున్నాయని తెలిపారు.

"తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుంది..' అన్నది ఈ రోజు నినాదంగా మారింది. ప్రతిపక్షాలకు పని లేకుండా పోయింది. ఈ రోజు తెలంగాణకు ప్రాబ్లమ్ అఫ్ ప్లెంటీ మొదలైంది. ఒకప్పుడు పంటలు పండని చోట నేడు ధాన్యం ఎక్కువైన పరిస్థితి నెలకొంది. దశాబ్దం పూర్తయిన సందర్భంగా తెలంగాణ ప్రజలకు ఒక విజ్ఞప్తి చేస్తున్నా .... చేతిలో ఉన్న రూపాయిని పారేసి చిల్లర ఏరుకోవద్దు. తెలంగాణ కాదని చిల్లర రాజకీయాలు చేసే నాయకులను ప్రజలు పట్టించుకోరన్న విశ్వాసం ఉన్నది. ఇతర రాష్ట్రాల్లో ఉన్న పాలన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పరిపాలనను బేరీజు వేసుకోండి. ఎలాంటి పరిమితులు లేకుండా పండించిన పూర్తి ధాన్యాన్ని కొంటున్న రాష్ట్రం దేశంలో ఇంకొకటి ఎక్కడైనా ఉన్నదా? దమ్ముంటే కాంగ్రెస్, బీజేపీ జాతీయ నాయకులు తెలంగాణ కన్నా ఉత్తమ పరిపాలన తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అందిస్తున్నామని చెప్పాలి. తెలంగాణ కన్నా మంచి మాడల్ చూపించాలి. ఈ రెండు పార్టీలు 75 సంవత్సరాలు చేయని పనిని, కేవలం 9 సంవత్సరాల్లో చేసి చూపిస్తున్నాం. ఆ రెండు పార్టీల పరిపాలన కొత్త సీసాలో పాత సారా మాదిరి ఉంటుంది... " అని కేటీఆర్ విమర్శించారు.

'కేంద్రమంత్రులు టాయిలెట్స్, రైల్వే స్టేషన్లలోని లిఫ్టులు ఓపెన్ చేస్తున్నారు. మేము ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్టులు కడుతున్నాం. ఎంఐఎం యంపీ అసదుద్దీన్ తెలంగాణ రాష్ట్రం మైనార్టీలకు చేసిన కార్యక్రమాల గురించి ఇతర రాష్ట్రాల్లో గొప్పగా చెప్పిన విషయం మర్చిపోవద్దు ఇక్కడ మాట్లాడింది నిజమా? అక్కడ మాట్లాడింది నిజమా ? అయన తేల్చుకోవాలి. ఎన్ని సీట్లలో పోటీ చేస్తారన్నది అ పార్టీ ఇష్టం. ప్రజలు మత ప్రాతిపదికనే ఓట్లు వేస్తారని నేను నమ్మను. ఎంఐఎం, కాంగ్రెస్ మాత్రమే మైనార్టీలు ఓట్లు వేస్తారన్నది కాకుండా ప్రజలు మంచి ప్రభుత్వాన్ని ఎంచుకుంటారని నమ్ముతున్నాను. రాష్ట్రంలో బీజేపీలేనే లేదు. సోషల్ మీడియాలో మాత్రమే అప్పుడప్పుడు హంగామా చేస్తున్నారు ఆ పార్టీ నాయకులు. సౌత్ ఇండియా వర్సెస్ నార్త్ ఇండియా అనేది నా వాదన కాదు. జనాభా నియంత్రణ చేపట్టిన రాష్ట్రాలు నష్టపోకూడదన్నదే నా వాదన. ప్రజాస్వామ్యంలో అన్ని రాష్ట్రాలకు సమానమైన అవకాశాలు ఉండాలి ఒక్క ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రంలో పెరిగే సీట్లు మొత్తం దక్షిణాది రాష్ట్రాల సీట్ల కన్నా ఎక్కువగా ఉండనున్నాయి. దేశ ప్రగతికి మద్దతు ఇచ్చిన దక్షిణాధి రాష్ట్రాలు నష్టపోకూడదు. అలాంటి పరిస్థితి వస్తే ఎవరూ సహించరు. ఇప్పటినుంచే లోకసభ స్థానాలు పెంపుపైన ఆరోగ్యవంతమైన చర్చ జరగాల్సిన అవసరం ఉన్నదని"....కేటీఆర్ తెలిపారు.

'ఉచితాలు అనుచితమంటూ, మేం పన్నుల చెల్లిస్తున్నామంటూ మాట్లాడుతున్న కొంతమంది, దేశంలో ప్రతి ఒక్కరు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పన్నులు చెల్లిస్తున్నారని గుర్తుంచుకోవాలి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాతో పోటీ పడే పరిస్థితి లేదు. మీ దగ్గరలో ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ కన్నా మంచి పరిపాలన ఉంటే చూపించాలి. అధికారంలోకి వస్తామంటు కాంగ్రెస్ పార్టీ భ్రమల్లో ఉంటే అది వారి ఇష్టం. రాష్ట్రంలో షర్మిల, కేఏ పాల్ లాంటి వాళ్ళు కూడా అధికారంలోకి వస్తామని చెప్తున్నారు.భారత రాష్ట్ర సమితి తిరిగి అధికారంలోకి వస్తుంది. 90 నుంచి 100 స్థానాల్లో సులభంగా గెలుస్తుంది. మరోసారి మా నాయకుడు కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు. కేవలం ఒక పార్టీని అధికారంలోకి దించాలన్న ఆలోచన విధానానికి బీఆర్ఎస్ వ్యతిరేకం. దానికి బదులు రాష్ట్రంలో జరుగుతున్న మంచి విధానాలను ఇతర రాష్ట్రాలలో అమలు చేయాలన్నదే మా లక్ష్యం... ' అని మంత్రి స్పష్టం చేశారు.

"దేశంలో కేవలం కాంగ్రెస్, బీజేపీ మాత్రమే ఉన్నాయన్న ప్రచారం, ఆలోచన సరికాదు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాల వల్లనే బీజేపీ అధికారంలోకి వచ్చింది. రాహుల్ గాంధీ ఒక పార్టీ కాకుండా ఎన్జీవో లేదా దుకాణాన్ని నడపాలి. గుజరాత్‌లో ఎన్నికలు జరిగితే పారిపోయిన రాహుల్ గాంధీ గురించి అందరికీ తెలుసు. దేశంలో అత్యుత్తమ ప్రధాన మంత్రుల్లో పీవీ నరసింహారావు ఉంటారు. అయితే ఆయనకు ఢిల్లీలో సమాధి కట్టకుండా అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. కర్నాటక, మహారాష్ట్రలతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ పోటీ చేసే హక్కు మా పార్టీకుంది. ఆ దిశగా ఆలోచిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌లోనూ మా పార్టీ పని ప్రారంభించింది. రాష్ట్ర పార్టీ కార్యాలయాన్ని కూడా ప్రారంభించుకున్నాం... " అని కేటీఆర్ తెలిపారు.

'మోడీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది. ధరల పెరుగుదల నుంచి మొదలుకొని అన్ని రంగాల్లో విఫలమైన మోడీ ప్రభుత్వం గద్దె దిగాల్సిన అవసరం ఉన్నది. దమ్ముంటే బీజేపీ దేశానికి చేసిన మంచి పనుల గురించి ప్రజల్లో చర్చ పెట్టండి. మంచి ప్రదర్శన ఉన్న ఎమ్మెల్యేలు అందరికీ ఎమ్మెల్యే సీట్లు దక్కుతాయి. వెనుకబడిన ఎమ్మెల్యేలు తమ ప్రదర్శన మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఇంకా ఆరు నెలల సమయం ఉంది. కాబట్టి ఇప్పుడే ఈ విషయంలో ఏం చెప్పలేం. రాష్ట్రంలో ప్రతిపక్షాలు లేని నిరుద్యోగం గురించి ఇక్కడా మార్పులు చేస్తుంటే తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాల కోసం విదేశీ పర్యటనలు చేసి ఉద్యోగాలు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాము. తాజా పర్యటనలో 42 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు తెలంగాణకు తీసుకురాగలిగాము. సచివాలయ నిర్మాణం, వ్యాక్సిన్ల తయారీ లాంటి అంశాల నుంచి మెదులుకొని అన్నింట్లో లేని కోట్ల కుంభకోణం అంటూ ఆరోపణలు చేయడం ప్రతిపక్షాలకు పరిపాటిగా మారింది. ఔటర్ రింగ్ రోడ్ టెండర్ ప్రక్రియ, జాతీయ రహదారుల టెండర్ ప్రక్రియ మాదిరే జరిగింది. ఇప్పటికే మున్సిపల్ శాఖ ఎలాంటి విచారణకైనా సిద్ధం అని ప్రకటించింది. లీగల్ నోటీసులకు సమాధానం చెప్పండి. ఈ విషయంలో ప్రతిపక్షాల వద్ద రుజువులు ఉంటే కోర్టుకి సమర్పించండి, ప్రజల ముందు పెట్టండి. చిల్లర మాటలు చిల్లర ఆరోపణలు చేయడం ప్రతిపక్షాలు ఇప్పటికైనా మానుకోవాలి. నోట్లు రద్దుతో ఏం సాధించారు? ఇప్పటిదాకా మోడీ దేశ ప్రజలకు సమాధానం చెప్పలేదు. ఇప్పుడు 2000 నోట్ల మార్పిడితో సాధించేది ఏంటో కూడా ప్రజలకు చెప్పడం లేదు.... " అని మంత్రి కేటీఆర్ విమర్శించారు.

ఘోర రోడ్డు ప్రమాదం

- భార్య, భర్త, కుమారుడు మృతి
- మరో కుమారుడికి తీవ్రగాయాలు



ఐనవతెలంగాణ-కొణిజర్ల

రోడ్డు ప్రమాదం ఓ కుటుంబాన్ని బలి తీసుకుంది. ఈ ఘటనలో భార్య, భర్తతో పాటు కుమారుడు మృతిచెందారు. మరో కుమారుడికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలో గురువారం ఉదయం జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. వైరా మండలం విప్పలమడక గ్రామానికి చెందిన పారుపల్లి రాజేష్ (38), సుజాత (34) దంపతులు హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఫార్మా కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. కాగా, ఆ కుటుంబమంతా తమ కారులో హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి వస్తున్నారు. ఈ క్రమంలో కొణిజర్ల వద్ద వారి కారు ముందు వెళ్తున్న లారీ ముందు మరో వాహనం మరమ్మతులకు గురై ఆగి ఉండటంతో లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. దాంతో రాజేష్ కూడా తన కారు వేగం తగ్గించి లారీ వెనక ఆపాడు. అది గమనించని రాజేష్ కారు వెనుక వస్తున్న మరో లారీ డ్రైవర్ వేగంగా వచ్చి కారును ఢీ కొట్టడంతో రెండు లారీల మధ్య కారు నుజ్జునుజ్జు అయింది. నలుగురూ కారులో ఇరుక్కున్నారు. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే రాజేష్, సుజాతలతో పాటు కుమారుడు అశ్విత్ (8) మరణించారు. విషయం తెలుసుకున్న ఏసీపీ రెహమాన్, సీఐ, ఎస్ఐ, సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకొని కారులో ఇరుక్కున్న మృతదేహాలను ప్రొక్లె యిన్ సహకారంతో బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. కాగా, ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో ముగ్గురి మృతదేహాలను చూసి వైరా ఎమ్మెల్యే రాములునాయక్ కన్నీటిపర్యంతమయ్యారు. అక్కడే ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

ప్రజలకు రాష్ట్రావతరణ దినోత్సవ శుభాకాంక్షలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ స్వయం పాలన తొమ్మిదేండ్లు పూర్తి చేసుకుని పదవ వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంలో, తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు, పదవ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ కోసం వివిధ దశల్లో సాగిన పోరాటాలను, ఉద్యమాలను, త్యాగాలను రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సిఎం కేసీఆర్ స్మరించుకున్నారు. రాష్ట్ర ఏర్పాటు దిశగా భావజాలాన్ని వ్యాప్తిచేస్తూ ప్రజలను మమేకం చేస్తూ మలిదశ ఉద్యమాన్ని పార్లమెంటరీ పంథాలో ప్రజాస్వామ్య పోరాటం దిశగా మలిపిన తీరును సీఎం గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర సాధన పోరాట క్రమంలో తాను ఎదుర్కొన్న కష్టాలను, అవమానా లను, అధిగమించిన అడ్డంకులను యాది చేసుకు న్నారు. తెలంగాణ వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటి స్తూ, వేలాది సభల ను నిర్వహిస్తూ, సబ్బండ వృత్తు లను సకల జనులను సమీకరిస్తూ, సమన్వయ పరుస్తూ, అందరి భాగస్వామ్యం సహకారంతో, శాంతియుత పద్ధతిలో పోరాటాన్ని కొనసాగించి, కేంద్రం మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించిన మొత్తం ప్రక్రియను, ఈ క్రమంలో సహకరించిన వారినంద రినీ సీఎం గుర్తు చేసుకున్నారు. విజయతీరాలకు చేరుకున్న ఈ మొత్తం ఉద్యమ ప్రస్థానంలో ఇమి డివున్న. నిర్దిష్ట పరిస్థితులకు అనుసరించిన నిర్దిష్ట కార్యాచరణను,'బోధించు సమీకరించు పోరాడు' అనే పంథా ద్వారా సాధించిన విజయాన్ని సీఎం కేసీఆర్ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా స్మరించుకున్నారు.

తొమ్మిదేండ్ల క్రితం 2014 జూన్ 2 నాడు భారత దేశంలో 29వ రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ,. అనుమానాలను పటాపంచలు చేస్తూ, బాలారిష్టాలను దాటుకుంటూ, ప్రత్యర్థులు కుయుక్తు లను తిప్పికొడుతూ నిలదొక్కుకోవడం అత్యద్భుత మని సీఎం అభివర్ణించారు. గతంలో వెనకబాటుకు గురయిన తెలంగాణ నేడు సమస్త రంగాలలో దేశాన్ని ముందుకు తీసుకుపోతున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కృషి, ప్రజలందరి భాగస్వామ్యంతో, ఈ తొమ్మిదేండ్లలో తెలంగాణ సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శవంతంగా నిలవడం పట్ల సిఎం కేసీఆర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. మున్నెన్నడూ ఎరుగని రీతిలో 'తెలంగాణ మోడల్' పాలన దేశ ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు. తెలంగాణ వంటి పాలన కావాలనీ, అన్ని రాష్ట్రాల ప్రజలు కోరుతున్నారనీ, ఈ దిశగా దేశ ప్రజలందరి ఆదరాభిమానాలను చూరగొనడం తెలంగాణ ప్రజలు సాధించిన ఘన విజయమని సీఎం పేర్కొన్నారు. ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డ గర్వించాల్సిన గొప్ప సందర్భమిదని సీఎం కేసీఆర్ అన్నారు. వ్యవసాయం, సాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం, సంక్షేమం, ఆర్థిక రంగం సహా సమస్త రంగాలలో గుణాత్మక అభివృద్ధి సాధిస్తూ, మహెూ జ్వల స్థితికి చేరుకుంటున్న తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని మూడు వారాల పాటు అంగరంగ వైభ వంగా, పండుగ వాతావారణంలో జరుపుకునేందు కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని సీఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఫలాలను ఆస్వా దిస్తున్న ఆనందరకర సమయంలో తమ సంతో షాలను పంచుకుంటూ ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగస్వాములై రాష్ట్ర ప్రజలంద రూ వాడ వాడలా సంబురాలను ఘనంగా జరుపు కోవాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు.

మక్కలను నిరాకరించిన గోదామ్ సిబ్బంది

- కొనుగోలు కేంద్రానికి తిరిగొచ్చిన లారీ
- బస్తాలను దించితే ఆత్మహత్య చేసుకుంటానని రైతుల బెదిరింపు
- మిన్నకుండిన హమాలీలు





నవతెలంగాణ- శాయంపేట

రైతులు పండించిన మక్కల్లో తెల్ల పురుగుతోపాటు ఫంగస్ సోకిందని పరకాల ఏఎంసీ గోదాము ఇన్‌చార్జి మక్కలను తిరిగి కొనుగోలు కేంద్రానికి పంపించడంతో ఆగ్రహించిన రైతులు.. లారీ ఎక్కి మక్కల బస్తాలను దిగుమతి చేస్తే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని బెదిరించారు. గత్యంతరం లేక హమాలీలు లారీలో నుంచి దిగి కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సమాచారం అందించారు. ఈ ఘటన హన్మకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మే 8న కొనుగోలు కేంద్రం ప్రారంభించగా.. అదే రోజు మండలంలోని మైలారం గ్రామానికి చెందిన రైతులు శ్రీరాముల మహేందర్, పల్లెబోయిన రాజు, దూదిపాల రాజిరెడ్డి, సిరిపురం లక్ష్మయ్య, జక్కుల నరేష్, మోతే ప్రభాకర్‌కు చెందిన మక్కలను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చారు.

కాగా 16న వాటిని తూకం వేయగా.. లారీల కొరతతో గోదాముకు ఎగుమతి చేయలేదు. ఆ తర్వాత రెండుసార్లు కురిసిన వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లోని మక్కలు తడిచి ముద్దయ్యాయి. కాగా, బుధవారం శ్రీరాముల మహేందర్‌కు చెందిన 115 బస్తాలు, పల్లెబోయిన రాజు 72 బస్తాలు, గాజె చిరంజీవి 150, గాజె తిరుపతి 35, కోలా చక్రపాణి 126, కోల మచ్చయ్య 32 బస్తాలు మొత్తంగా 520 మక్కల బస్తాలను లారీలో పరకాల ఏఎంసీ గోడౌన్‌కు కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తరలించారు. గోడౌన్ ఇన్‌చార్జి లారీలో ఉన్న 180 బస్తాలను దింపుకొని మిగిలిన బస్తాలను మక్కల్లో తెల్ల పురుగులు వచ్చాయని, ఫంగస్ సోకిందని తిరిగి కొనుగోలు కేంద్రానికి పంపించారు. విషయం తెలుసుకున్న రైతులు.. గురువారం పురుగుల మందు డబ్బాలతో కొనుగోలు కేంద్రానికి చేరుకొని లారీ ఎక్కి మక్కల బస్తాలను లారీ నుండి దిగుమతి చేస్తే ఆత్మహత్య చేసుకుంటామని బెదిరించారు. ఈ సందర్భంగా రైతు మహేందర్ మాట్లాడుతూ.. తనకున్న రెండు ఎకరాల్లో పంట సాగు చేయగా 115 బస్తాల మక్కలు వచ్చాయన్నారు. మే 8న కొనుగోలు కేంద్రం ప్రారంభించగా.. అప్పటి నుంచి 31వ తేదీ వరకు బస్తాల వద్ద పడిగాపులు కాశామని తెలిపారు. కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కనీసం టార్పాలిన్ కవర్లు, గన్నీ బ్యాగులు కూడా సరఫరా చేయలేదని, తామే కొనుగోలు చేసి తెచ్చుకున్నామన్నారు. నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లనే మక్కల బస్తాలు తడిచాయని, తిరిగి వచ్చిన లారీ నుండి బస్తాలు దిగుమతి చేస్తే ఆత్మహత్య చేసుకుంటామని బెదిరించారు. దాంతో హమాలీలు గత్యంతరం లేక విషయాన్ని పీఏసీఎస్ చైర్మెన్ కుసుమ శరత్, సీఈవో రాజమోహన్‌కు తెలియపరిచారు. చైర్మెన్ శరత్ చేరుకొని రెండు మూడు రోజుల్లో బస్తాలను తిరిగి గోదాములకు పంపిస్తామని, అంతవరకు లారీలో ఉన్న బస్తాలను కేంద్రంలో దిగుమతి చేయాలని హమాలీలను ఆదేశించారు.

గీతం అధ్యాపకులు..ఐవీ సుబ్బారెడ్డికి.. 'లైఫ్ టైం అచీవ్‌మెంట్' అవార్డు



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లోని స్కూల్ ఆఫ్ సైన్స్, ఫిజిక్స్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఐ.వీ.సుబ్బారెడ్డికి 'ఏపీజే అబ్దుల్ కలాం లైఫ్ టైం అచీవ్‌మెంట్ (జీవితకాల సాఫల్య) అవార్డు వచ్చింది. బెంగళూరులోని సామాజిక, ఆర్థికాభివృద్ధి జాతీయ విద్యా సంస్థ ఇటీవల ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో ఈ అవార్డును ఇచ్చి సత్కరించినట్టు గీతం వర్గాలు గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నాయి. దేశాభివృద్ధి, బోధన, పరిశోధన, పత్ర సమర్పణలో డాక్టర్ ఐవీ చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు ఇచ్చినట్టు తెలిపారు. అడ్వాన్స్ సెంటర్ ఫర్ అట్మాస్ఫియరిక్ సైన్స్ నుంచి జూనియర్ రీసెర్చ్ ఫెలోగా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ నుంచి సీనియర్ రీసెర్చ్ ఫెలోతో పాటు సీఐఎస్ఆర్ నుంచి యంగ్ అండ్ డైనమిక్ రీసెర్చ్ స్కాలర్‌గా డాక్టర్ రెడ్డి ఇంతకు మునుపు గుర్తింపు పొందినట్టు తెలిపారు. జీవితకాల సాఫల్య పురస్కారం అందుకున్న డాక్టర్ సుబ్బారెడ్డిని స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ దత్తాత్రి కె.నగేష్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ టి.విశ్వం, తదితరులు ఆయన్ను అభినందించారు.

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

'ప్రేమాభిమానాలు లేకుండా వేలాది మంది బతకొచ్చు..కానీ నీళ్లు లేకుండా వించలేరు".. డబ్ల్యూ.హెచ్.అడెన్, తత్వవేత్త. మానవ జీవితంలో నీటి ప్రాధాన్యతకు అద్దంపట్టే వ్యాఖ్య ఇది.

నీటిది, మనిషి జీవితానిది అవినాభావ సంబంధమనేది అందరికి తెలిసిందే. అది సాగునీరు కావచ్చు. తాగునీరూ కావచ్చు. రాష్ట్ర అవతరణ అనంతరం తెలంగాణ సర్కారు సాగునీటి రంగంలో చేసిన కృషి ఎలావుంది? కుదేలైన సాగునీటి రంగ అభివద్ధిలో రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలు ఫలిస్తున్నాయా? తెలంగాణను సస్యశ్యామలం చేస్తున్నామన్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మాట నిలబెట్టుకున్నారా? నేటి దశాబ్ది ఉత్సవాల సందర్భంలో పరిశీలిద్దాం. సాగు నీటి ప్రాజెక్టుల రూపకల్పన, వాటిని నిర్దేశించిన వ్యవధిలో పూర్తి చేయడంలో కొన్ని భిన్నాభిప్రాయాలున్నా సాధించిన ప్రగతిని తక్కువ చేయలేం. నేడు నిర్మాణాలన్నీ దాదాపు పూర్తయి ప్రాజెక్టులన్నీ నేడు సరికొత్త రూపును సంతరించుకున్నాయి. దీనికితోడు పాత ప్రాజెక్టులనూ ఆధునీకరించటంతో సాగు విస్తీర్ణం పెరిగింది. తెలంగాణ ఇప్పుడు కోటిన్నర ఎకరాల మాగాణంగా అవతరించిందని ప్రభుత్వ నివేదికలు చెబుతున్నాయి. రాష్ట్రానికి ప్రధాన నీటివనరులు గోదావరి, కృష్ణా నదులు. ఈ రెండింటా కలిపి రాష్ట్రానికి 1266.44 టీఎంసీల జలాలు అందుబాటులో ఉంటాయి. కృష్ణానదిలో 299 టీఎంసీలు, గోదావరిలో 967.94 టీఎంసీలు. అదనంగా కృష్ణాలో మరో 500 టీఎంసీలు మిగులు జలాలు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో నీటి కేటాయింపులు సరిగ్గా వినియోగించకపోవడంతో తెలంగాణ ప్రాంత రైతులు తీరని కష్టాలుపడ్డారు. 2014లో రాష్ట్రం ఏర్పడిన తర్వాత, నీటి వాటా వినియోగించుకుని 125 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా కృషి సాగిందని ప్రభుత్వం చెబుతోంది. తెలంగాణ ఆయకట్టు 119 శాతం పెరిగిందని రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది.

ఆరు అంచెల వ్యూహం

నీటిపారుదల రంగాన్ని బలోపేతం చేసేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఆరు అంచెల వ్యూహాన్ని అనుసరించి అమలుచేసింది.

- ఏండ్ల తరబడి నిర్లక్ష్యానికి గురై కొనసాగుతున్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేయడం 2. నాగార్జునసాగర్, నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేయడం
- మిషన్ కాకతీయ కింద రాష్ట్రంలోని అన్ని మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, వాటర్‌షెడ్ల పునరుద్ధరణ
- ప్రాజెక్టు కమాండ్ ఏరియా గుండా ప్రవహించే వాగులు, నదుల పునరుజ్జీవనం కోసం తూములు, చెక్‌డ్యామ్‌ల ద్వారా ట్యాంకులను ప్రధాన, మధ్యతరహా ప్రాజెక్టులతో అనుసంధానం చేయడం
- ఉమ్మడి రాష్ట్రంలో నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉన్న పాలమూరు-రంగారెడ్డి, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును చేపట్టడం
- మెరుగైన నీటి వినియోగ సామర్థ్యం, పంట ఉత్పాదకతను సాధించడానికి నీటిపారుదల వ్యవస్థల సమర్థవంతమైన అపరేషన్, నిర్వహణ.

నాడు.. నేడు

ప్రభుత్వ నివేదిక ప్రకారం తెలంగాణ వచ్చిన తర్వాత రూ.1,55,210.88 కోట్లు వ్యయంతో నీటిపారుదల విస్తీర్ణం 5.71 లక్షల ఎకరాల నుంచి 17.23 లక్షల ఎకరాలకు పెరి గింది. గతంలో ఉన్న చిన్న, మధ్య తరహా ప్రాజెక్టులు రాష్ట్రం సాగునీటి రంగం అవసరాలు తీర్చేలా లేకపోవడంతో భారీ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. పెద్దపెద్ద జలాశ యాలను సైతం పునరుద్ధరించారు. ఆమేరకు భూగర్భనీటి వనరులూ అధికమయ్యాయి. తాజా బడ్జెట్‌లోనూ సాగునీటి ప్రాజెక్టు లకు రూ.9381.34 కోట్లు కేటాయించడం గమనార్హం.

కాళేశ్వరం ప్రాజెక్టు

ప్రపంచంలోనే ఎత్తిపోతల ప్రాజెక్టుల్లో అతి పెద్ద ప్రాజెక్టు కాళేశ్వరం. దీనిని తెలంగాణ ప్రభుత్వం రికార్డు సమయంలో నిర్మించింది. కాళేశ్వరం కింద 19.63 లక్షల ఎకరాల ఆయకట్టును సృష్టించి, 18.83 లక్షల ఎకరాలను స్థిరీకరించేందుకు ప్రణాళికలు రూపొందించింది. 13 జిల్లాలు, 31 నియోజకవర్గాలు, 121 మండలాలు, 1698 గ్రామాలకు కాళేశ్వరం ప్రాజెక్టు విస్తరించి ఉంది. దిని కింద మూడు ఆనకట్టలు, 22 లిఫ్టులు, 21 భారీ పంపుహౌజులు, 15 రిజర్వాయర్లు, 203 కిలోమీటర్ల సొరంగమార్గాలు, 1531 కిలోమీటర్ల పొడవున కాలువలు నిర్మించారు. ప్రపంచ ఇంజినీరింగ్ అద్భుతంగా కాళేశ్వరం ప్రాజెక్టు ప్రఖ్యాతి పొందిందని సర్కారు చెబుతున్నది. దీని ద్వారా సముద్ర మట్టం నుంచి 618 మీటర్ల ఎత్తుకు గోదావరి జలాలు ఎత్తిపోయడం జరుగుతున్నది.

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ఎల్లూరు గ్రామ సమీపంలోని శ్రీశైలం రిజర్వాయర్ ముంగిట నుంచి పంపింగ్ ద్వారా ఐదు దశల్లో నీటిని ఎత్తిపోసే ప్రయత్న మిది. నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, వికారాబాద్, నారాయణపేట్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లోని మెట్ట ప్రాంతా లలో 12.30 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అంది ంచడానికి ఈ ప్రాజెక్టు ఉద్దేశించబడింది. ఇది పూర్తయితే చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కరువు ప్రాంతాల కల నెరవేరుతుంది.

దేవాదుల తుపాకుల గూడెం సమ్మక్క-సారక్క ప్రాజెక్టు

తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ మూడు జిల్లాల్లోని 6.74 లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందించేందుకు గోదావరి నది నీటిని మళ్లించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. డిండి, శ్రీరాంసాగర్ పునరుజ్జీవనం, ఆర్డీఎస్, తుమ్మిళ్ల, ఎత్తిపోతలు, గట్టు, పాల మూరు-రంగారెడ్డి, సీతారామ, డిండి, గట్టు ఎత్తిపోతల, చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర), కడెం, చనాకా-కొరాట తదితర ప్రాజెక్టుల పనులూ వేగంగా జరుగుతున్నాయి.

సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు:

తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని 6.74 లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్నది.

నిండుగోళాలుగా చెరువులు

నీటి వనరులను పునరుద్ధరించడానికి ప్రభుత్వం మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమంలో గొలుసుకట్టు చెరువులను పునరుద్ధించడం, పూడికలు తీయడం ద్వారా చెరువులనే ఆధారంగా చేసుకునే చాలా భూములు సాగులోకి వచ్చాయి. అంతేకాకుండా భూగర్భజలాల సామర్థ్యం పెరిగి బావులు, బోర్లల్లో నీరు లభిస్తున్నది. దాదాపు 15 లక్షల ఆయకట్టు స్థిరీకరణ జరిగింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం 46,531 చెరువుల్లో పూడిక తొలగించి, తూములు, కట్ట లను పటిష్టంగా నిర్మించడం కోసం ప్రభుత్వం రూ. 5,000 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. మిషన్ కాకతీయ ద్వారా పునరుద్ధరించబడిన చెరువులకు భారీ, మధ్య తరహా ప్రాజెక్టుల నుంచి కాలువల ద్వారా నీటిని తరలించి ఎండాకాలంలో సైతం చెరువులు నిండుగోళాలుగా తయారయ్యేలా చర్యలు చేపట్టింది.

పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి

రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, భీమా, ఎల్లంపల్లి, మిడ్‌మానేరు, దేవాదుల, భక్త రామదాసు తదితర పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేసింది. నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్, నిజాంసాగర్ తదితర పాత ప్రాజెక్టుల కాల్వలను ఆధునీకరించింది. నదులు, వాగులు, వంకల పునరుజ్జీవం కోసం రూ, 3,825 కోట్ల వ్యయంతో 1200 చెక్ డ్యామ్‌ల నిర్మాణం జరుగుతున్నది.

కేంద్రం వివక్ష

కేంద్రంలోని బీజేపీ సర్కారు తెలంగాణ పట్ల పూర్తిగా వివక్షను ప్రదర్శిస్తున్నది. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని కోరినా పట్టించుకోలేదు. పైగా ప్రాజెక్టులపై కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ పేరుతో పెత్తనం చేస్తున్నది. అంతేగాక నిర్వహణ కోసం రెండు తెలుగు రాష్ట్రాలు రూ.200 కోట్లు డిపాజిట్ చేయాలని షరతు పెట్టింది. అపెక్స్ కౌన్సిల్ నిర్వహించకుండా సాగునీటి సమస్యలను పెండింగ్‌లో పెట్టింది.

ఒంటి కాలుపై నిలబడి కార్మికుల నిరసన

- జీవో నెంబర్ 60ను అమలు చేయాలని డిమాండ్
- నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఘటన



నవతెలంగాణ- కందనూలు

కనీస వేతనాలు అమలు చేయాలని, జీవో నెం.60 అమలు చేయాలని కోరుతూ నాగర్ కర్నూలు జిల్లా జనరల్ ఆస్పత్రిలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బంది ఆందోళన చేశారు. గురువారం జనరల్ ఆస్పత్రి వద్ద వంటి కాలుపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారికి మద్దతు తెలిపిన సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ.. దాదాపుగా 35 సంవత్సరాల నుంచి అతి తక్కువ వేతనంతో పని చేస్తున్నా వేతనాల పెంపు విషయంలో ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. కనీస వేతనాల జీవో 60ను అమలు చేయాలని, అదనపు సిబ్బందిని నియమించాలని కోరారు. సిబ్బందిని కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆగస్టులో జీవో అమలు చేసి వేతనాలు పెంచాలంటే.. ఇద్దరు కాంట్రాక్టర్ల గొడవతో కార్మికులు పది మాసాల వేతనం రూ.16,500 కోల్పోయారని తెలిపారు. దీని మూలంగా కార్మికులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కేవలం 32 మంది సిబ్బంది 330 పడకల ఆస్పత్రిని ఏ విధంగా శుభ్రం చేస్తారని ప్రశ్నించారు. టెండర్ ప్రక్రియ తొందరగా ముగిసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి కార్మికులకు రావాల్సిన 16,500 వేతనం వెంటనే ఇవ్వాలని, అదనపు సిబ్బందిని పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు బాలకృష్ణమ్మ రాధ, శాంతమ్మ, బాలమణి, అలివేల, నిరంజన్, గిరి, వెంకటేష్, శేఖర్ బాలకృష్ణ, వెంకట్ పాల్గొన్నారు.

యాలకులతో...



సుగంధ ద్రవ్యాల్లో యాలకులు కూడా ఒకటి. వీటిని వంటల్లో మంచి సువాసన కోసం మాత్రమే కాదు... ఆరోగ్యపరంగానూ ఉపయోగిస్తుంటారు. ఈ యాలకులు ఆరోగ్యానికి ఎలాంటి మేలు చేస్తాయో కొన్నింటిని చూద్దాం...

- పిల్లలలో జలుబుకి యాలకులు మంచి ఔషధంగా చెప్పవచ్చు. నాలుగు లేదా ఐదు యాలకులు నిప్పులపై వేసి ఆ పొగను పీల్చినట్లయితే ముక్కు కారటం తగ్గుతుంది.
- కడుపు ఉబ్బరంతో బాధపడుతున్నప్పుడు యాలకులు పొడి చేసి, అర టీస్పూన్ పౌడర్‌ను తీసుకొని చిన్న గ్లాసులో సగం నీళ్ల తీసుకుని ఉడికించి, చల్లార్చి తాగితే కడుపు ఉబ్బరం తగ్గిపోతుంది.
- డిప్రెషన్ ఉన్నవారు 'యాలకుల టీ' తాగితే సాధారణ స్థితికి వస్తారు. తక్కువ టీ పౌడర్, ఎక్కువ యాలకులు టీని కలిపి తీసుకుంటే మనసుకు ఆహ్లాదం కలుగుతుంది. అయితే ఏలకులు ఎక్కువగా నమలడం లేదంటే నోటిలో చాలా సమయం అలాగే ఉంచడం మంచిది కాదు.

ఏ కాలంలోనైనా...



ఆల్మండ్ ఆయిల్, కొబ్బరినూనె, ఆలివ్ ఆయిల్, నువ్వుల నూనెలకు ఏ కాలంలోనైనా చర్మాన్ని రక్షించగలిగే శక్తి వుంది. ఈ నూనెలు అప్లై చేస్తే చర్మం కాంతివంతంగా మారుతుంది. వీటితో పాటు మరికొన్ని ప్రయోజనాలు తెలుసుకుందాం...

కొబ్బరి నూనె : కొబ్బరి నూనెలో లవణాలు అధికం. కాబట్టి కొబ్బరి నూనె శరీరానికి రాసుకుంటే ముడతలు రాకుండా కాపాడుకోవచ్చు. చర్మం ఎలాంటిదైనా కొబ్బరినూనె వాడొచ్చు.

ఆలివ్ ఆయిల్ : చర్మ సౌందర్యానికి చక్కని సాధనం. దీనిలోని విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్స్ వల్ల చర్మం వయసుతో వచ్చే మార్పులకు గురికానివ్వదు. ఆలివ్ నూనె మర్దనతో చర్మం ఎంతో సౌందర్యంగా, ఆకర్షణీయంగా తయారవుతుంది.

ఆల్మండ్ ఆయిల్ : చర్మాన్ని ఎండిపోనివ్వదు. ఈ నూనె రాసుకుంటే చర్మం తేమను గ్రహిస్తుంది. దురద, మంట వంటి చర్మ సమస్యలకు ఆల్మండ్ నిరోధిస్తుంది.

నువ్వుల నూనె : నువ్వుల నూనెలోని విటమిన్ బి, ఇ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. దీనిలోని కాల్షియం, మెగ్నీషియంల వల్ల చర్మం ఆరోగ్యవంతంగా వుంటుంది.



"పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాల సమగ్ర అభివృద్ధికి నిష్పక్షపాతంగా రాష్ట్రప్రభుత్వం కృషిచేస్తోంది. ఆదివాసీ గిరిజనులకు ముఖ్యమంత్రి భారీ స్థాయిలో నిధులు కేటాయిం చారు. ఎన్నో దశాబ్దాల అణచివేతకు, ఆర్థికంగా వెనుకబాటు కు గురైన ఆదివాసీలు, బంజారాలు ఇతర సామాజిక వర్గాలతో సమానంగా ఎదిగేందుకు విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ల కోటాను పెంచారు. వారి సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధిని ఏర్పాటుచేసి తగిన నిధులు ప్రభుత్వం కేటాయించింది. గిరిజన గూడేలను, తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించాలని దశాబ్దాలుగా చేస్తున్న పోరాటానికి ప్రభుత్వం

మెరుస్తున్న గిరిజన ఆవాసాలు

సానుకూలంగా స్పందించి. రాష్ట్రంలోని 3,146 తండాలు, గూడేలకు గ్రామ పంచాయతీ హోదా కల్పించాము. ఆ పంచాయతీల్లో రూ.1,897.08 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాము. గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం కోసం రూ. 300 కోట్లు ఎమ్ఎఎస్‌డీఎఫ్ కింద ప్రత్యేక నిధులను ఈ ఏడాది కేటాయించాము" అంటూ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గిరిజనాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి **సత్యవతి రాథోడ్** నవతెలంగాణ ప్రతినిధితో ప్రత్యేక ఇంటర్వ్యూ.... ఈ వివరాలు మానవి పాఠకుల కోసం...

గిరిజన అభివృద్ధికి అవిరాళ కృషి

3,146 తండాలు, గూడేలు పంచాయతీలుగా మార్పు
గురుకులాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య

దశాబ్ది ఉత్సవాల ప్రత్యేకత ఏంటి?

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పదేండ్లు నిండిన సందర్భంగా ప్రభుత్వం ఈ కాలంలో ప్రవేశపెట్టిన పథకాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా మరో సారి ప్రజలకు వివరిస్తాం. ఉత్సవాలను పండుగలా నిర్వహిస్తాం. పదేండ్ల ప్రగతిని చాటుతాం. అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహిస్తాం. గ్రామ స్థాయినుంచి రాష్ట్ర స్థాయి వరకు జూన్ 2 నుంచి 22 వరకు ఏరోజున ఏ కార్యక్రమం చేపట్టాలో ప్రణాళిక రూపొందించాం. గిరిజన విద్యాలయాల్లో సంబురాలు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం. గిరిజనుల సాంస్కృతిక ఉత్సవాలు, ఆర్ట్ ఫ్రేమ్‌ల ప్రదర్శన, గిరిజనుల ఉత్పత్తుల వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నాం.

విద్యాభివృద్ధి కోసం చేస్తున్న కృషి?

గిరిజన విద్యార్థుల కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా 92 గురుకుల విద్యాలయాలను నెలకొల్పింది. వీటిలో రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, ఫైన్ ఆర్ట్స్, లా కాలేజీలు, సైనిక్ స్కూల్, కాలేజ్ ఆఫ్ ఎక్సెలెన్స్ సహా పలు విద్యా సంస్థలను నెలకొల్పింది. గురుకుల భవనాల నిర్మాణానికి రూ. 292 కోట్లు కేటాయించింది. గురుకులాల్లో శిక్షణ పొందిన వందలాది మంది ఎస్టీ విద్యార్థినీ విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీ, ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందారు. విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించాలనుకున్న వారికి ఒక్కొక్కరికి రూ.20 లక్షల చొప్పున రూ.33.49 కోట్లు అందజేసింది.

ఆదివాసీ గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యలు ఏంటి?

ఆదివాసీ గిరిజనుల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో కార్యక్రమాలు చేపట్టింది. పల్లెప్రగతిలో భాగంగా అన్ని గిరిజన గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్లను సమకూర్చింది. పల్లె ప్రకృతివనాలు, డంపింగ్ యార్డ్, వైకుంఠధామాలతో సహా అధునాతన వసతులను కల్పించింది. రాష్ట్రంలోని 1,082 గిరిజన ఆవాసాలలో రూ.1,270 కోట్లతో బీటీ రోడ్లు వేసింది. ఈ ఏడాది 2000 గిరిజన పల్లెల్లో రోడ్ల అభివృద్ధి కోసం రూ.1000 కోట్లు కేటాయించింది. అత్యంత వెనకబడిన ఆదివాసీ తెగలు నివసిస్తున్న గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు, మురుగునీటి పారుదల వ్యవస్థల నిర్మాణానికి ప్రత్యేక నిధుల కింద రూ. 133 కోట్లు కేటాయించింది.

గిరిజన ఆవాసాలకు మిషన్ భగీరథ ద్వారా రక్షితతాగు నీటిని అందిస్తున్నది. ఏజెన్సీ ఏరియాల్లో విషజ్వర మరణాలు అరికట్టడంలో సఫలీకృతమైంది. ఎస్టీ మహిళలు 2,28,089 మంది రూ.151 కోట్ల విలువైన కేసీఆర్ కిట్లు పొందారు. గిరిజనుల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు ప్రత్యేకంగా గిరిపోషణ పథకాన్ని అమలుచేస్తున్నది. అంగన్ వాడీ కేంద్రాల ద్వారా 821 ఆవాసాలలో పౌష్టికాహారాన్ని అందిస్తున్నది.

పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తామంటున్నారు ఎలా సాధ్యం?

ఆదివాసీ గిరిజనులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం సీఎంఎస్టీ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ అండ్ ఇన్నొవేషన్ స్కీమ్‌ను ప్రవేశపెట్టింది. ఇండియన్ బిజినెస్ స్కూల్ (ఐఎస్‌బీ)లో ఈ పథకం కోసం ఎంపికైన అర్హులకు ఉచితంగా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నది. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు 162 మందికి లబ్ధి చేకూరింది. అలాగే డ్రైవర్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రాం రూరల్ ట్రాన్స్‌పోర్ట్ పథకం కింద సుమారు రూ.101.50 కోట్లు వెచ్చించి 1,424 మంది గిరిజన యువకులకు వాహనాలను సమకూర్చి ఉపాధి కల్పించింది.





> రైతు బీమా పథకం ద్వారా 4,93,720 మంది ఎస్టీ రైతులకు ప్రభుత్వమే రూ.6.11 కోట్ల ప్రీమియం చెల్లించి ఉచిత బీమా సదుపాయం కల్పించింది.ఆసరా పథకం ద్వారా 3,75,816 మంది గిరిజనులకు రూ.4.286 కోట్ల పింఛన్ మొత్తాన్ని అందించింది. కల్యాణలక్ష్మి పథకం ద్వారా 1,38,730 మంది గిరిజన ఆడబిడ్డల పెండ్లిళ్ల కోసం రూ.1,126.61 కోట్లను అందించింది. ఎస్టీల నివాస గృహాలకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నది. మారుమూల ప్రాంతాల్లో ఉండే ఆదివాసీ గిరిజనుల వ్యవసాయానికి విద్యుత్తు సరఫరా కోసం రూ.221 కోట్లు ఖర్చుచేసింది..

సంక్షేమ పథకాలు సక్రమంగా అందటం లేదన్న విమర్శ ఉంది?

ఇందులో వాస్తవం లేదు. అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగానే అందుతున్నాయి. రైతుబంధు పథకంలో భాగంగా ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన 8.21,780 మంది రైతులకు రూ.7,354 కోట్ల పంట పెట్టుబడిని అందించింది. రైతు బీమా పథకం ద్వారా 4,93,720 మంది ఎస్టీ రైతులకు ప్రభుత్వమే రూ.6.11 కోట్ల ప్రీమియం చెల్లించి ఉచిత బీమా సదుపాయం కల్పించింది. ఆసరా పథకం ద్వారా 3,75,816 మంది గిరిజనులకు రూ.4.286 కోట్ల పింఛన్ మొత్తాన్ని అందించింది. కల్యాణలక్ష్మి పథకం ద్వారా 1,38,730 మంది గిరిజన ఆడబిడ్డల పెండ్లిళ్ల కోసం రూ.1,126.61 కోట్లను అందించింది. ఎస్టీల నివాస గృహాలకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నది. మారుమూల ప్రాంతాల్లో ఉండే ఆదివాసీ గిరిజనుల వ్యవసాయానికి విద్యుత్తు సరఫరా కోసం రూ.221 కోట్లు ఖర్చుచేసింది..

సంబరాలు సరే ఆకాంక్షల మాటేమిటీ?

- ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఆవిర్భవించి పదేండ్లు అవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ద సంబరాలను జరుపుతున్నదని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబరాలు సరే కానీ రాష్ట్రం కోసం పోరాడిన ప్రజల ఆశలు, ఆకాంక్షల మాటేమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం కోసమే ప్రజలు పోరాడారని గుర్తు చేశారు. ఆ ఆశలు నిరాశలుగా మిగిలాయని పేర్కొన్నారు. త్యాగాలు ఒకరివిగా, భోగాలు మరొకరివిగా పరిస్థితి మారిందని తెలిపారు. ఖాళీ పోస్టులను నింపలేదని, నోటిఫికేషన్లు అవినీతి, అక్రమాలకు నిలయమయ్యాయని విమర్శించారు. విద్యాలయాలు, విశ్వవిద్యాలయాలు నిధుల్లేక కొడిగట్టి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పదేండ్ల కాలంలో ఒక్కరికీ ఇండ్ల జాగా ఇవ్వలేదని పేర్కొన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్ల పథకం పడకేసిందని తెలిపారు. పోడు భూములన్నింటికీ పట్టాలిచ్చే అవకాశం లేదని పేర్కొన్నారు. కార్పొరేట్ కంపెనీలకు, బడా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ భూములను కట్టబెడుతున్నారని విమర్శించారు.

గ్రూప్ 1 పరీక్షలను ఆపండి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సిట్ దర్యాప్తు కొలిక్కి వచ్చే వరకు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈ నెల 11న గ్రూప్ వన్ పరీక్షలను నిర్వహించకుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ రిట్లను జస్టిస్ కె.శరత్ విచారించి కమిషన్‌కు నోటీసులు జారీ చేశారు. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు. విచారణను ఈ నెల 5కి వాయిదా వేశారు. కమిషన్‌లో పనిచేసే వాళ్ల నిజాయితీ తేలాలంటే సిట్ దర్యాప్తు పూర్తికావాలని పిటిషనర్ల వాదన. ఈ పరిస్థితుల్లో ఈ నెల 11న పరీక్షల నిర్వహణకు కమిషన్ ఇచ్చిన నోటిఫికేషన్ అమలును నిలిపివేయాలని ఆదేశించారు.

లుక్‌ఔట్ నోటీసు రద్దు చేయండి : మార్గదర్శి శైలజ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అమరావతి పీఎస్‌లో నమోదైన కేసుల్లో కఠిన చర్యలు తీసుకోరాదన్న తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఏపీ సీఐడీ లుక్‌ఔట్ నోటీసు జారీ చేసిందని మార్గదర్శి ఎండీ శైలజ చెరుకూరి దాఖలు చేసిన పిటిషన్‌ను గురువారం జస్టిస్ శరత్ విచారించారు. ఏపీ సీఐడీ ఇమిగ్రేషన్ అధికారులకు ఇచ్చిన లుక్‌ఔట్ సర్క్యులర్‌ను రద్దు చేయాలనీ, అమెరికాలో ఉన్న శైలజ జూన్ 3న తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారని ఆమె లాయర్ వాదించారు. సీఐడీ విచారణకు శైలజ సహకరిస్తున్నప్పటికీ లుక్‌ఔట్ నోటీసు ఇవ్వడం అన్యాయమన్నారు. ఏప్రిల్ 23న సీఐడీ విచారణకు హాజరయ్యారనీ, తర్వాత విచారణ మే 13కి వాయిదా పడిందని, అయితే శైలజ ఏప్రిల్27 నుంచి మే 22 వరకు అందుబాటులో ఉండరని తెలిపారని వివరించారు. జూన్ 6న ఉదయం పది గంటలకు ఇంటి వద్ద విచారణ చేస్తామని సీఐడీ నోటీసు ఇవ్వగా అందుకు సమ్మతిని తెలియజేశారనీ, ఈ పరిస్థితుల్లో సీఐడీ అధికారులు లుక్‌ఔట్ చర్యలకు ఉపక్రమించారని తప్పుపట్టారు. లుక్‌ఔట్ నోటీసుల అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

యాదాద్రి ఆలయం పూర్తి రూపాంతరం చెందింది

- అఖిలభారత బ్రాహ్మణ సమాఖ్య

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి ఆలయం పూర్తిగా రూపాంతరం చెందిందని అఖిల భారత బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ ప్రదీప్‌జియోతి తెలిపారు. గురువారం ఆలయాన్ని సమాఖ్య నేతలు సందర్శించారు. సీఎం కేసీఆర్ బ్రాహ్మణ సమాజం కోసం ప్రత్యేకంగా భవనాన్ని నిర్మించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.దేశం నలుమూలలనుంచి యాత్రికులు ఇక్కడికి రావటం విశేషమని ఆలిండియా బ్రాహ్మణ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ పండిట్ పదం ప్రకాష్ పేర్కొన్నారు.

అన్ని రంగాల్లో...తెలంగాణ అభివృద్ధి కావాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రోత్సహించాలి. వృత్తులకు ప్రోత్సాహం లభించాలి. తెలంగాణలో ఎస్టీలు కూడా ఎక్కువున్నారు. లంబాడాలు, అటవీ ప్రాంతాల్లో కోయలున్నారు. అటవీ సంపదను ప్రాసెస్ చేసి ఆ పరిశ్రమల వైపు యువతను ప్రోత్సహించాలి. భద్రాచలంలో ఎదురుబొంగు పరిశ్రమను నెలకొల్పవచ్చు. ఖనిజాలను ప్రయివేటు సంస్థలకు తాకట్టు పెట్టకుండా స్థానిక యువతను ప్రోత్సహించాలి. తాండూరులో నాపరాయి పరిశ్రమను అభివృద్ధి చేయాలి. వివిధ ప్రాంతాల్లోని సహజ వనరులను ప్రాసెస్ చేసేందుకు పరిశ్రమలను అభివృద్ధి చేయాలి.

తెలంగాణలో సాంస్కృతిక అభివృద్ధి జరిగిందంటారా?

సాంస్కృతికంగా అభివృద్ధి చేసేందుకు చేపడుతున్న చర్యలు చాలవు. తెలంగాణ భాషను సినిమాల్లో తక్కువ చేసి చూపించేవారు. ఇప్పుడు తెలంగాణ యాసతో సినిమాలు రావడాన్ని అభినందించాలి. ప్రభుత్వం వాటిని ప్రోత్సహించాలి. భాషా సాంస్కృతికాభివృద్ధికి నిపుణులతో కమిటీ వేయాలి. వర్సిటీల్లో పరిశోధనలు చేయాలి. గిరిజన సంస్కృతి గొప్పదనాన్ని, భాషను పరిరక్షించాలి. వారి వాడుక వస్తువులను, కళాఖండాలను సేకరించి వాటిని ప్రదర్శనగా పెట్టాలి. ప్రభుత్వం అందుకు స్థలం కేటాయించి పదిల పర్చడానికి భవనం నిర్మించాలి. అప్పుడే భావితరాలకు వాటిని అందించడానికి వీలవుతుంది. కొన్ని చారిత్రక కట్టడాలను పదిల పరుస్తూనే యాదాద్రి ఆలయం, సచివాలయం వంటి ప్రముఖ కట్టడాలకు రూపకల్పన జరిగింది. మొదట అపోహలు, విమ్మలు వచ్చినా అవి మన సంస్కృతికి ప్రతీకలుగా నిలిచాయి. ప్రాచీన చిహ్నాలున్నాయి. వాటిని పరిరక్షించే కృషి జరగాలి. తెలంగాణ అభివృద్ధి అనేది భాషా సాహిత్యాలు, కళలు వంటి అనేక సాంస్కృతిక విషయాల్లోనూ జరగాలి. ఈ కృషిలో ప్రభుత్వంతోపాటు పౌరసమాజం కూడా భాగస్వామ్యం కావాలి.

భాగస్వామ్యం చేయడంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. అనేక పాజిటివ్ అంశాలు ఉన్నా కేసీఆర్ ప్రభుత్వ అప్రజాస్వామిక ధోరణి వాటిని మసకబారుస్తున్నది. వివిధ విషయాల్లో ప్రజలతో, వివిధ రంగాల పెద్దలు, ప్రతిపక్షాలతో, రాజకీయ పార్టీలతో చర్చించడం ప్రజాస్వామ్యంలో ముఖ్యమైన చర్య. వారి మాట పాటించడం, పాటించకపోవడం వేరు. ఆలకించడం ముఖ్యమైన విషయం. అది చేయకపోవడం ప్రభుత్వానికి మచ్చ తెస్తున్నది. ఈ సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే లౌకిక సిద్ధాంతం పట్ల నిబద్ధతతో వ్యవహరించాలి. బీజేపీ పట్ల ఇప్పుడున్నంత కరుకుగానే భవిష్యత్తులోనూ కొనసాగాలి. మళ్లీ బీజేపీతో సఖ్యత ప్రదర్శిస్తే అవకాశవాదంతో వ్యవహరిస్తే అది ప్రజలకు ప్రమాదం. అదే జరిగితే ఈ ప్రభుత్వం విశ్వసనీయత కూడా దెబ్బతింటుంది. ఈ జాగ్రత్తలు తీసుకుని ప్రభుత్వం ముందుకు సాగాలి.

మునుగోడు ఎన్నికల తర్వాత బీఆర్ఎస్‌కు, కమ్యూనిస్టులకు మధ్య కొంత గ్యాప్ వచ్చినట్టుగా కనిపిస్తున్నది ఇది నిజమేనా?

గ్యాప్ అని అనుకోవడం లేదు. అప్రజాస్వామిక ధోరణిలో భాగంగా ప్రతి విషయంలో అందరినీ సంప్రదించి ముందుకెళ్లే లక్షణం ఈ ప్రభుత్వానికి లేదు. కమ్యూనిస్టులతో కూడా చర్చించడం తక్కువగా ఉన్నది. దాన్ని సరిచేసుకోవాలి. లెఫ్ట్‌తో కలిసుండడం, వదిలిపెట్టడం సెంటిమెంట్ మాత్రమే కాదు. నేటి అవసరం కూడా. కొన్ని జిల్లాల్లో లెఫ్ట్ లేకుండా ముందుకెళ్లడం అసాధ్యం. సీపీఐ, సీపీఐ(ఎం)తో కలిసే ఉంటారని భావిస్తున్నాం.

తొమ్మిదేండ్ల కాలంలో సీపీఐ(ఎం) పోరాడి సాధించిన విజయాలు ఎలా ఉన్నాయి?

ప్రతి ప్రజా సమస్యపై సీపీఐ(ఎం) పోరాటాలు సాగిస్తున్నది. తెలంగాణ సాధించిన సంతృప్తి ప్రజల్లో ఉన్నది. అభివృద్ధి జరుగుతుందని ఆశిస్తున్నారు. కొంత జరిగింది కూడా. ఆ మేరకు ప్రజల కదలికలోనే తేడా ఉన్నది. కొన్ని సెక్షన్ల ప్రజలు కదలికలోకి వస్తున్నారు. కార్మికులు, భూ నిర్వాసితులు, పోడు భూముల గిరిజనులు, స్కీం వర్కర్లు, ఇండ్లు, ఇండ్ల స్థలాల్లేని ప్రజలను కదిలించి పోరాడుతున్న పార్టీ సీపీఐ(ఎం). మిగతా పార్టీలు కేవలం కేసీఆర్‌ను విమర్శిస్తున్నాయి. కానీ పునాది వర్గాల్లో పోరాటాలన్నీ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలోనే జరుగుతున్నాయి.

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మీ సందేశమేంటీ?

తెలంగాణ మరింత అభివృద్ధి కావాలి. మతోన్మాదం, కార్పొరేట్ విధానం అభివృద్ధికి ఆటంకం. దాన్ని తెలంగాణలో ప్రవేశించనీయొద్దు. దాన్ని తేవడానికి బీజేపీ సర్వశక్తులూ ఒడ్డి కృషి చేస్తున్నది. రాష్ట్రంలో ఆ పార్టీ పెరిగే పరిస్థితి లేదు. కానీ బలాన్ని పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నది. మతోన్మాదం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. బండి సంజయ్ హిందూ ఏక్తా యాత్ర చేశారు. కానీ ప్రజాసమస్యలపై ముఖ్యంగా డబుల్ బెడ్రూం ఇండ్లు, భూపంపిణీ, రైతులకు గిట్టుబాటు ధర, పంట నష్టపరిహారం కోసం యాత్ర చేయడం లేదు. రాష్ట్రంలో నాలుగు కోట్ల మందిలో హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, జైనులు, సిక్కులున్నారు. మెజార్టీగా ఉన్న హిందువుల ఓట్ల కోసం వారు పాకులాడుతున్నారు. రాష్ట్రంలో హిందువులు, ముస్లింల మధ్య చిచ్చు పెట్టే పని చేస్తున్నారు. ఈ వలలో పడొద్దు. తెలంగాణ అభివృద్ధిని కోరుకోవాలి. ప్రజలు, కుటుంబాలు, పిల్లల అభివృద్ధి కావాలి. విద్యావైద్యం, సాంస్కృతిక అభివృద్ధిని కోరుకోవాలి తప్ప మత ఘర్షణల అభివృద్ధి కోరుకోవద్దు. ఈ అప్రమత్తత ప్రజల్లో ఉన్నంత కాలం మతోన్మాదం ఏమీ చేయలేదు. ఆ రకంగా ముందుకు సాగాలి.

ఆర్టీసీ కార్మికులకు తీపికబురు

- జూన్ వేతనంతో కలిపి డీఏ అందజేత
- ప్రకటించిన ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్‌డీ సజ్జనార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కానుకగా ఆర్టీసీ కార్మికులకు టీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం తీపి కబురు చెప్పింది. జూలై 2022లో ఇవ్వాల్సిన 4.9 శాతం డీఏను ఇస్తున్నట్టు ప్రకటించింది. జూన్ నెల వేతనంతో కలిపి డీఏను చెల్లిస్తామని తెలిపింది. ఈ మేరకు గురువారం టీఎస్‌ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్‌డీ వీసీ సజ్జనార్ ఒక ప్రకటన విడుదల చేశారు. 'తెలంగాణ ఉద్యమంలో టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులు క్రియాశీల పాత్ర పోషించారు. 2011లో దాదాపు 29 రోజుల పాటు సకల జనుల సమ్మెలో పాల్గొని ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్స వాల కానుకగా పెండింగ్‌లో ఉన్న ఏడో డీఏను ఉద్యోగులకు మంజూరు చేయాలని ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. క్లిష్ట పరిస్థితుల్లోనూ ఇప్పటి వరకూ ఏడు డీఏలను సంస్థ మంజూరు చేసింది. మిగిలిన ఒక్క డీఏను కూడా త్వరలోనే ఉద్యోగులకు ప్రకటిస్తుంది' అని వారు తెలిపారు.

నేటి నుంచి మూడు వారాలపాటు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు..

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఆవిర్భావానికి తొమ్మిదేండ్లు పూర్తయి.. పదో వసంతంలోకి అడుగు పెడుతున్న వేళ... దశాబ్ది ఉత్సవాలకు రాష్ట్రం సిద్ధమైంది. శుక్రవారం నుంచి మూడు వారాల(ఈనెల 22 వరకు)పాటు నిర్వహించబోయే ఈ ఉత్సవాలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని గన్‌పార్కు వద్దగల అమరవీరుల స్థూపానికి సీఎం కేసీఆర్ ఉదయం 8 గంటలకు నివాళులర్పిస్తారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించటం ద్వారా ఆయన దశాబ్ది ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగిస్తారు. నూతన సచివాలయ ప్రారంభం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అక్కడ నిర్వహించబోయే మొట్టమొదటి అధికారిక కార్యక్రమం ఇదే. సంబంధిత ఏర్పాట్లను సీఎస్ శాంతికుమారి, సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ అశోక్‌రెడ్డి గురువారం సాయంత్రం పరిశీలించారు. జిల్లాల్లోనూ ఇదే తరహాలో నిర్వహించే వేడుకల్లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారు.

ఎంపీ బ్రిజ్‌భూషణ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

- ఎస్‌కేఎం నేతల డిమాండ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) డిమాండ్ చేసింది. సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం హైదరాబాద్ సుందరయ్య పార్క్ వద్ద 'కేంద్రప్రభుత్వ' దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌కేఎం రాష్ట్ర నాయకులు పశ్య పద్మ మూడ్ శోభన్, జక్కుల వెంకటయ్య, సిహెచ్ రామచందర్ మాట్లాడుతూ అంతర్జాతీయంగా పతకాలు సాధించి దేశానికి గౌరవాన్ని, ప్రతిష్టను తెచ్చిపెడుతున్న ఒలింపిక్ పతక విజేతలతోసహా మన అగ్రశ్రేణి క్రీడాకారులకు న్యాయం చేయాలని కోరారు. శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న మల్లయోధులను రోడ్లపై ఈడ్చుకుంటూ



తీసుకెళ్లారనని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఒకవైపు 'బేటీ బచావో బేటీ పడావో' అంటూ సంబరాలు చేసుకుంటూనే, మరోవైపు ఈ దారుణమైన నేరంలో నిందితుడైన బీజేపీ ఎంపీని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఎల్ పద్మ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.హన్మేశ్, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్, పీవోడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు డి. స్వరూప, నాయకులు కిరణ్, లింగం గౌడ్, రవీందర్, రవి కుమార్, వరలక్ష్మి, దేవమని, పుష్ప, నాగమ్మ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

టెన్త్ పుస్తకం నుంచి ప్రజాస్వామ్యం మాయం

న్యూఢిల్లీ : పాఠ్యపుస్తకాల నుండి తొలగింపుల ప్రక్రియను ఎన్సీఈఆర్టీ కొనసాగిస్తోంది. తాజాగా పదో తరగతి పుస్తకాల నుండి ప్రజాస్వామ్యం, ఆవర్తన పట్టిక, ఇంధన వనరులు అనే చాప్టర్లను తొలగించింది. విద్యార్థులపై భారం తగ్గించేందుకు ప్రారంభించిన హేతుబద్ధ చర్యలలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నామంటూ మరోసారి అరిగిపోయిన రికార్డును వినిపించింది. పదో తరగతి పాఠ్యపుస్తకాల నుంచి ఈ సంవత్సరం ప్రారంభంలోనే పరిణామ సిద్ధాంతాన్ని తొలగించిన విషయం తెలిసిందే. దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తూ 1800 మంది శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు బహిరంగ లేఖ రాశారు. ఎన్సీఈఆర్టీ తాజాగా విడుదల చేసిన పాఠ్యపుస్తకాల నుండి కూడా మరికొన్ని చాప్టర్లు అదృశ్యమయ్యాయి. ఇందులో ఆవర్తన పట్టిక కూడా ఉంది. పర్యావరణం, ఇంధన వనరులు వంటి చాప్టర్లు కూడా తొలగింపుల జాబితాలో ఉన్నాయి. తాజా రివిజన్ అనంతరం ప్రజాస్వామ్యం-రాజకీయ పార్టీలకు సవాళ్లు అనే చాప్టర్లను పూర్తిగా తొలగించారు. కరోనా నేపథ్యంలో విద్యార్థులపై భారం తగ్గించడం అనివార్యమైందని ఎన్సీఈఆర్టీ వివరణ ఇచ్చింది. పైగా ఈ చాప్టర్లు కష్టంగా ఉన్నాయని, ప్రస్తుత పరిస్థితులలో వాటి అవసరం లేదని సాకులు చెప్పింది. అయితే 11, 12 తరగతులలో ఈ పాఠ్యాంశాలను అభ్యసిస్తామని విద్యార్థులు ఆప్షన్ ఇస్తే 10వ తరగతిలో వాటిని నేర్చుకోవచ్చునని తెలిపింది. పదో తరగతిలో గత సంవత్సరం సైన్స్‌ను తప్పనిసరి సబ్జెక్టుగా నిర్ణయించారు. యూనివర్సిటీ చదువుకు ముందు రెండు సంవత్సరాల పాటు రసాయన శాస్త్రాన్ని చదివేందుకు ఆప్షన్ ఇచ్చే విద్యార్థులు మాత్రం ఆవర్తన పట్టిక గురించి తెలుసుకుంటారు.

ఆశ చూపించారు... అవమానించారు

- అందుకే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరా
- నేడు కాంగ్రెస్ అధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం
- విలేకర్లతో డాక్టర్ మట్టా దయానంద్‌విజయకుమార్



నవతెలంగాణ-సత్తుపల్లి

వైఎస్సార్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన తమకు అడుగడుగునా అవమానాలే జరిగాయని, ఆశ చూపించడం, వాడుకోవడం తప్ప బీఆర్ఎస్‌తో మాకు ఒరిగిందేమీ లేదని అందుకే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరానని సత్తుపల్లికి చెందిన డాక్టర్ మట్టా దయానంద్‌విజయకుమార్ స్పష్టం చేశారు. గురువారం వెంకటేశ్వర టాకీస్ రోడ్డులోని క్యాంపు కార్యాలయంలో దయానంద్ విలేకర్లతో మాట్లాడారు. ఆది నుంచి తమ కుటుంబం కాంగ్రెస్సేనని, మా అమ్మగారైన డాక్టర్ మట్టా ఆరోగ్యం కాంగ్రెస్ నాయకురాలిగా సేవలందించారని, ఎంపీపీగా పనిచేశారని దయానంద్ అన్నారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు బీఆర్ఎస్‌లో చేరిన వారినందరిని కేసీఆర్ ప్రభుత్వం రాజకీయ లబ్ధికోసం వాడుకొని వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పొంగులేటికి సిట్టింగ్ ఎంపీ స్థానం బదులుగా రాజ్యసభ సీటును ఆఫర్ చేశారని, తనకు 2018లో ఎమ్మెల్సీ ఇస్తామని, ఆ తరువాత కార్పొరేషన్ ఛైర్మెన్ పదవంటూ ఆశజూపి మోసం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ ఎదుగుదలకు తాము ఎంతగానో కృషిచేసి ఆర్థికంగా చాలా కోల్పోవడం జరిగిందన్నారు. అవమానాలు మాత్రమే తమకు బీఆర్ఎస్ దక్కాయని దయానంద్ అన్నారు. నామినేషన్‌కు ముందు పార్టీలో చేరిన నామ నాగేశ్వరరావుకు ఎంపీ సీటిచ్చి పొంగులేటిని అవమానపర్చారన్నారు. వీటన్నింటిని భరించలేక ధిక్కార స్వరం వినిపించిందుకు పొంగులేటిని బీఆర్ఎస్‌ను సస్పెండ్ చేశారన్నారు. తనకు కూడా పార్టీలో సముచితస్థానం కల్పించక పోవడంతో కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లక తప్పలేదని దయానంద్ తెలిపారు. సొంతగూటికి చేరడం తనకెంతో ఆనందంగా ఉందని దయానంద్ అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సత్తుపల్లిలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు డాక్టర్ దయానంద్ తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణను ఇచ్చిన సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిసేకం చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలో భారీ మోటారుసైకిలు ర్యాలీని సైతం నిర్వహిస్తామన్నారు. అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు, పార్టీ సానుభూతి పరులు భారీగా తరలి రావాలని డాక్టర్ కోరారు. ఈ సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, బీసీసంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, నరుకుళ్ల సత్యం, సుబ్బారెడ్డి, బత్తుల భరత్‌కుమార్, కమల్‌పాషా, కుక్కల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రామాలయంలో గాలిగోపురం ప్రతిష్ఠ

- హాజరైన ఎంపీ ఎంపీ రవిచంద్ర దంపతులు



నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మం ఎస్ఎస్సీ కాలనీలోని సీతారామాంజనేయ ఆలయ మహారాజ గాలిగోపురం ప్రతిష్ఠాపన మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులకు వేద పండితులు పూర్ణకుంభం, మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. గాలి గోపురంతో పాటు ప్రతిష్ఠాపన జరిగిన లక్ష్మీదేవి, అండాలు, గోదాదేవి జయవిజయ అమ్మవార్లకు, శ్రీసీతారామచంద్ర, ఆంజనేయ స్వాములకు రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు గోత్రనామంతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేదపండితులు వారికి ఆశీర్వచనాలు పలికి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. గాలిగోపురం ప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా ఆలయ పరిసరాలు రామనామస్మరణతో మారుమ్రోగాయి. సుమారు మూడు గంటల పాటు కొనసాగిన ఈ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రద్ధాసక్తులతో పూజలు చేశారు. రాజగోపురం ప్రతిష్ఠ అనంతరం ఆలయ మెట్ల మార్గం నుంచి అతిథులు, భక్తులు రాజ ప్రవేశం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పోరేటర్లు పగడాల శ్రీవిద్య, శీలంశెట్టి వీరభద్రం, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, శ్రీరామ భక్తమండలి ఛైర్మన్ మోత్కూరు మురళీధర్ రావు, ఆలయ పూజారి వెంకటరమణాచార్యులు, నగర ప్రముఖులు పారా నాగేశ్వరరావు, ఆకుల గాంధీ, శెట్టి రంగారావు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ- మధిర

మధిర పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ నందుగల అభయ సాయిబాబా మందిరం నందు ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం అన్నదాన కార్యక్రమన్ని దేవాలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

భూషణ్ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ- తల్లాడ

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌ను మరచి చేయాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపుమేరకు తల్లాడ కేంద్రంలోని బాటిలింగ్ యూనిట్ వద్ద సింగ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజా పందా జిల్లా కార్యవర్గ సభ్యులు, షేక్ లాల్మియా, సిపిఎం మండల కార్యదర్శి ఐనాల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ ఢిల్లీలో మహిళా రెజ్లర్ల పై కేంద్ర పోలీసు వాళ్ళ గల నిర్బంధాన్ని దమన కాండను తీవ్రంగా ఖండించారు. క్రీడాకారులపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీని తక్షణమే అరెస్ట్ చేయాలని, బాధ్యతల నుండి తొలగించి చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షులుగా కొనసాగుతున్న బ్రిజ్ భూషణ్‌పై గతంలోనే అనగా కేసులు ఫిర్యాదులు ఉన్నాయన్నారు. క్రీడాకారులపై బహిరంగంగానే వివాదాస్పదంగా ప్రవర్తించిన ఘటనలు ఉన్నాయన్నారు రెస్లింగ్ మహిళా క్రీడాకారులపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని క్రీడాకారులను శారీరకంగా హింసించాడని బెదిరింపులకు పాల్పడ్డాడని భూషణ్ను శిక్షించాలని భారత రెజ్లింగ్ క్రీడాకారులు ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా ప్రజాస్వామ్యతంగా ఉద్యమిస్తున్నారన్నారు కానీ కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా భారత ప్రధాని మోడీ క్రీడా శాఖ మంత్రులు కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం తల్లాడ మండల కార్యవర్గ సభ్యులు నల్లమోతు మోహన్‌రావు, ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాసరావు, కార్మికులు జి.కృష్ణ, జి.వెంకటేష్, సిహెచ్ సత్యనారాయణ, రామారావు, రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు వైద్య శిబిరం ప్రారంభం

నవ తెలంగాణ- మధిర

మధిర మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి ఏడో వార్డులో గురువారం కంటి వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ విద్యాలత వెంకటరెడ్డి, ఆరో వార్డు కౌన్సిలర్ వరలక్ష్మి ఓంకార్, మరియు ఏడో వార్డు కౌన్సిలర్ మేడికొండ కళ్యాణి కిరణ్ పాల్గొన్నారు. ఈ శిబిరం డాక్టర్ పథ్వి ఆధ్వర్యంలో పిహెచ్‌సి తరుపున కంటి వెలుగు డాక్టర్ రాగ సుధ గోవింద్, లంకా కొండయ్య, డి లీలా, సునీలా హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరావు , కంటి వెలుగు సిబ్బంది అప్టో మెట్రిస్ట్ తిరుమలరావు డిఈఓ వేణు మరియు ఆశ మెప్మా అంగన్వాడీ సిబ్బంది, తొగరు ఓంకార్, బిఆర్ఎస్ పట్టణ ఆర్గనైజింగ్ కార్యదర్శి మేడికొండ కిరణ్, 7వ వార్డు అధ్యక్షులు మోదుగు రాజ, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దేశాన్ని అంబానీ, అదానీలకు కట్టబెడుతున్న మోడీ

పీసీసీ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్

నవతెలంగాణ - వేంసూరు

భారతదేశాన్ని ప్రధాని నరేంద్ర మోడీ అదానీ, అంబానీ సంస్థలకు తాకట్టు పెడుతున్న ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిసిసి ఉపాధ్యక్షులు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. 53వ రోజు జూడో యాత్ర గురువారం మండల పరిధిలోని భీమవరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి రాహుల్‌గాంధీ సందేశాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన చార్జిషీట్లను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, స్టేట్ ఎస్సీ సెల్ కన్వీనర్ కొండూరు కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, బోళ్ల నరసింహారావు, మందలపు శ్రీనివాసరావు, కోట సత్యనారాయణ, కవిశెట్టి వేణు, మద్దం సత్యనారాయణ, సర్పంచ్ ప్రేమాలత, బుచ్చాలు లక్ష్మారెడ్డి, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

కేసీఆర్ నాయకత్వంలో దేశానికి రాష్ట్రం ఆదర్శం

తెలంగాణ రాష్ట్ర 10వ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

: రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ



నవతెలంగాణ-ఖమ్మంప్రాంతీయప్రతినిధి

పోరాటాలు, త్యాగాలు, బలిదానాలతో పార్లమెంటరీ ప్రజాస్వామిక పద్ధతిలో పోరాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నాం. తొమ్మిదేళ్ల కాలంలోనే ధృఢమైన పునాదులతో సుస్థిరతను చేకూర్చుకున్నందుకు సంతోషంగా ఉంది. తెలంగాణ ప్రభుత్వం నాటి ఉద్యమ నినాదాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరు, తాగునీరు, విద్యుత్తు, విద్య, వైద్యం, రోడ్లు, తదితర మౌలిక వసతులను మెరుగు పరుచుకుంటున్నాం. 29వ రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికి ఆదర్శంగా ఉంది. సమైక్య రాష్ట్రంలో విస్మరించిన రంగాలను ముఖ్యమంత్రి కేసీఆర్ చక్కదిద్దుకుంటూ వస్తున్నారు. తెలంగాణ సమాజం తొంభైశాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలతో నిండివున్న నేపథ్యంలో వారి అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుంది.

తెలంగాణ దశోత్సవం

- నేటి నుంచి 22 వరకు రాష్ట్ర అవతరణోత్సవాలు
- ఐడీవోసీలో ఉ॥ 9 గం॥ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌చే జెండావిష్కరణ
- 21 రోజులు సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై విస్తృత ప్రచారం
- ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా ఘనంగా ఏర్పాట్లు

ఒక్కరా...ఇద్దరా..? తెలంగాణ వీరులు...'ప్రత్యేక' పోరులో నేలరాలిన తారలు...సకల జనుల సమ్మె, మిలియన్ మార్చ్, వంటావార్పు, ఏళ్లతరబడి పోరాటాలు...ఎన్నెన్నో త్యాగాలతో ప్రత్యేక రాష్ట్ర స్వప్నం సాకారమైంది. జయజయహే తెలంగాణ జననీ జయకేతనాన్ని ఎగురవేస్తూ రాష్ట్ర అవతరణోత్సవాన్ని పదోసారి జరుపుకునే తరుణం రానే వచ్చింది. తెలంగాణ దశోత్సవంలో భాగంగా ప్రభుత్వం పదేళ్ల సంక్షేమం...అభివృద్ధిని ఆవిష్కరించేందుకు 21 రోజుల పండుగను శుక్రవారం నుంచి షురూ చేస్తోంది...





నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను శుక్రవారం నుంచి 22వ తేదీ వరకు ఘనంగా నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం కోరింది. దీనిలో భాగంగా ఈ పదేళ్లలో రాష్ట్రం సాధించిన పురోగతిని ఆవిష్కరించేందుకు ప్రభుత్వ యంత్రాంగాన్ని సన్నద్ధం చేసింది. మొత్తం 21 రోజుల పాటు సాగే దశోత్సవంలో ఒక్కో రోజు ఒక్కో అభివృద్ధి, సంక్షేమపథకాల ప్రగతిని ప్రజల ముందుంచనుంది. అవేంటో...ఎలా ఆ వేడుక నిర్వహిస్తారో చూద్దాం...

తొలిరోజు ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఖమ్మంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం పెవిలియన్‌గ్రౌండ్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపం వద్ద నివాళి అర్పిస్తారు. అనంతరం 9 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జెండా ఆవిష్కరించి ఉత్సవాలకు తెరదీస్తారు. దశాబ్ది ఉత్సవ సందేశం ఇస్తారు. 3న తెలంగాణ రైతు దినోత్సవంలో భాగంగా జిల్లాలో ప్రతి ఐదువేల ఎకరాలకు ఓ క్లస్టర్ చొప్పున ఏర్పాటు చేసిన 150 వరకు రైతు వేదికల్లో వ్యవసాయశాఖ సాధించిన పురోగతిపై కార్యక్రమాలు ఉంటాయి. వ్యవసాయానికి ఉచిత, నిరంతరాయ కరెంట్, ఏటా జిల్లా రైతులకు అందే రూ.500 కోట్ల పంటపెట్టుబడి సహాయం, రైతుబీమా తదితర పథకాల విశిష్టతను వివరించడంతో పాటు రైతులకు రుచికరమైన శాఖహార, మాంసాహార వంటలతో భోజనాలు పెడతారు. 4వ తేదీన సురక్షా దినోత్సవంలో భాగంగా శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసుశాఖ కృషిని ఆవిష్కరిస్తారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను వివరిస్తారు. 5న తెలంగాణ విద్యుత్ విజయోత్సవం, సింగరేణి సంబురాలు నిర్వహిస్తారు. విద్యుత్ రంగంలో సాధించిన గుణాత్మక మార్పులను వివరిస్తారు. రాయితీ విద్యుత్, నిరంతరాయంగా కరెంట్, గిరిజన ప్రాంతంలో త్రీఫేస్ కరెంట్, సమైక్య, ప్రత్యేక రాష్ట్రంలో విద్యుత్ సరఫరా తీరును సభల్లో వివరిస్తారు. ఖమ్మం మామిళ్లగూడెంలోని ఎస్ఈ కార్యాలయంలో సభ నిర్వహిస్తారు. 6న తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో భాగంగా ఇల్లెందు క్రాస్‌రోడ్డులోని ఐటీ హబ్‌లో సభ నిర్వహించి ప్రగతిని వివరిస్తారు. 500కు పైగా సిట్టర్లతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలను ఖమ్మం చెంతకు తెచ్చిన తీరును వెల్లడిస్తారు. గ్రానైట్, ఇతరత్ర పారిశ్రామిక రంగాలకు ఇస్తున్న రాయితీలు, వెసులుబాట్లను ఆవిష్కరిస్తారు. 7న సాగునీటి దినోత్సవంలో భాగంగా భక్తరామదాసు, సీతారామ ప్రాజెక్టులతో జిల్లా సస్యశ్యామలం అవుతున్న తీరును వివరిస్తారు. 8న చెరువుల పండుగలో ఊరూరా చెరువు కట్టలపై విజయోత్సవ సభలు, మత్స్యకారుల వలల ఊరేగింపు నిర్వహిస్తారు. జిల్లాలో 1400 చెరువు కట్టలపై విందు భోజనాలు ఏర్పాటు చేస్తారు. 9న తెలంగాణ సంక్షేమ సంబురాల్లో రెండో విడత గొర్రెలు పంపిణీ చేస్తారు. ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, దళితబంధులో భాగంగా నియోజకవర్గాలతో పాటు పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన మధిరలోని చింతకాని మండలంలో దళితులు సాధించిన పురోగతిని ఆవిష్కరిస్తారు. 10న తెలంగాణ సుపరిపాలన దినోత్సవంలో భాగంగా నూతన పంచాయతీలు, పంచాయతీ భవనాలు, కొత్త మండలాలు, మండల పరిషత్ భవనాలు మొదలు నూతనంగా ప్రారంభించిన కలెక్టరేట్‌తో సుపరిపాలన ఏరకంగా సాగుతుందో వివరిస్తారు.

- 'ప్రత్యేక' సాహిత్యం...పచ్చదనం...
అమరులకు నివాళితో ముగింపు...

ఇక 11వ తేదీ నుంచి సమైక్యరాష్ట్రంలో చిన్నచూపునకు గురైన తెలంగాణ సాహిత్యంపై సభలు, సమ్మేళనాలుంటాయి. ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంతో పాటు నియోజకవర్గాల వారీగా వీటిని నిర్వహిస్తారు. 12న తెలంగాణ రన్‌లో భాగంగా జిల్లాకేంద్రంలోని సర్దార్‌పటేల్ స్టేడియం నుంచి లకారం ట్యాంక్‌బండ్ వరకు ఉద్యోగులు, యువతీయువకులతో 2కే రన్ ఉంటుంది. 13న మహిళా సంక్షేమ దినోత్సవంలో భాగంగా మేయర్ పునుకొల్లు నీరజ, ఉత్తమ సేవలందిస్తున్న మహిళా ఉద్యోగులను సన్మానిస్తారు. 14న వైద్యారోగ్య దినోత్సవంలో కంటివెలుగు, నూతన మెడికల్ కళాశాల, కేసీఆర్ కిట్, బస్తీ దవాఖానాలు, ఆస్పత్రుల ఆధునీకీకరణ, వసతుల మెరుగు తదితరాలపై వివరిస్తారు. 15న పల్లెప్రగతి దినోత్సవంలో భాగంగా ఉత్తమ గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీపీలను సన్మానిస్తారు. గ్రామసభలు నిర్వహిస్తారు. నూతన గ్రామపంచాయతీ కార్యాలయాలకు శంకుస్థాపన చేస్తారు. 16న తెలంగాణ పట్టణ ప్రగతిలో కొత్త, పాత మున్సిపాల్టీలు, ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయాల్లో పారిశుధ్య కార్మికులు, వాహనాలతో ర్యాలీలు నిర్వహిస్తారు. సఫాయన్నా సలామన్నా పేరుతో సన్మానాలు చేస్తారు. 17న గిరిజనోత్సవంలో భాగంగా పంచాయతీలుగా ఏర్పడిన తండాల్లో సభలు నిర్వహిస్తారు. 18న మంచినీళ్ల పండుగలో భాగంగా మిషన్ భగీరథతో గ్రామల్లో నీటి వెతలు తీరిన విధానాన్ని వెల్లడిస్తారు. 19న తెలంగాణ హరితోత్సవంలో భాగంగా హరితహారం ద్వారా అడవులు విస్తరించిన తీరును ఆవిష్కరిస్తారు. నగరపాలక సంస్థ పరిధిలో 50వేల మొక్కలు నాటాలని, అలాగే ప్రతి నియోజకవర్గంలో కనీసం 5వేల మొక్కలకు తగ్గకుండా నాటేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 20న తెలంగాణ విద్యాదినోత్సవంలో భాగంగా రాష్ట్రస్థాయిలో మనఊరు-మనబడి, మన బస్తీ-మనబడిలో నెంబర్ 1 స్థానంలో జిల్లా నిలిచిన దృష్ట్యా, అలాగే పదోతరగతి, ఇంటర్మీడియెట్, గురుకుల పాఠశాలలు, కళాశాలల ద్వారా విద్యాప్రమాణాల మెరుగుదల, పాఠశాల విద్యార్థులకు సన్నబియ్యం భోజనం తదితరాలపై సభలు నిర్వహిస్తారు. గ్రంథాలయాలు, డిజిటల్ క్లాస్‌రూంలతో పాటు నూతన తరగతి గదులను ప్రారంభిస్తారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తారు. 21న ఆధ్యాత్మిక దినోత్సవంలో భాగంగా ధూప దీప నైవేద్యాలతో మెరుగుపడిన బ్రాహ్మణులు, ఆలయాల స్థితిగతులు, ముస్లిం, క్రిస్టియన్ మతగురువులకు అందుతున్న సౌకర్యాలను ప్రస్తావిస్తూ ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేస్తారు. 22న స్కూల్స్, కార్యాలయాల్లో అమరులకు నివాళి అర్పించడంతో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ముగుస్తాయి.

వెంకన్న ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రా శ్రీకాంత్



నవతెలంగాణ - ఖమ్మంకార్పొరేషన్

నిబద్ధత కమ్యూనిస్టు ఆదర్శమూర్తి పిల్లుట్ల వెంకన్న ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థానిక త్రీ టౌన్ ప్రాంతంలోని బుడిగం కృష్ణమూర్తి భవనంలో పార్టీ త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాస్‌రావు అధ్యక్షతన జరిగిన పిల్లుట్ల వెంకన్న 27వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ.. పిల్లుట్ల వెంకన్న మంచి కమ్యూనిస్టు అని, పార్టీ పట్ల ఎంతో నిబద్ధత ఉండే వారిని పార్టీ శాఖలు నడిపే దాంట్లో పిల్లుట్ల వెంకన్న కృషి మరువలేనిదని అన్నారు. అదే విధంగా పిల్లుట్ల వెంకన్న పార్టీ సమావేశంలో ప్రజా సమస్యల మీద నాయకత్వం ఏ మేరకు కృషి చేస్తుందని, నిరంతరం పరిశీలించేవాడని ప్రతి కార్యకర్తలను నాయకులను చాలా ఆప్యాయంగా అనురాగంగా గౌరవించేవాడని, విద్యార్థి యువజన సంఘాల నుంచి వచ్చే యువతకు మంచి పార్టీ సిద్ధాంతాలు నేర్పేవాడని, దీని ద్వారా వారిని మంచి నాయకులుగా తయారు చేసే దాంట్లో పిల్లుట్ల వెంకన్న కృషి మరవలేనిదని ఆయన అన్నారు. పిల్లుట్ల వెంకన్న పార్టీ క్రమశిక్షణ నిబద్ధతను ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, పార్టీ త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బండారు యాకయ్య, త్రీ టౌన్ కార్యదర్శులకు సభ్యులు వెల్లంపల్లి వెంకట్రావు, ఎస్‌కే సైదులు, పత్తిపాక నాగ సులోచన, శీలం వీరబాబు, ఎస్‌కే ఇమామ్, టౌన్ నాయకులు ఎస్‌కే బాబు, రంగు హనుమంత చారి, సారంగి పాపారావు, సభ్యులు జీ పున్నయ్య, నల్ల మాస వీరస్వామి, నూకల నాగేశ్వరరావు, ఆవుల శ్రీను, ఎర్ర రంజిత్, మద్ది శ్రీను పాల్గొన్నారు.

ఆదివాసీల ఆపద్భాంధవు ఎస్సై పుష్పాల రామారావు

సేవా కార్యక్రమాలతో పేదలకు చేయూత.
మానవత్వం చాటుతూ.. ప్రజాభిమానం చూరగొంటూ..



నవతెలంగాణ-కారేపల్లి

పోలీస్ అంటే వృత్తిధర్మంగా శాంతి భద్రతలను కాపాడటంతోనే సరిపోదని.. ప్రజా సేవతో ప్రజలతో మమేకమైతేనే, వృత్తి ధర్మం సార్ధకం అయినట్లు భావించే నిజమైన సేవాకుడు కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు. తాను పని చేసిన ఏ ప్రాంతంలోనైనా పేదలకు తోడుగా బాధలలో అండగా నిలుస్తూ తనదైనా సమాజ సేవకు శ్రీకారం చుడుతున్నారు. కారేపల్లి మండలంలో ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి నిరంతరం మారుమూల గ్రామాల్లో నిర్భాగులు, ఆచేతనులను చేరదీసి వారికి తనవంతు సాయం అందిస్తూ వారి మనస్సులను గెలుచుకుంటున్నారు. చలి కాలంలో ఏజన్సీ గ్రామాల్లో వృద్ధులు పడుతున్న బాధలను కళ్లారా చూచిన ఎస్సై పుష్పాల రామారావు చల్లించి పోయారు. వెంటనే చేతన స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులతో మాట్లాడి మల్లన్నగూడెం, గుట్టకిందిగుంపు, జైత్రాతండా గ్రామాల్లో వృద్ధులు, పేదలకు రగ్గులు అందజేసి ఔదార్యాని చాటుకున్నారు. చీమలపాడు, ఉసిరికాయపల్లి, మేకలతండా గ్రామాల్లో దివ్యాంగులకు ట్రైసైకిళ్ల ఇప్పించటం, ఎన్ఆర్ఐ, చేతన పౌండేషన్లు, రోటరీ క్లబ్ సహకారంతో జైపూర్ కృత్రిమ కాళ్ల ఏర్పాటు చేయించారు. గిరిజన విద్యార్థులకు చదువులలో సహాయ పడటానికి కస్తూరి పౌండేషన్ వారుతో సంప్రదించి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదోతరగతి విద్యార్థులందరికి స్టడీ మెటీరియల్‌ను అందించి పదో తరగతి ఉత్తీర్ణత సాధనలో తన వంతు కృషి చేశారు.

నిత్యం మానవత్వం చాటుతూ...

ఎస్సైగా అధికార దర్పం అయనలో కనిపించదు. పుష్పాల రామారావు అంటే మానవత్వం మూర్తిభవించిన వ్యక్తిగా, నిత్యం సమస్యల పరిష్కారశీలుడుగా కనిపిస్తారు. పేదలు, వృద్ధులు, దివ్యాంగులు బాధలుతన దృష్టికి వచ్చిన తక్షణమే సేవా నిమగ్నమవుతారు. పేరుపల్లికి ఏనుగు నవ్య చంటి పిల్లకు జన్మనించి నెల రోజులకు అనారోగ్యంతో మృతి చెందింది. చంటి పిల్ల ఏనుగు వేదశ్రీ(6నెలలు) తల్లి చనిపోవటంతో నాయనమ్మ గౌరమ్మ చంటి పిల్లను సాకటానికి అనేక ఇబ్బందులు పడుతుంది. పేద ఆదివాసీ కుటుంబం, చండి పిల్లను సాకటం వారికి భారంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు చంటి పిల్లకు రూ.5వేల తో నెలకు అవసరమైన పాలపోడి డబ్బాలు, ఇతర సామానులను అందజేసి మానవత్వం చాటుకున్నారు. నాగర్‌కర్నూలు, అసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల ఆదివాసీ కొలాంగుడేలు, నల్లమల్ల చెంచు పెంటలు లకు చెందిన గిరిజన తెగ పేద విద్యార్థులు 11 మంది ఖమ్మం మహమ్మదియా కాలేజిలో బీఫార్మసీని అద్దె ఇంట్లో ఉంటూ కళాశాలకు వెళ్లుతున్నారు. ఇంటి నుంచి తెచ్చుకున్న నిత్యావసర వస్తువులు ఖాళీకావటంతో రెండు రోజులుగా పస్తులుంటూ అవస్థలు పడుతున్నా విషయాన్ని తెలుసుకున్న ఎస్సై పుష్పాల రామారావు ఖమ్మం వెళ్ళి విద్యార్థులను చేరదీసి వారికి క్వింటా బియ్యం, 10 కేజీల మంచినూనె, 10 కేజీల కందిపప్పు, ఉల్లిపాయాలు ఇతర వస్తువులను అందజేసి తన ఔదార్యం చాటుకున్నారు.

ఆదివాసీ గూడేల్లో వెలుగు నింపిన ఎస్సై

కామేపల్లి, సింగరేణి సరిహద్దు లోని అటవీ ప్రాంతంలోని ఊటవాగు వద్ద ఆదివాసీలు గుడెసెలు వేసుకోని 14 ఏండ్లుగా ఉంటూ కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆ అదివాసి గూడెంలో విద్యుత్ లేక చీకటిలోనే వారు బ్రతుకీడుస్తున్నారు. పాములు, విషపురుగు కరిచి ఆసుపత్రిపాలు కావటం, చనిపోవటం కూడా జరిగింది. చీకటిలో మగ్గుతున్న ఆదివాసీ గూడెల విషయం తెలుసుకున్న ఎస్సై పుష్పాల రామారావు సింగరేణి కాలరీస్ అధికారులతో మాట్లాడి ఆదివాసీ గూడెంలో సోలార్ లైట్లను ఏర్పాటు చేసి వెలుగు నింపారు. దీంతో ఆదివాసీల మొహంలో అనందం వెలివిరుస్తుంది.

ఏజన్సీలో పుట్టి పెరిగినా :
ఎస్సై పుష్పాల రామారావు

ఏజన్సీ ఏరియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముల్కలపల్లి గ్రామంలో పుట్టి, పెరిగిన బిడ్డను, నా చదువు, సర్వీసు కూడా ఎక్కువ ఏజన్సీ ప్రాంతంలోనే సాగింది. 2005 సర్వీస్‌లో ప్రవేశించిన నాకు అక్కడి గిరిజనుల స్థితి గతులపై పూర్తిగా అవగాహన ఉంది. వారి చైతన్యం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టినాము, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ఇప్పుడిప్పుడే ఆదివాసీ గిరిజనులలో కొంత మార్పు వస్తున్నా మరింత మార్పు రావాలి. వారు పోటీ ప్రపంచంలో తట్టుకోని నిలబడాలనదే నా తపన.

రేపు ఖమ్మంలో మెడికల్ క్యాంపు

నవతెలంగాణ- ఖమ్మం

బివికె, సీపీఎం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 3న మొదటి శనివారం మంచికంటిహాల్‌లో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్, వై.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రతి నెలా మెడికల్ క్యాంపు జరుగుతుందని, బిపి, షుగర్ తదితర అనారోగ్య సమస్యలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ జరుగుతుందని తెలిపారు. నగరంలోని ప్రముఖ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు అని తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటలకు వరుకు మెడికల్ క్యాంపు జరుగుతుందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పేదలకు 120 గజాల స్థలం ఇవ్వాలని తహశీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

మండలంలో తిరుమలాయపాలెం, ఇస్లావత్ తండా, హస్నాబాద్, కొక్కిరేణి గ్రామాలలో గవర్నమెంట్ ఇచ్చే ప్లాట్లు 75 గజాలు కాకుండా 120 గజాలు ప్లాట్లు ఆరులైన అందరికీ ఇవ్వాలని ఎమ్మార్వోకి సీపీఐ(ఎం)బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బొజ్జ ముత్తయ్య, కొమ్ము వెంకన్న, కొమ్మ రాఘవులు, నేలమరి బాబు, నేలమరి ఉప్పలయ్య, నాగాటి సురేష్, ఎల్లయ్య, ఉపేందర్, చీమ బిక్షం, బుర్ర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీక్యాతండా పల్లె దావాఖానాకు కాయకల్ప అవార్డు

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండలం భీక్యాతండా(కారేపల్లి-2) పల్లె దావాఖానా కాయకల్ప అవార్డుకు ఎంపికైంది. పల్లె దావాఖానాలో రోగులకు ఉత్తమ సేవలు అందించినందుకు, దావాఖానా, దాని పరిసరాలలో పరిశుభ్ర వాతావరణం కల్పించటం, పచ్చదనానికి ప్రాధాన్యత, వ్యర్థాల సేకరణ వంటి 10 విభాగాల్లో పరిశీలన చేసిన అధికారులు అవార్డుకు ఎంపిక చేశారు. బీక్యాతండా పల్లె దావాఖానా లో వైద్యులు డాక్టర్ హిమబిందు, ఏఎన్ఎం ఉండం రాధ, విజయలక్ష్మి చేసిన కృషికి కేంద్రప్రభుత్వ అందించే కాయకల్ప అవార్డుకు ఎంపికైంది. ఆ అవార్డు ద్వారా పల్లె దావాఖానాకు రూ.1లక్ష రివార్డు అందనుంది. ఈ రివార్డు పైకం ద్వారా పల్లె దావాఖానా అభివృద్ధికి వినియోగించటం జరుగుతుంది. బీక్యాతండా పల్లె దావాఖానాకు అవార్డు రావటం పట్ల మండలవైద్యాధికారి డాక్టర్ బీ.సురేష్ అభినందించారు.



రాష్ట్ర సంపాదన కొల్లగొడుతున్న కేసీఆర్

జమ్మూ కాశ్మీర్ మాజీ ఉప ముఖ్యమంత్రి నిర్మల్ సింగ్

నవతెలంగాణ - బోనకల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల సంపాదన కొల్లగొట్టి దాచుకుంటున్నాడని జమ్మూ కాశ్మీర్ మాజీ ఉప ముఖ్యమంత్రి నిర్మల్ సింగ్ విమర్శించారు. మండల పరిధిలోని రావినూతల గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాల సుపరిపాలన పురస్కరించుకొని నిర్వహిస్తున్న మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రావినూతల గ్రామంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని పైనంపల్లి అతి మారుమూల ప్రాంతాలకు ప్రధాని నరేంద్ర మోడీ జాతీయ రహదారులను విస్తరించడం గర్వకారణమని అన్నారు. కెసిఆర్ పరిపాలనలో విద్యార్థులు, యువకులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మండల అధ్యక్షుడు వీరపనేని అప్పారావు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పాదయాత్ర ముగింపు సభను జయప్రదం చేయాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు

నవతెలంగాణ-ముదిగొండ

సీఎల్పీ నేత మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ పాదయాత్ర(హాత్ సే హాత్) సందర్భంగా ఖమ్మంలో జరిగే ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు అన్నారు. మండల పరిధిలో వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపూడి బుచ్చిరామయ్య నివాసంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఈసమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.భట్టి పాదయాత్ర బహిరంగ సభకు మండలం నుండి భారీ సంఖ్యలో ప్రజలను తరలించాలని ఆయన కార్యకర్తలను పిలుపునిచ్చారు. ఈనెల5న యడవల్లిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు మల్లు నందిని యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో భట్టి పాదయాత్ర ముగింపు సభ విజయవంతం కావాలని పూజలు నిర్వహించనున్నారని, 5న పార్టీ కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు, నాయకులు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

దశాబ్ది ఉత్సవాలు వాడవాడన నిర్వహించాలి

నవతెలంగాణ-ముదిగొండ

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు గ్రామ గ్రామాన, వాడవాడన ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ సామినేని హరిప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాలు ఈనెల రెండు నుండి 24వ తేదీ వరకు 21 రోజులు మండలంలో గ్రామ పంచాయతీలలో అట్టహాసంగా నిర్వహించాలని ప్రజాప్రతినిధులు, అధికారులను ఆయన కోరారు. ఈసమావేశంలో ఎన్ఎస్పి డిఈ రాంబాబు, ఎంపీడీవో డి శ్రీనివాసరావు, ఎస్సై గజ్జెల నరేష్, జడ్పిటిసి సభ్యురాలు పసుపులేటి దుర్గ, ఎంపిఓ పి సూర్యనారాయణ, సర్పంచులు ఎంపీటీసీలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-ముదిగొండ

మండలపరిధిలోని మేడేపల్లి గ్రామానికి చెందిన పగిళ్ల విజయకుమార్ (26) అనే యువకుడు ఆగ్రామ సపోటా తోటలో చెట్టుకు ఉరి వేసుకుని గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు.స్థానికులు కథనం ప్రకారం మృతుడు పగిళ్ల విజయ్ కుమార్ గత మూడు రోజుల క్రితం ఇంటి నుండి బయటికి వెళ్లాడని కుటుంబ సభ్యులు వెతుకుతూ ఉండగా సపోటా తోటలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని ఉన్నాడని తెలిపారు. సంఘటన స్థలాన్ని ఎస్సై జి.నరేష్ సందర్శించి, పరిశీలించి వివరాలను సేకరించారు. మృతదేహం కుళ్ళిపోయి వాసన వస్తుంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా మృతుడు విజయ్ కుమార్ నేలకొండపల్లి మండలంలో ఓపత్రిక రిపోర్టర్ గా పనిచేస్తున్నాడు. మృతుడికి భార్య,ఒక కుమారుడు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు లారీ డ్రైవర్లు మృతి

నవతెలంగాణ- పెనుబల్లి

పెనుబల్లి మండల కేంద్రంలోని వియ్యం బంజర్ సప్తపది కళ్యాణం మండపం ఎదురు బుధవారం అర్ధరాత్రి సమయంలో రెండు లారీలు ఢీకొన్న సంఘటనలో లారీ డ్రైవర్లు సంఘటన స్థలంలో మృతి చెందారు. పెనుబల్లి ఎస్ఐ సూరజ్ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. సత్తుపల్లి వైపు నుండి ఖమ్మం వైపు నుండి మహారాష్ట్రకు చెందిన రెండు లారీలు స్పీడ్ బ్రేకర్ వద్ద ఎదురెదురుగా ఢీకొనడంతో లారీల రెండు క్యాబిన్లు ధ్వంసమై డ్రైవర్లు సంతోష్ జయరాం (43), ధర్మేంద్ర కుమార్ (29) ఇరువురు క్యాబిన్లో ఇరుక్కుపోయి మృతి చెందారు. డ్రైవర్లను నుజ్జైన క్యాబిన్ నుండి వెలికి తీసేందుకు తీవ్ర కష్టంగా మారడంతో డ్రైవర్లు మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.

దశాబ్ది ఉత్సవాల్లో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు..

తహసిల్దార్ మంగిలాల్

నవతెలంగాణ-చింతకాని

దశాబ్ది ఉత్సవాల్లో అర్హులైన నిరుపేదలకి ఇళ్ళ స్థలాలు ఇవ్వనున్నట్లు చింతకాని తహసిల్దార్ మంగిలాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామం నందు 75 గజాలు చొప్పున అర్హత కలిగిన పేదలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు పేదలకు పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.అర్హత కలిగిన వారు గతం లో ఇందిరమ్మ ఇల్లు డబుల్ బెడ్ రూమ్ రాని వారు,ఇండ్ల స్థలాలు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సోనియమ్మతోనే ప్రత్యేక తెలంగాణ సాకారం

పీసీసీ సభ్యులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావెద్

నవ తెలంగాణ- రఘునాథపాలెం

ఆల్ ఇండియా కాంగ్రెస్ అధినేత్రి, తెలంగాణ తల్లి సోనియమ్మతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని పీసీసీ సభ్యులు నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావెద్ అన్నారు. హత్ సే హత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం రఘునాథపాలెం మండలంలో పరికలబోడు తండా, లచ్చిరం తండా, ఎన్వి బంజరలో పర్యటించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్యా బాలాజీ, నాయకులు మారం కరుణాకర్‌రెడ్డి, కొంటేముక్కుల నాగేశ్వరరావు, ఏలూరి రవికుమార్, నరేష్, వసీం, యశ్వంత్, నాని, పరికలబొడు తండా గ్రామ కాంగ్రెస్ నాయకులు మూరలీ, బన్సిలాల్, నరేష్, హనుమ, భాష, మదన్‌లాల్, చందర్, నరేష్, మోతీలాల్, వెంకట్రామ్ పాల్గొన్నారు.

నేడు సీపీఐ(ఎం) వైరా నియోజకవర్గ సమావేశం

నవతెలంగాణ-కొణిజర్ల

సీపీఐ(ఎం)వైరా నియోజకవర్గ స్థాయి సమావేశం కొణిజర్ల మండలం లక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు జరుగుతుందని పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా వీరభద్రం గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సభ్యులందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ ప్రజా సమస్యలపై చర్చిస్తామని ఆయన తెలిపారు. రైతుల, పోడు భూముల సమస్య, ఉపాధి హామీ, నిరుద్యోగం తదితర సమస్యలపై చర్చిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హాజరవుతున్నట్లు తెలిపారు.

గురుకుల విద్యార్థినికి యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో సీటు

ఖమ్మంరూరల్ : మండల పరిధిలో మద్దులపల్లిలోని సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో బీకాం మూడో ఏడాది చదువుతున్న విద్యార్థినీ ఎం.మనీషా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నందు ఎంబీఏలో సీటు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఝాన్సీరాణి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల నిర్వహించిన క్యాట్ పరీక్షల్లో ప్రతిభ చూపిన మనీషా ఎంబీఏలో సీటు సాధించిందని వివరించారు. ఎంబీఏలో సీటు సాధించిన మనీషాని కళాశాల అధ్యాపకులు అభినందించారు.

తెలంగాణ పథకాలు ప్రతిబింబించేలా దశాబ్ది ఉత్సవాల చిత్రం

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మండల పరిధిలోని తెల్దారుపల్లి ఉన్నత పాఠశాల చిత్రలేఖన ఉపాధ్యాయుడు పాము నాగేశ్వరరావు 'తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు' పేరుతో గురువారం చిత్రాన్ని గీశారు. ఈ చిత్రంలో 175 అడుగుల అంబేడ్కర్ విగ్రహం, తెలంగాణ తల్లి, మిషన్ కాకతీయ, కల్యాణ లక్ష్మి, రైతుబంధు, మిషన్ భగీరథ, తెలంగాణకు హరితహారం, కేసీఆర్ కిట్, తెలంగాణ కంటి వెలుగు వంటి పథకాలను వివరిస్తూ చిత్రాన్ని గీశాడు. ఈ చిత్రాన్ని పలువురు ప్రజాప్రతినిధులు,అధికారులు చూసి నాగేశ్వరరావును అభినందించారు.



ఆదివాసీలను విభజించాలని కుట్రలు

- మణిపూర్‌లో జరుగుతున్న మరణ హోమాన్ని కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని నివారించాలి
- తెలంగాణ అదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు

నవతెలంగాణ- కామేపల్లి



దేశవ్యాప్తంగా ఆదివాసి తెగలను విభజించాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, మణిపూర్‌లో జరుగుతున్న మరణహోమంను నివారించాల్సిన కేంద్ర ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరిస్తుందని, అలాగే తెలంగాణ రాష్ట్రంలోనూ ఆదివాసీల మధ్య విభజన తీసుకురావాలనే ఉద్దేశంతో చిచ్చు రేపుతున్నారని, ఈ కుట్రలను సహించబోమని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు అన్నారు.తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా మూడో మహాసభలు కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామం ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు వజ్జా రామారావు, రామచంద్రయ్య, రవ్వ రమణ అధ్యక్ష వర్గంగా జరిగింది. ఈ మహాసభ ప్రారంభ సూచికగా సంఘం జెండా ఆవిష్కరణను సీనియర్ ఆదివాసి నాయకులు బండ్ల జోగయ్య ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఆదివాసీలను అణిచివేయాలనే సంకల్పంతో బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన అటవీ హక్కుల చట్టాన్ని నీరుగారుస్తూ దానిని అమలు చేయకుండా అడవిపై ఆదివాసీలకు హక్కు కల్పించకుండా కార్పొరేట్ కంపెనీలకు అడవి సంపదను కట్టబెట్టడం కోసం అడవి సంరక్షణ నియమావళిని తీసుకువస్తుందని దానికి అడ్డుగా ఉన్న పీసా చట్టాన్ని కూడా రద్దు చేయడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చూస్తుందని అన్నారు. ఆదివాసీలు సాంస్కృతికంగా, రాజకీయంగా, సామాజికంగా అణచి వేయపడుతు న్నారని, సాంస్కృతి పరమైన దాడి చేస్తూ హిందూ భావజాలాన్ని ఆదివాసులపై రుద్దుతున్నారని అన్నారు. ఆదివాసీలు సాగుచేస్తున్న పోడు భూములకు పటాలిస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం 12 లక్షల ఎకరాలకు పైగా హక్కు కల్పించాల్సి ఉండగా కేవలం నాలుగు లక్షలకు మాత్రమే హక్కు కల్పిస్తామని ప్రకటించడం సరికాదని అన్నారు. రాష్ట్రంలో మత విద్వేషాలను రెచ్చగొట్టడంలో భాగంగా మతం మారిన ఆదివాసులపైన బుల్లెట్ల వర్షం కురిపిస్తామని ఒక ప్రజా ప్రతినిధి అనడని సంఘంగా తీవ్రంగా ఖండిస్తు న్నామని, రాజ్యాంగబద్ధంగా నడుచు కోవాల్సిన ప్రజాప్రతినిధులు ఇలాంటి విద్వేషాలు రెచ్చగొట్టే ఉపన్యాసాలు ఇవ్వడం సరికాదని అన్నారు. ఓట్ల కోసం రాజకీయ లబ్ధి కోసం ఆదివాసీలను వాడుకుం టున్నారని, ఆదివాసీలు చైతన్యవంతంగా ఉండి జాతి అస్తిత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా పోడు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని, లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ మహాసభలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు వజ్జా సురేష్, గౌరీ నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వజ్జా రామారావు, దుగ్గి కృష్ణ, కరపటి సీతారాములు, పొడుగు పెంటయ్య, గంగరాజు, సర్ప వీరస్వామి, దుగ్గి పాపారాణి, దబగట్ల నరసింహారావు, కంకటి పుల్లయ్య, కురసం శ్రీనివాస్, బొడ్డు సతీష్, ఎల్లబోయిన రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

విప్పలమడకలో విషాదం

నవతెలంగాణ-వైరా





గురువారం తెల్లవారు జామున ఖమ్మం సత్తుపల్లి జాతీయ రహదారిపై కొణిజర్ల పోలీస్ స్టేషన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వైరా మండలం విప్పలమడక గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన తల్లి దండ్రులతో పాటు ఒక కుమారుడు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. విప్పలమడక గ్రామానికి చెందిన పారుపల్లి బాబురావు కుమారుడు రాజేష్ హైదరాబాద్‌లో ఒక ప్రవేట్ ఫార్మా కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. అతని ఇద్దరి కుమారులకు త్వరలో పాఠశాలలు ప్రారంభం కానున్నందున స్వగ్రామం విప్పలమడక వచ్చి తల్లి దండ్రులతో గడపాలని ఫార్మా కంపెనీకి సెలవు పెట్టి బుధవారం అర్ధ రాత్రి కారులో బయలుదేరి వస్తుండగా కొణిజర్ల పోలీస్ స్టేషన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజేష్(38)అతని భార్య సుజాత (35), చిన్న కుమారుడు అస్విజిత్ శ్రీ రామ్(9) మరణించారు. వారి పెద్ద కుమారుడు దివిజిత్ శ్రీ రాం (11) తీవ్రంగా గాయపడి ఖమ్మం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషాదం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే లావుడియ రాములు నాయక్ ఖమ్మం వెళ్లి మృతులకు నివాళు లర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు వాసిరెడ్డి వర ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, వైరా నియోజక వర్గ ఇంచార్జ్ మాలోత్ రామచంద్ర నాయక్, పొదిలి హరినాథ్, బిఆర్ఎస్ నాయకులు కట్టా కృష్ణార్జునరావు, పసుపులేటి మోహనరావు, మచ్చా బుజ్జి, బానోత్ విజయా బాయి, దార్ల శేఖర్, పనితి సైదులు, విప్పలమడక సర్పంచ్ తుమ్మల జాన్ పాపయ్య, మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, పుణ్యపురం సర్పంచ్ గద్దె మల్లిఖార్జున్ తదితరులు ఖమ్మం, విప్పలమడకలో మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు.

ఇళ్ల స్థలాల పంపిణీకి సిద్ధం : తహశీల్దార్

నవతెలంగాణ-వైరా

మునిసిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామంలోని ప్రభుత్వ భూమిలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వటానికి ఏర్పాట్లు చేసినట్లు తాసీల్దార్ ఎస్.అరుణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 9వ తేదీన ఇళ్ళ స్థలాలు పంపిణీ చేయనున్నందున గ్రామంలోని అర్హులైన పేదలు జూన్ 2 వ తేదీ సాయంత్రం లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

సిరిపురంలో కంటి వెలుగు శిబిరం విజయవంతం

నవతెలంగాణ-వైరా

గత రెండు వారాలుగా వైరా మండలం సిరిపురం గ్రామంలో కంటి వెలుగు శిబిరం విజయవంతం అయింది. సుమారు 750 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా లయన్స్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. క్యాంపుకు అన్ని విధాలా సహకరించిన సర్పంచ్ మట్టూరి ప్రసన్నాంభ , మట్టూరి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్ హనుమంతరావులను ఘనంగా సన్మానించారు.

ప్రభుత్వ కార్యాలయాలు త్వరితగతిన పూర్తి చేయాలి

కలెక్టర్ విపి గౌతమ్

నవతెలంగాణ-రఘునాథపాలెం

పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పనులన్నీ పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం పోలీసు కమిషనర్ విష్ణు.యస్.వారియర్‌తో కలిసి రఘునాథపాలెం మండలంలో తహశీల్దార్, పోలీసు స్టేషన్ పనులను పురోగతిని పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 10వ తేదీన తహశీల్దారు, పోలీసు స్టేషన్ భవనాలను ప్రారంభించనున్నట్లు ఆయన అన్నారు. శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ సింగ్, పంచాయితీరాజ్ ఇ.ఇ కె.వి.కె శ్రీనివాస్, రఘునాథపాలెం తహశీల్దారు నర్సింహారావు, మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

నవతెలంగాణ-వైరా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను గ్రామ గ్రామాన ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రజల భాగస్వామ్యంతో నియోజకవర్గ వ్యాపితంగా నిర్వహించాలని వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. దశాబ్ది ఉత్సవాలను అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు 20 రోజులు పాటు జరిపించాలని, అందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

ఉత్సవాల విజయవంతానికి కృషి చేయండి : ఎంపీపీ, జెడ్పీటీసీ

నవతెలంగాణ- కల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దశాబ్ది ఉత్సవాలు విజయవంత చేయడానికి సమిష్టిగా కృషి చేయాలని ఎంపీపీ బీరవెల్లి రఘు, జడ్పిటిసి కట్టా అజయ్‌కుమార్ కోరారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బీరవల్లి రఘు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఉత్సవాలు పండగలాగా జరపాలని కోరారు. కార్యక్రమంలో తాసిల్దార్ జంగా బాబ్జి ప్రసాద్, ఎంపీడీవో బి.రవికుమార్, సర్పంచులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ-కల్లూరు

సత్తుపల్లి ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో చేపట్టిన 50 రోజులు మజ్జిగ పంపిణీ కార్యక్రమం దాతల సహకారంతో కొనసాగుతుంది. గురువారం ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ కల్లూరు మండల శాఖ ఆధ్వర్యంలో 200 మంది ప్రయాణికులకు ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. కల్లూరు నూతన బస్టాండులో 50 రోజుల మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో భాగంగా 45 రోజున ప్రయాణికులందరికీ మజ్జిగ పంపిణీ చేయడం పట్ల టీం సత్తుపల్లి తరపున, ప్రయాణికుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

త్రివేణిలో సందడిగా కొనసాగిన రోబోటిక్స్ ఫెస్ట్ 2.0

నవతెలంగాణ- ఖమ్మం



నగరంలో త్రివేణి స్కూల్లో ఆరో తరగతి నుంచి పదో తరగతి దాకా ఔత్సాహిక విద్యార్థులకు వేసవి సెలవుల సందర్భంగా రోబోటిక్ ఫెస్ట్ 2.0 నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల అవసరాలకు తగినట్లుగా రోబోట్‌ల ద్వారా పరిష్కారం చూపించేటట్లుగా వివిధ రోబోటిక్ పరికరాలు తయారు చేయటం నేర్చుకుని, తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని సిఆర్ఓ మురళీకృష్ణ, త్రివేణి స్కూల్స్ సైన్స్ అధికారి సుబ్బారావు, ప్రిన్సిపల్ పాల రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. ఈనెల 27 నుండి గురువారం వరకు జరిగిన వర్క్ షాప్‌లో విద్యార్థులు వివిధ రకాల రోబోట్స్ తయారీ విధానం నేర్చుకుని, స్వతహాగా పలు రోబోటిక్ మోడల్స్ తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా సైన్స్ అధికారి సుబ్బారావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్‌లు ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రభావం చూపించే అంశాలు అని, త్రివేణి విద్యార్థులకు ఇప్పటినుండే ఈ అంశాలపై శిక్షణను ఇచ్చే కార్యక్రమాన్ని అటల్ టింకరింగ్ ల్యాబ్ ద్వారా నిర్వహిస్తున్నామని, రాబోయే రోజుల్లో మరింత మంది విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించి టెక్నాలజీ యుగంలో విద్యార్థులను ప్రోత్సహించే విధంగా త్రివేణి యాజమాన్యం ప్రణాళికలు సిద్ధం చేసిందని తెలిపారు. కార్యక్రమంలో త్రివేణి స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్. వీరేంద్ర చౌదరి, సిఆర్ఓ మురళీకృష్ణ, స్కూల్ ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, సైన్స్ ఉపాధ్యాయులు, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో రూ.2.75 కోట్లతో మోడ్రన్ దోబీఘాట్

- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

నవతెలంగాణ-సత్తుపల్లి



తెలంగాణ అర్బన్ ఫినాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీయూఎఫ్ఐడీసీ) నిధుల నుంచి రూ.2.75కోట్ల వ్యయంతో సత్తుపల్లిలో మోడ్రన్ దోబీఘాట్ నిర్మాణం చేపట్టనున్నారు. పట్టణ పరిధిలోని వేంసూరు రోడ్డులోని అర్బన్ పార్కు ఎదురుగా ఈ నిర్మాణ పనులను ప్రారంభించేందుకు స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గురువారం శంకుస్థాపన చేశారు. మోడ్రన్ దోబీఘాట్‌తో పాటు మినీ ఫంక్షన్‌హాలును కూడా ఇక్కడ ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సండ్ర మాట్లాడారు. అప్పట్లో మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు స్థలాన్ని సేకరించగా అది వివాదంలో వెళ్లిన నేపధ్యంలో రజకులు కోర్టును ఆశ్రయించి గెలిచారన్నారు. దోబీఘాట్‌కు, ఫంక్షన్‌హాలుకు నిధులు కావాలని రజకసంఘ నాయకుల ప్రాతినిధ్యం మేరకు మంత్రి కేటీఆర్ ద్వారా నిధులు మంజూరు చేయించడం జరిగిందని సండ్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ కూసంపూడి మహేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ ఛైర్మెన్ వనమా శ్రీనివాసుదేవరావు, కమిషనర్ కోడూరు సుజాత, కౌన్సిలర్లు చాంద్‌పాషా, నడ్డి ఆనందరావు, మట్టా ప్రసాద్, రజక సంఘ నాయకులు బెల్లంకొండ రాము, చింతల సత్యనారాయణ పాల్గొన్నారు.

బిజెపి ఎంపీ బ్రిడ్జ్ బ్రిజేష్ చరణ్ సింగ్‌ను బర్తరఫ్ చేసి అరెస్టు చేయాలి

నవతెలంగాణ- ఖమ్మం



బిజెపి ఎంపీ బ్రిడ్జ్ బ్రిజేష్ చరణ్ సింగ్‌ను బర్తరఫ్ చేసి, వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఖమ్మంలోని బైపాస్ రోడ్డు దోరేపల్లి పెట్రోల్ బంకు దగ్గర దిష్టిబొమ్మను ఏఐపీకేఎస్, ఏఐకెఎస్ ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఐపీకేఎస్, ఎఐకెఎస్ జిల్లా కార్యదర్శులు ఆవుల వెంకటేశ్వర్లు, బొంతు రాంబాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బేటి బచావో, బేటి పడావో అనే నినాదం ఇస్తూ మహిళలని రక్షించాలని చెప్పి మాట్లాడుతున్నాడు. మరోవైపు బిజెపి పార్టీ ఎంపీలే మహిళలను లైంగికంగా వేధిస్తున్నారన్నారు. దేశానికి గర్వకారణమైన మల్లయోధులైన మహిళా క్రీడాకారులను మానసికంగా, లైంగికంగా ఏడిపిస్తున్నారని చెప్పి, గత నెల రోజులుగా దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతుంటే నరేంద్ర మోడీ చూసి చూడనట్లుగా ఉండటం దేనికి సంకేతమో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. క్రీడాకారులైన రెజ్లర్లు అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి పథకాలు తీసుకొచ్చి దేశానికి గర్వకారణమైన మహిళా క్రీడాకారులను ఆ సంఘం అధ్యక్షుడు బిజెపి పార్లమెంటు సభ్యుడు బ్రిడ్జి భూషణ్ చరణ్‌సింగ్ వారిని మానసికంగా వేధిస్తున్నాడని, చెప్పి మహిళా క్రీడల శాఖ మంత్రి, పోలీసుశాఖ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని, మహిళ క్రీడాకారులు ఆవేదన చెందుతున్నారన్నారు. పార్లమెంటు భవనాన్ని ప్రారంభిస్తున్నప్పుడు అటు రాష్ట్రపతి అయిన ఆదివాసీ గిరిజన మహిళను పిలవకపోవడం..మరోపక్క రెజ్లర్లు పార్లమెంటు సాక్షిగా అక్కడి ఎస్పీ ముందుగా మీరు ముందుగా ఇక్కడ నుండి వెళ్లకపోతే కాల్చి చంపుతామని, చెప్పి దేశ మహిళా క్రీడాకారులను బెదిరించడం అంటే దీని పర్యవసానములు బిజెపి తీరును అర్థం చేసుకోవచ్చున్నారు. కార్యక్రమంలో ఏఐపీకేఎస్, ఏఐకెటస్ అధ్యక్షులు మరీదు నాగేశ్వరరావు, మాదినేని రమేష్, సీఐటీయ, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విష్ణువర్ధన్, కళ్యాణ వెంకటేశ్వరరావు, జి.రామయ్య, ఆవుల అశోక్ కుమార్, మహిళా సంఘం పివోడబ్ల్యు అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ శిరోమణి, బి.ఝాన్సీ, ఏఐపికెఎంఎస్ జిల్లా కార్యదర్శి బందెల వెంకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి ఆజాద్, నాయకుడు కేశతు లక్ష్మణ్, మారుతి మల్లయ్య, ధరావతు లక్ష్మణ్, ధరావత్ చందు, మీరా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సాయం కోసం ఎదురు చూపులు

బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న గిరిజన యువకుడు

సాయం అందించిన బ్యూటీ లైఫ్ అసోసియేషన్



నవతెలంగాణ-దుమ్ముగూడెం

బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న ఓ నిరుపేద గిరిజన యువకుడి కుటుంబం దాతల సాయం కోసం ఎదురు చూస్తోంది. శస్త్ర చికిత్స చేపించుకోలేని ఆ కుటుంబ సభ్యులు కన్నీటి గాథ తెలుసుకున్న మేము ఉన్నాం అంటూ అపన్న హస్తం అందించే బ్యూటీ లైఫ్ అసోసియేషన్ చిరు సాయం అందించింది. దయ గల హృదయాలు స్పందించి తమ తోచిన ఆర్థిక సాయం అందించాలని గిరిజన యువకుడి కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. మండలంలోని పెద్దఆర్లగూడెం గ్రామానికి చెందిన మర్మం గణపతి, నర్సమ్మల కుమారుడు చంటి ఏడాది కాలంగా బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్నాడు. దీని వలన యువకుడికి కాళ్లు చేతులు లాగుతూ మూర్ఛ వ్యాధిలా వస్తోంది. ఈ విదంగా యువకుడు చంటి ఇబ్బందులు పడుతున్నాడు. పరీక్షించిన వైద్యులు మందులు అందజేసినప్పటికి చంటికి జబ్బు నయం కావడం లేదు. శస్త్ర చికిత్స నిర్వహించాలని దీని కోసం సుమారు రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. వారి వద్ద ఆర్థిక స్థోమత లేక పోవడంతో పాటు తన కుమారిడిని చూసి కన్నీరు మున్నీరుగా ఆవేదన చెందుతున్నారు. కాగా స్థానికంగా ఉన్న బిఎల్ఏ గౌరవ సభ్యులు కొర్సా నరేష్, కొర్సా నర్సింహారావుల దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో వారు సభ్యుల సహకారంతో రూ 2 వేల రూపాయలను వైద్య ఖర్చుల కోసం అందజేశారు. తమ బిడ్డ ప్రాణం పోసేందుకు మనస్సు ఉన్న ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఆర్థికంగా సాయం అందించాలని చంటి తల్లి దండ్రులు వేడుకుంటున్నారు. సాయం అందించాల్సిన వారు చంటి అన్నయ్య మర్మం నరేష్ ఫోన్ పే, గుగూల్ పే నెంబర్ 9618241290 కు తమ సాయం అందించాలని వేడుకుంటున్నారు.

సింగరేణి డైరెక్టర్ పా బలరాం నాయక్

అభినందించిన దిండిగాల, రంగనాథ్

నవతెలంగాణ-ఇల్లందు

గ్లోబల్ రెయిన్ బో సంస్థ అత్యంత ప్రతిభ చూపిన అధికారులకు ఇచ్చే ఇన్నోవేటివ్ లీడర్ షిప్ ఎక్స్ లెన్సీ ప్రతిభా పురస్కార అవార్డ్ ను ఈ సంవత్సరం బలరాం నాయక్, ఐఆర్ఎస్, డైరెక్టర్ పా సింగరేణి ఎంపికచేశారు. ఈ అత్యుత్తమ అవార్డ్ కు ఎంపికైన సందర్భంగా బలరాం నాయక్, డైరెక్టర్ పా ను జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్, టీబీజికెఎస్ డివిజన్ ఉపాధ్యక్షులు రంగనాథ్ కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. సింగరేణి సంస్థ పురోభివృద్ధికి, కార్మిక శ్రేయస్సుకు కృషిచేస్తున్న బలరాం ఈ అవార్డుకు ఎంపిక కావడం సంతోషించదగ్గ విషయం అని కొనియాడారు.

దశాబ్ది ఉత్సవాలను పండగల నిర్వహించాలి

మండల ప్రత్యేకాధికారి సంజీవరావు

నవతెలంగాణ-చంద్రుగొండ

దశాబ్ది ఉత్సవాలు పండగల నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి సంజీవరావు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజాప్రతినిధులు అధికారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 3న రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రైతు వేదికల వారీగా క్లస్టర్లు వారీగా 1000 మంది నుండి రెండు 1200 మంది వరకు రైతులతో భారీ ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రేవతి, తాసిల్దార్ వర్ష రవికుమార్, ఎంపీఓ తులసీరామ్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ గాడే లింగయ్య, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ వెంకట్ నారాయణ, బీఆర్ఎస్ అధ్యక్షులు దారా బాబు, సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, సూపర్డెంట్ శ్రీకాంత్, యుడిసి నరసింహారావు, జూనియర్ అసిస్టెంట్ నితిన్ తదితరులు పాల్గొన్నారు.

వేజ్ బోర్డ్ కమిటీ సభ్యులుగా సానికొమ్ము ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-బూర్గంపాడు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన రాష్ట్ర కనీస వేతనాల బోర్డ్ కమిటీ మెంబర్‌గా సారపాక ఐటీసీకి చెందిన సానికొమ్ము శంకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఐటీసీ భద్రాచలం యూనిట్ నుండి కార్మికులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన సలహాదారులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా చైర్మన్‌గా ఎన్నికైన పి.నారాయణ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారిని కార్మిక శాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరరెడ్డి లు ప్రత్యేకంగా శాలువాలతో సత్క రించారు. ఈ కార్యక్రమంలో బీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు గజ్జి రాంబాబు ,రాష్ట్ర బాధ్యులు, వివిధ కర్మాగారం లో పనిచేస్తున్న కార్మికులు, అభిమానులు పాల్గొన్నారు.

బావిలో దూకి వృద్ధురాలు ఆత్మహత్య

నవతెలంగాణ -బూర్గంపాడు

బూర్గంపాడులో ఓ బావిలో దూకి వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బూర్గంపాడులోని యాదవ్ బజార్‌కు చెందిన కొప్పుల ముత్తమ్మ (80) తన ఇంటి సమీపంలోని ఓ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. నీళ్ల కోసం బావి దగ్గరకు వెళ్లిన స్థానికులు గమనించి భాదిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహన్ని బయటకు తీశారు. మృతురాలికి ఐదుగురు కుమారులు, ఆరుగురు కుమార్తెలు ఉన్నారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమ్మె విరమించిన ఐకెపి వివోఏలు



- కలెక్టర్ అనుదీప్ పత్రం అందజేసిన

- జిల్లా కమిటీ ప్రతినిధి బృందం

నవతెలంగాణ-పాల్వంచ

గత 45 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె చేసిన ఐకెపి వివోఏల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇచ్చిన హామీలు మేరకు సమ్మెని విరమించామని జిల్లా కలక్టర్ అనుదీప్‌ని జిల్లా ఐకెపి వివోఏల సిఐటియు జిల్లా కమిటీ ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం ఇచ్చి తెలియజేశారు. స్పందించిన కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ తప్పకుండా ఐకెపి వివోఎలా వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం పెంచుతుందని, ఏమి ఆందోళన చెందవద్దని, చెప్పారు. తెలంగాణా దశాబ్ది ఉత్సవాలను జయప్రదం లో భాగస్వామ్యం కావాలని కోరారు.

138 శాతం ఉత్పత్తి



విలేకరుల సమావేశంలో జిఎం

నవతెలంగాణ-ఇల్లందు

మే–2023 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 2.60 లక్షల టన్నులకు గాను 3.59 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 138 శాతం ఉత్పత్తి చేశామని జిఎం ఎం.షాలేమురాజు తెలిపారు. ఏరియా జిఎం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మే నెల బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను తెలిపారు. మే అలాగే 2.42 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.69 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా మరియు ఆర్.సి.హెచ్.పి ద్వారా 1.39 లక్షల టన్నులు మొత్తం 4.50 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది. మే నెలలో 67 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయడం పట్ల సంబంధిత అధికారులు ఉద్యోగులను, సూపర్వైజర్లను జి.యం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో యస్వోటు జియం మల్లారపు మల్లయ్య, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాసు, ఏ.జి.ఎం (ఐ.ఇ.డి) ఎం.గిరిధరరావు, డి.జి.యం.(పర్సనల్) జి.వి.మోహన్ రావు, డివైపిఎం జి.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డెక్కిన రైతులు



ధాన్యం దిగుమతులు వెంటనే

చేసుకోవాలని ఆందోళన

నవతెలంగాణ-అశ్వాపురం

మండలంలోని తుమ్మల చెరువు ఆయకట్టు కింద వరి సాగు చేసిన రైతులు గురువారం మొండికుంట ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. ప్రధాన రహదారికి అడ్డంగా ధాన్యం లోడుతో ఉన్న లారీని పెట్టి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. గత కొంతకాలంగా మొండికుంట సొసైటీ పరిధిలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీలలో లోడ్ చేసుకొని రోజుల తరబడి మిల్లర్ల వద్ద దిగుమతులు కాకపోవడంతో అటు లారీ ఓనర్లతో పాటు రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన వారు ప్రభుత్వం రైతుల వద్దనున్న ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేసి లారీలలో లోడ్ చేసుకొని వెళ్లి త్వరతిగతిన దిగుమతులు చేపట్టాలని కోరారు. రైతులు చేపట్టిన ధర్నాకు ఎంపీపీ ముత్తినేని సుజాత మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొన్నారు.

ప్రతి రైతు వేదికలను

పండుగ వాతావరణ ఉట్టిపడేలా ముస్తాబు చేయాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్

నవతెలంగాణ-పాల్వంచ

ప్రతి రైతు వేదికను మామిడి తోరణాలు, సీరియల్ లైట్లు పూలతో పండుగ వాతావరణం ఉట్టిపడేలా ముస్తాబు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ వ్యవసాయ అధికారులు ఆదేశించారు. గురువారం రాష్ట్ర అవతరణ వేడుకలో బాగంగా 3న నిర్వహించే తెలంగాణ రైతు దినోత్సవ ఉత్సవాలు ఏర్పాట్లు తదితర కార్యక్రమాల నిర్మాణపై అన్ని శాఖల జిల్లా మండల ప్రత్యేక అధికారుల రెవిన్యూ పంచాయతీ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన రైతులను సన్మానించేందుకు జాబితా సిద్ధం చేయాలని చెప్పారు. ఉచిత విద్యుత్తు, రైతుబంధు రైతు బీమా తదితర పథకాల విశిష్టతపై లబ్ది పొందిన రైతుల కుటుంబ సభ్యుల సందేశాలను సభలో రైతులకు తెలియజేయాలని చెప్పారు. వ్యవసాయ రంగంలో జరిగిన సంపూర్ణ ప్రగతిని వివిధ ఉచిత పథకాల ద్వారా ఒక్కో రైతుకు కలిగిన లబ్ధిని వివరించు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. క్లస్టర్లో రైతులకు వేసే శాఖ ద్వారా వచ్చే నిధుల గురించి వివరించారని తెలిపారు. రైతు వేదికల్లో ఏర్పాటు చేసేందుకు జారీ చేసిన చెక్ లిస్ట్ ప్రకారం ఎలాంటి లోటుపాట్లు రాకుండా ప్రతిష్ఠ ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లాలోని 67 క్లస్టర్ రైతు వేదికల్లో రైతు దినోత్సవ కార్యక్రమాలు జరుగుతుందని చెప్పారు. ప్రతి రైతు వేదికలో వెయ్యి మందికి తక్కువ కాకుండా రైతులు హాజరై విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులందరికీ సామూహిక భోజనాలు ఏర్పాటు చేయాలని భోజనాల వద్ద రద్దీ లేకుండా క్రమ పద్ధతి పాటించి విధంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు జూన్ 8న జరగనున్న ఊరుల చెరువుల పండుగ ఏర్పాట్ల గురించి ఇరిగేషన్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. కట్టమైసమ్మ పూజలు చెరువు నీటిని పూజలు చేయాలని మహిళలు బతుకమ్మలతో వస్తారని బతుకమ్మ ఆడిన తదుపరి నిమర్జనం కార్యక్రమం ఉంటుందని కాబట్టి చెరువులోకి వెళ్లకుండా రక్షణ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. 4న సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని నివేదికల సిద్ధం చేయాలని ఆదేశించారు. తదుపరి 2 నుండి 22 వరకు నిర్వహించిన రోజు వారి కార్యక్రమాలు ఏర్పాట్ల గురించి అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మే మాసంలో 114 శాతం బొగ్గు ఉత్పత్తి

సింగరేణిలోనూ దశాబ్ది ఉత్సవాలు

విలేకర్ల సమావేశంలో ఏరియా

జిఎం జక్కం రమేష్

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెం రుద్రంపూర్ ఏరియా 2023–24 ఆర్థిక సంవత్సరం మే నెలకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించబడిన 10.14 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 11.53 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 114 శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగిందని, 2023–24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి మే వరకు నిర్దేశించిన 20.27 లక్షల టన్నులకు గాను 22.90 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 113 శాతం ఉత్పత్తి లక్ష్యం సాదించామని, మార్చి నెలలో రోడ్డు, రైల్ ద్వారా 13.50 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని, అదే విధముగా 2023–24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి మే వరకు 22.90 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్ తెలిపారు. గురువారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు తెలిపారు. కొత్తగూడెం ఏరియా ఇప్పటి వరకు 505 వారసులకు కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరిగిందన్నారు. 55 మందికి ఉద్యోగం బదులు ఏక మొత్తం చెల్లించటం జరిగిందని, ఒకరికి నెలవారి భృతి మంజూరు చేశామని తెలిపారు.

ఉత్సవాలకు ఏర్పాట్లు....

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 5న ఏరియా పరిధిలోని సత్తుపల్లి నందు గల జేవిఆర్‌ఓసి డిగ్రీ కాలేజీ గ్రౌండ్ నందు తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించున్నామని అదే విధంగా సింగరేణి అద్భుత ప్రగతి పుస్తక ఆవిష్కరణ, సంస్కృతిక కార్యక్రమాలు, కారుణ్య నియామక పత్రాలు అందజేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర అవిర్భావం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానోత్సవం ఉంటుంది అని తెలియచేశారు. ఏరియా పరిధిలో ఉన్న కార్మికులు, ఉద్యోగులకు స్వీట్స్ పంపిణీ చేస్తామని చెప్పారు. సత్తుపల్లిలో జరిగే ఉత్సవాల సందర్భంగా విచ్చేసే ప్రజలకు భోజనం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ టు జిఎం జి.వి.కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ వై.రఘు రామి రెడ్డి, ఏజిఎం పర్సనల్ పి.సామ్యూల్ సుధాకర్, డిజిఎం (ఐఈ) యోహన్, పిఓ వికేఓసి శ్రీరమేష్, పివికే–5 ఏజెంట్ బి.రవీందర్, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ తావుర్య నాయక్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ డి.రమణా రెడ్డి, సీనియర్ పిఓలు సుధాకర్, ఎం.మురళి, కొ–ఆర్డినేటర్ సాగర్, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన పారిశుధ్య సిబ్బంది

నల్లబ్యాడ్జీలతో నిరసన

శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు

క్షమాపణ చెప్పిన కౌన్సిలర్ భర్త వాసు

నవతెలంగాణ-ఇల్లందు

మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణను తప్పడు సర్టిఫికెట్ ఇవ్వాలని 5వ వార్డు కౌన్సిలర్ వీణ భర్త యలమందల వాసు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఒత్తిడి బెదిరింపులు, దౌర్జన్యానికి గురి చేశాడు. కొట్టేంత పనిచేశారు. కౌన్సిలర్ లు, అధికారులు అపారు. ఈ ఘటనతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం పారిశుధ్య సిబ్బంది విధులు బహిష్కరించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉదయం 6 గంటలకే ధర్నా నిర్వహించారు. అనంతరం సిబ్బంది మాట్లాడుతూ శానిటరీ ఇన్స్పెక్టర్ పై దౌర్జన్యం చేయటం బెదిరింపులకు పాల్పడడం సరికాదన్నారు. వాసు పై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు. అనంతరం కమిషనర్ అంకుష్యవలి పారిశుధ్య సిబ్బందితో మాట్లాడారు. దౌర్జన్యానికి పాల్పడ్డ కౌన్సిలర్ భర్త వాసు పై చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పరిస్థితి జఠిలంగా మారుతున్నట్లు గ్రహించిన కమిషనర్ జూన్ రెండున దశాబ్ది ఉత్సవాలు ఉన్నందున కార్యక్రమాలు సజావుగా జరగాని భావించారు. దీంతో ఎమ్మెల్యే హరిప్రియ ఆదేశాలతో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కౌన్సిలర్ వీణ భర్త యలమందల వాసును మున్సిపల్ కార్యాలయానికి పిలిపించారు. దీంతో వాసు జరిగిన విషయానికి చింతిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ కు క్షమాపణలు చెప్పారు.



సింగరేణిలో రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలు

5న సింగరేణి వ్యాప్తంగా

ఉత్సావాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు

45 వేల మందికి కార్మికులకు స్వీట్స్ పంపిణీ

విలేకరుల సమావేశంలో

డైరెక్టర్ (పా) ఎన్.బలరామ్

నవతెలంగాణ-కొత్తగూడెం

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి తొమ్మిది ఏళ్ల పూర్తయి 10వ సంవత్సరంలోకి అడుగుతున్న సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా ఈనెల 5వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, సంస్థలో పనిచేస్తున్న 45 వేల మంది కార్మికులకు స్వీట్స్ పంపిణీకి సిద్ధం చేస్తామని సింగరేణి డైరెక్టర్ (పా) ఎన్. బలరామ్ తెలిపారు. గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్ల గురించి వివరాలు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ఆవతరణ దినోత్సవ ఉత్సవాలను సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, సింగరేణి సంస్థ చైర్మన్ ఎన్. శ్రీధర్ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థలో ఈనెల 5వ తేదీన ఆవిర్భావ ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశామన్నారు. 10 నిమిషాల నిడివి గల షార్ట్ ఫిలింలో చిత్రీకరించడం జరిగిందని, అదేవిధంగా సింగరేణి ప్రగతి పేరుతో (బుక్లెట్) నివేదిక తయారు చేయడం జరిగిందని, దీన్ని కార్మికులకు, ప్రజలకు అందించే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గత పది సంవత్సరాలుగా సింగరేణి అభివృద్ధి ఎంతో చెందిందని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత తొమ్మిదేళ్ల కాలంలో 15 వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. 2014 తర్వాత సింగరేణి సంస్థలో14 కొత్త గనులు ప్రారంభించామన్నారు. రాబోయే రోజుల్లో మరో 8 కొత్త గనులు ప్రారంభించేందుకు రంగం సిద్ధమవుతున్నమని తెలిపారు. సుమారు 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తున్న సింగరేణి 80 మిలియన్ టన్నుల ఉత్పత్తి పెంచేందుకు ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. సింగరేణి సంస్థకు అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వ సహకరిస్తుందని, సింగరేణి సంస్థ అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు శ్రీనివాసరావు, వెంకటేశ్వర రెడ్డి, జిఎంలు కుమార్ రెడ్డి, కె. బసవయ్య తదితరులు పాల్గొన్నారు.



గౌతమీ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం

నవతెలంగాణ-పాల్వంచ

స్థానిక పాల్వంచ పట్టణ కేంద్రంలోని గౌతమి పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేసవి తరగతులు నిర్వహిస్తున్నారు. 9వ తరగతి పూర్తైన విద్యార్థులకు పాఠశాల ప్రారంభం కాకముందే తరగతులు నిర్వహిస్తున్నారు. ఎస్ఎఫ్ఐ నాయకత్వం పాఠశాలను సందర్శించిన సందర్భంలో వెలుగు చూసిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం మాట్లాడుతూ పాల్వంచ పట్టణ కేంద్రంలో విచ్చలవిడిగా వేసవి తరగతులు నిర్వహిస్తున్నప్పటికీ మండల విద్యాశాఖ అధికారి చోద్యం చూస్తున్నారని అన్నారు. రెండు మండలాలకు ఇన్ చార్జి గా వ్యవహరిస్తున్న మండల విద్యాశాఖ అధికారి ప్రభుత్వ పాఠశాలల పట్ల కనీస పట్టింపు లేదన్నారు. ప్రయివేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్నా తనకేమీ సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారు. గౌతమి పాఠశాలలో అర్హులైన ఉపాధ్యాయులు లేరని, డిగ్రీ అర్హతతో తరగతులు బోధిస్తున్నారని, టెక్నికల్ విద్యనభ్యసించిన వారు పాఠశాల విద్యార్థులకు తరగతులు బోధిస్తున్నారని అన్నారు. గౌతమీ పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతుంటే విద్యా బోధన ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఎస్ఎఫ్ఐ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి నవీన్ మాట్లాడుతూ వేసవి సెలవులు నిర్వహించే పాఠశాలల యాజమాన్యాల నిర్లక్ష్యం పట్ల మెతుక వైఖరి ప్రదర్శిస్తున్న ఎంఈవో విధులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



విద్యాధన్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోండి

మైనార్టీ జిల్లా అధ్య క్షులు ఎండీ యాకూబ్ పాషా.

నవతెలంగాణ-పాల్వంచ

ఇంటర్, పాలిటెక్నిక్‌లలో మొదటి సంవత్సరం ప్రవేశాలు పొందిన విద్యార్థులకు సరోజిని దామోదర్ ఫౌండేషన్ వారు అందిస్తున్న విద్యాధన్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గుర్తింపు పొందిన పాఠశాలలో 10వ తరగతిలో 9 జీపీఏ సాధించి, సంవత్సర ఆదాయం 2 లక్షలు కలిగిన వారు ఈ స్కాలర్షిప్ లు పొందేందుకు అర్హులని పేర్కొన్నారు. విద్యార్థులు తమ పదవ తరగతి మెమో, ఆదాయ ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో www.vidyadaan.org అనే వెబ్‌సైట్ నందు ఈ నెల 20వ తేదీలోపు తమ వివరాలను నమోదు చేసుకోవాలని అన్నారు. అర్హులైనవారికి జులై 9న ఆన్‌లైన్‌లో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించ బడుతుందని తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్ లో మెరిట్ సాధించిన విద్యార్థులకు ప్రతి ఏటా 10 వేల నుండి 60 వేల వరకు ఉపకార వేతనాలు అందుతాయని, అన్నీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 8520860785, 6300391827 అనే నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

ఎంపీపీ గుమ్మడి గాంధీ

నవతెలంగాణ-పినపాక

జూన్ 2 నుంచి 22 వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను జయ ప్రదం చేయాలని ఎంపీపీ గుమ్మడి గాంధీ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ వేడుకలతో ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలు 22 న ముగుస్తాయని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఈ వేడుకలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా రైతులు, మహిళలు, దళితులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనేలా చూడాలన్నారు. ఉత్సవాల నిర్వహణ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు. రైతు దినోత్సవం, ఊరూరా చెరువుల పండుగ నిర్వహణపై అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. రైతు వేదికల్లో వేడుకలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలు, అమ లు చేస్తున్న పథకాలు తెలియజేయాలని సూచించారు. జూన్ 8న ఊరురా చెరువుల పండుగ సందర్భంగా చెరువుల వద్ద బతుకమ్మ బోనాలతో సాంస్కృతిక కార్యక్రమాలు, కట్ట మైసమ్మకు పూజలు చేయాలని చెప్పారు. దశాబ్ది వేడుకలు పండుగ వాతావరణంలో నిర్వహించేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఇన్చార్జ్ ఎంపీఓ జైపాల్ రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వీధి కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలి

సీపీఐ(ఎం) కొత్తగూడెం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు

నవతెలంగాణ-కొత్తగూడెం

మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలని సిపిఎం కొత్తగూడెం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. లెనిన్ నగర్‌లో వీధి కుక్క సుమారు 11 మందిపై దాడి చేసింది. గాయపడిన వారిని సిపిఎం నేతలు గురువారం పరామర్శించారు. అనంతరం బాలరాజు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో కోతులు, కుక్కల బెడద విపరీతంగా పెరిగి ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్నాయన్నారు. గతంలో అనేక సార్లు మునిసిపల్ అధికారులు దృష్టికి విషయం తీసుకువచ్చిన పట్టించుకోకుండా వదిలేశారని, దీనివలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకేరోజు 11 మందిపై వీధి కుక్క దాడి చేసి గాయాల పాలు చేసిందని తెలిపారు. మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు కోతులు, కుక్కలను పట్టించి మున్సిపాలిటీకి దూరంగా వదిలేసినట్లయితే ఈ బెడద ఉండేది కాదని, మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే కోతులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని విమర్శించారు. పరామర్శించిన వారిలో పట్టణ కమిటీ సభ్యులు డి.వీరన్న, సందకూరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం ఆనందం

రాష్ట్ర సాధన పోరాట యోధుల గుండెల్లో ఉప్పొంగే సంతోషం

1969 నాటి తెలంగాణ ఉద్యమకారిణి తులశమ్మ

నవతెలంగాణ-కొత్తగూడెం



తెలంగాణ రాష్ట్రసాధన జీవిత కాలంలో నెరవేరుతుందని అనుకోలేదని, నేడు రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం, రాష్ట్ర సాధనలో పోరాడిన వారిందరి గుండెల్లో ఉవ్వెత్తునా ఆనందం ఉప్పొంగుతుందని 1969 ఉద్యమకారిణి గుండ్లపల్లి తులశమ్మ ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ఆమె నాటి తీరును వివరించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ఆమె ఆకాంక్షగా ఉండేదని తెలిపారు. 1935 సంవత్సరంలో కరీంనగర్‌లోని సైదాపూర్ మండలం ఎలకపల్లి గ్రామంలో జన్మించిన తులశమ్మ 1969 ఉద్యమకాలంలో అనేకమార్లు జైలుకు వెళ్లారు. బంగారు తెలంగాణను సైతం తెలంగాణ పట్ల తన దృఢ నిశ్చయాన్ని ఆనాడే చూస్తామని ఆశాభావంతో ఉన్నట్లు ఆమె తెలిపారు. ఆ రోజుల్లో ఆంధ్రా గో బ్యాక్ ఉద్యమం సాగిందని తెలిపారు. తెలంగాణ సాధించే వరకు పోరాడి సాధించిన కేసీఆర్ పట్టుదలను గొప్పగా చెప్పారు. తెలంగాణ పోరాటంలో పాల్గొన్న ఆమె 2014లో రాష్ట్ర ఏర్పాటు తరువాత ఆమె కళ్లలో ఆనందం మాటల్లో చెప్పలేనిదని చెప్పారు. చరిత్రలో ఇలాంటి ఉద్యమం మరొకటి రాదన్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి సాయం అందనప్పటికీ పూర్తి ఆరోగ్యంగా ఉండటం, రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు చూడటం చెప్పలేనంత ఆనందం మిగిల్చిందని తన 79వ వసంతంలో మురిసిపోతుంది తులసమ్మ.

జడ్పీ చైర్మన్‌ను అవమానించిన వ్యక్తులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ఆదివాసీ సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ...పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ-కొత్తగూడెం

ఆదివాసి గిరిజనుడైన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్యను అవమానించడం, ఆయన దిష్టి బొమ్మను దగ్ధం చేసిన వక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, ఎస్సీ,ఎస్టీ ఎట్రాసిటి కేసు నమోదు చేయాలని ఆదివాసి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీని నిర్వహించారు. కొత్తగూడెం బస్టాండ్ నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు సాగింది. అనంతరం పోస్టాఫీస్ సెంటర్‌లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ ఐక్య రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర మాట్లాడుతూ కొత్త జిల్లాగా ఆర్భవించిన అనంతరం తొలి జడ్పీ చైర్మెన్‌గా ఎన్నికై జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. నిస్వార్ధపరుడైన ఆదివాసితో పాటు అన్ని వర్గాల ప్రజల మన్నలను పొందుతున్న జడ్పీ చైర్మన్‌ను అబాసు పాలు చేస్తున్నారని, ఉద్దేశ్యపూర్వకంగానే ఆదివాసీ బిడ్డ అయిన చైర్మెన్ కోరం కనకయ్య దిష్టిబొమ్మ దగ్ధం చేయడం దుర్మార్గం అన్నారు. ఇది ఆదివాసి ప్రజల మనోభావాలను, ఆత్మగౌరవం దెబ్బతినేలా చేసిందిని, ఈ దుర్మార్గపు చర్యకు పాల్పడిన వ్యక్తులపై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. దిష్టి బొమ్మ దగ్ధం చేసిన వారిపై పోలీసులు తక్షణమే కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూనేం బాల కృష్ణ, కోరం కృష్ణ, కుంజాదుర్గ, పూనేం సురేందర్, కారం సీతారాములు, వాసం అంజిబాబు, తాటి బాలకృష్ణ,కుంజా సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అనుదినం...జనస్వరం
www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం 02 జూన్ 2023

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కొనసాగుతున్న నిరవధిక సమ్మె

నవతెలంగాణ-మణుగూరు

భద్రాద్రి పవర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని 4 రోజుల నుండి కాంట్రాక్ట్ కార్మికులు నిరవధిక దీక్షలు చేస్తూ నిరసన తెలియజేస్తున్నారు. గురువారం గత నాలుగు రోజుల నుంచి వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు పూర్తిగా మద్దతునిచ్చాయి. జెన్కో నిమ్మకు నీరతున్నట్లు వివరిస్తుందని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు సత్తెనపల్లి సాంబశివ అన్నారు. చిక్కుడు గుంట థర్మల్ పవర్ స్టేషన్‌లో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులు ఏడు నుంచి ఎనిమిది సంవత్సరాలు నమ్ముకుని పనిచేస్తున్నారని జెన్కో, బిహెచ్ఎల్ కాంట్రాక్టర్లు కార్మికుల చేస్తున్న సమ్మె పట్ల స్పందించడం లేదన్నారు. 12 గంటల పని విధానం అమలు చేస్తూ పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయకపోవడం కనీస వేతన చట్టాన్ని కూడా అమలు కావడం లేదన్నారు.

నిత్యాన్న ప్రసాద నిలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

శ్రీ నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో సుదూర ప్రాంతాల నుండి భద్రాచలం రామయ్య దర్శనం కోసం వచ్చే భక్తులకు మరిన్ని సేవలందించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన నిత్యాన్న ప్రసాద నిలయాన్ని భద్రాచలం శాసన సభ్యులు పొదెం వీరయ్య ప్రారంభించారు. అలానే నిత్యాన్న ప్రసాద కార్యక్రమాన్ని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి రమాదేవి చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మారుమూల ప్రాంతంలో నృసింహ సేవా వాహిని చేస్తున్న సేవలు అద్భుతమని, లోక కళ్యాణం కోసం మీరు చేస్తున్న సేవలు విశ్వవ్యాప్తంగా విస్తరించాలని కొనియాడారు. శ్రీ నృసింహ సేవా వాహిని వ్యవస్థాపకులు డా.కృష్ణ చైతన్య స్వామిని ప్రశంశించారు. ముమ్ముందు ఇంకా ఎన్నో మరెన్నో సేవలను ఈ భద్రాద్రి ప్రజలకు అందించాలని అంత గొప్ప అవకాశం ఆ భగవంతుడు ప్రసాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారి. రమాదేవి, నృసింహ సేవావాహిని వ్యవస్థాపకులు డా.కృష్ణ చైతన్య స్వామి, శ్రీధర్ స్వామి, ఎమ్మెల్యే పొదెం వీరయ్య, బోగాల శ్రీనివాస రెడ్డి, నృసింహ సేవా వాహిని సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతు దినోత్సవానికి భారీ ఏర్పాట్లు

నవతెలంగాణ - అశ్వారావుపేట

తెలంగాణ అవతరణ పురస్కరించుకుని ఈ నెల 2 నుండి 22 వరకు రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా 3 వ, తేదీ శనివారం తెలంగాణ రైతు దినోత్సవం నిర్వహించనుంది. ఇందుకోసం మండలంలోని వ్యవసాయ విభాగం క్లస్టర్‌లో నిర్మించిన రైతు వేదికలనే రైతు దినోత్సవం వేడుకలకు వేదికలుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక్కో వేదికకు మండల స్థాయి అధికారి పర్యవేక్షణలో, వ్యవసాయ శాఖ ఎఈఓ, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో వేయి మందికి సరిపడా వసతులు కల్పిస్తున్నారు. మండలంలోని పేరాయిగూడెం, నారాయణపురం, తిరుమలకుంట, అనంతారం రైతు వేదికలకు ఈ వరుస క్రమంలో ఎంపీఈఓ సీతారామరాజు, మిషన్ భగీరథ ఎ.ఇ శ్రీను, ఎస్ఆర్‌పి ఎఈ శ్రీ కుమార్, ఎంపిడిఓ శ్రీనివాసరావులు ప్రత్యేక అధికారులు గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ పనులను మూడు రోజుల ముందుగానే గురువారం వారు ప్రారంభించారు. ముందుగా రైతు వేదికల పరిసరాలను శుభ్రం చేయడం,వేదికలను రంగు రంగుల విద్యుత్ బల్బులు తో అలంకరించడం,వేదికను రూపొందించడం, ఇందులో వ్యవసాయ శాఖ లబ్ధిదారులు, రైతు బంధు లబ్ధిదారులను సమీకరించడం,ప్రభుత్వం పనితనాన్ని వారితో నే వివరించడం, పథకాలను ప్రచారం చేయడం, చివరిగా భోజన సౌకర్యం కల్పిస్తారు.

మార్బుల్ వర్కర్ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం మార్బుల్ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నాడు పట్టణంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్ లో జరిగిన మార్బుల్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు పట్టణ కన్వీనర్ యంబి నర్సారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం కార్మికుల యొక్క హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక కోడ్ లను తీసుకొచ్చి వారి హక్కులు మొత్తం హరిస్తున్నదని ఇటువంటి క్రమంలో మార్బు లు వర్కర్స్ గా పనిచేస్తున్న కార్మికులు వారికి రక్షణ లేకుండా పోయినదని కావున తక్షణమే కేంద్ర ప్రభుత్వం కార్మిక కోళ్లను రద్దుచేసి ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు పరచాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు లంకా శ్రీను అధ్యక్షతన సమావేశం జరిగింది. గౌరవాధ్యక్షులు భాష కార్యదర్శి సురేష్ ట్రెజరర్ పునుగుపాటి ప్రసాద్ తో పాటు కమిటీ సభ్యులు గుమ్మడి రామకృష్ణ, కాజా చంటి, మధు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంవత్సరం ఆరంభానికి ముందే ఉపాధ్యాయులను నియమించాలి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ, కన్వర్టెడ్ ఆశ్రమ, ప్రాథమిక పాఠశాలలో విద్యా సంవత్సరం ఆరంభానికి ముందే ఉపాధ్యాయులను నియమించాలని గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు డేవిడ్ రాజుకు ప్రాతినిధ్యం చేయడం జరిగిందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్షులు బుటారి రాజు, ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు మరియు మాజీ రాష్ట్ర కార్యదర్శి మునిగడప రామాచారి తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న డిప్యూటేషన్లను సమీక్షించాలని, భవిష్యత్తులో డిప్యూటేషన్లు పారదర్శకంగా నిర్వహించాలని, స్పోర్ట్స్ ఆఫీసర్ ని నియమించాలని, ప్రతి పే సెంటర్ ఆశ్రమ పాఠశాలకు క్లర్కును నియమించాలని, వ్యక్తిగత దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగిందని వారు తెలిపారు. ప్రాతినిధ్యాలను పరిశీలిస్తానని గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు డేవిడ్ రాజు హామీ ఇచ్చినట్లుగా తెలిపారు.

గురుకులంలో టీచింగ్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-అశ్వారావుపేట

తెలంగాణ అల్ప సంఖ్యాక వర్గాల(మైనారిటీ) గురుకులాలకు చెందిన అశ్వారావుపేట బాలికల కళాశాలలో ఖాళీ పోస్టులను భర్తీ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.లిల్లీ సుజన్ శారా గురువారం ఒక ప్రకటన విడుదల చేసారు. పురుషులు సెక్యూరిటీ గార్డు, (ఎస్‌జి – 3), ఉర్దూ సబ్జెక్టు బోధనకు జూనియర్ లెక్చరర్ మహిళా అభ్యర్థి పోస్టులను భర్తీ చేయుటకు గాను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలియజేశారు. నేటి నుంచి 6 వరకు కళాశాల పని దినాలలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. వివరాలకు 720 7998965 సంప్రదించగలరు.

బడిబాటను విజయవంతం చేయండి

నవతెలంగాణ-లక్ష్మీదేవి పల్లి

మండలంలోని శ్రీనగర్ కాలనీ గ్రామ పంచాయతీలోని ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం జ్యోతిరాణి మాట్లాడుతూ... పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన ఆదేశం మేరకు ప్రతీ ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు మరి ఎక్కడా లేవని చెప్పారు. ఈనెల 3 నుంచి 17వ తేదీ వరకు మన ఊరు– మనబడిలో భాగంగా నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాటలో ప్రతి తల్లిదండ్రులు అర్హులైన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రజాప్రతినిధులతో పాటు అన్ని వర్గాల వారు ప్రత్యేక ఎన్రోల్మెంట్ కార్యక్రమానికి సహకరించాలని కోరారు.

శ్రీనగర్ కాలనీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్ మాట్లాడుతూ బడిబాట ఆవశ్యకతను ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విశదీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శాంతి ప్రియ, ఎస్ఎంసీ సభ్యులు సుశాంత్, సునంద, కళ్యాణి, మణెమ్మ, స్వప్న, రాధిక, శ్రీలత, స్రవంతి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

చంద్రుగొండ : పేదలందరికీ ఇండ్లు, పోడు భూములు పట్టాలు మంజూరి చేయాలని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దిశెట్టి సామెల్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, అంబేద్కర్ సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. డిప్యూటీ తాసిల్దార్ ప్రసన్నకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, పనిచేయని అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుంజ నాగేంద్రబాబు, పద్దం వెంకటేశ్వరరావు ,శేషు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సిద్ధం

నవతెలంగాణ-పాల్వంచ



రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 2వ తేదీ ఉదయం 8.30 గంటలకు కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదానంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం అమర వీరులకు నివాళు లర్పించు కార్యక్రమంలో పాల్గొంటారని కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ చెప్పారు. అనంతరం 9 గంటలకు ఐడిఓసి కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారని, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రగతిపై జిల్లా ప్రజల నుద్దేశించి గౌరవ అతిథి సందేశం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. గురువారం ఏర్పాట్లను పరిశీలించారు.

ఆకలి చావు నుండి అభివృద్ధి వైపు

- కేసీఆర్ నాయకత్వంలో పురుడుపోసుకున్న తెలంగాణ
- విద్య రంగంలో ముందడుగు
- ఏజెన్సీ గ్రామాల ప్రజలకు కార్పొరేట్ వైద్యం
- ప్రజా సంక్షేమం కోసం తుది వరకు పోరాటం
- రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

నవతెలంగాణ-మణుగూరు

సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం పురుడుపోసుకున్నది. పది సంవత్సరాల కాలంలో దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలబెట్టేలా అభివృద్ధి జరిగింది. దశాబ్ది ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్య అయ్యేవిధంగా ప్రణాళిక సిద్ధం చేశామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నవతెలంగాణకు ప్రత్యేకంగా మాట్లాడారు. ఏ రాష్ట్రం వెళ్లిన తెలంగాణ పథకాలపై విస్తృత చర్చ జరుగుతుందన్నారు. హెలికాప్టర్ ద్వారా పైకి ఎగిరితే ఎక్కడ చూసినా నీటి చెరువులే కనిపిస్తున్నాయి. 9 సంవత్సరాల్లో అభివృద్ధి ఎలా సాధ్యమైంది అనే విషయం ఆశ్చర్యపరుస్తుందన్నారు. కెసిఆర్ సారథ్యంలో చీకటిని పటాపంచలు చేసి వెలుగులోకి వచ్చినట్లు అభివృద్ధి జరిగిందన్నారు. పెరుగన్నంలో పురుగుల మందు తాగే రోజుల నుండి నేడు రైతులు స్వయం సమృద్ధి సాధించారన్నారు. రైతు కుటుంబానికి భరోసా ఇచ్చిన కేసీఆర్ కారణజన్ముడు అన్నారు. మిషన్ కాకతీయతో చెరువులు పూడికతీతలు, చెక్ డ్యాం నిర్మాణాలు వలన భూగర్భ జిల్లాలు విపరీతంగా పెరిగాయన్నారు. కాళేశ్వరం బహుళార్థ సాధక ప్రాజెక్టు మూడున్నర సంవత్సరాలలో నిర్మించి చరిత్ర సృష్టించారన్నారు. విదేశీ ప్రజా ప్రతినిధులు అబ్బురపరిచే విధంగా తెలంగాణ అభివృద్ధి జరిగిందన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకం, సమ్మక్క సారక్క బ్యారేజీ, దేవాదుల ప్రాజెక్టు, శ్రీరాంసాగర్ పూడిక తీత వలన సాగునీటి వనరులు పెరిగాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ సాగు పెరిగిందన్నారు. రైతులకు ఉచిత కరెంటు, రైతు బంధు, రైతు భీమా, రైతులు స్వయం సమృద్ధి సాధించేందుకు దోహదపడ్డాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూమి శిస్తు రద్దుచేసి రైతులకు మనోధైర్యం ఇప్పిందన్నారు. త్రీ ఫేస్ కరెంటు ఉండేది కాదన్నారు. రైతులు ఆకాశం వైపు చూసే కాలం నుండి రోహిణి కార్తెలో చెరువులు మత్తడి దూకే రోజులు వచ్చాయన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చినందుకు కేసిఆర్ నిద్రలేమి రాత్రులు గడిపారన్నారు. ఖమ్మం నుండి మంత్రి, కలెక్టర్ ఎవరైనా మణుగూరు రావాలంటే అనేక ప్రాంతాలలో ప్రజలు అన్నం అవసరం లేదు నీళ్ల ఇవ్వండి అని అనేక ప్రాంతాలలో ధర్నాలు నిర్వహించి అడ్డుకునేవారు, నేడు అది లేదు. రాష్ట్రంలో ప్రజలకు కెసిఆర్ ఇంటింటా గోదావరి నీళ్ల నుంచి ప్రజల దాహార్తిని తీర్చారు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన మంచినీటిని అందిస్తున్నారని



చెప్పారు. తెలంగాణ బిడ్డలంగా గర్వపడాలన్నారు. ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అమెరికాలో చదువుకున్న విజన్ ఉన్న నాయకుడు అన్నారు. ఐటీ సెక్టార్ అభివృద్ధి చేశారన్నారు. అనేక విదేశీ కంపెనీలు తీసుకొచ్చారు. అనేక కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ప్రజా సమస్యలే నా ఎజెండా.. ప్రజా సంక్షేమం నా ఆశయం అభ్యుదయ భావాలతో నియోజకవర్గ అభివృద్ధికి తన లేని కృషిచేశారన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో ఎస్‌డిఎఫ్ ట్రైబల్ వెల్ఫేర్ నుండి ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారన్నారు. 100% ప్రజలు అభివృద్ధిని చూసి ఆశీర్వదిస్తున్నారని అన్నారు. ఏజెన్సీలో ఆదివాసులు చిరకాల కోరికలు పోడు పట్టాలు సీఎం కేసీఆర్ ఇస్తారన్నారు. పాస్ పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. దశాబ్ది ఉత్సవాలలో పోడు భూముల పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. ఖమ్మం తోగు, బుగ్గ, వేములూరు, అడవిరామారం అనేక మారుమూల గ్రామాలకు రహదారులు బ్రిడ్జిలు నిర్మించినానని వెల్లడించారు. ప్రతి గ్రామంలో బీటీ రోడ్లు, ప్రతి వాగుపై బ్రిడ్జిలు నిర్మించమన్నారు. అతి చిన్న గ్రామ పంచాయతీ అయినా దొంగ తోగుకు వెళ్లడానికి కిన్నెరసానిపై బ్రిడ్జి, రహదారులకు రూ.16.50 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్, సీతమ్మ బ్యారేజ్ నా నియోజకవర్గంలోనే నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు. భద్రాద్రి, థర్మల్ పవర్ ప్రాజెక్ట్ రాష్ట్రానికి కాకుండా దేశానికే వెలుగులు నింపుతున్నదన్నారు.

పినపాక నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం

టెక్నికల్ విద్య అభివృద్ధి పరిచే దిశగా పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటయిందన్నారు. 2023లో మణుగూరు కేంద్రంగా పాలీసెట్ ఎంట్రన్స్ నిర్వహించారన్నారు. పినపాక నియోజకవర్గం కేంద్రమైన మణుగూరులో 100 పడకల ఆసుపత్రిలో పేద ప్రజలకు 24 గంటల కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నామన్నారు. నియోజకవర్గ ప్రజలే నా బలం బలగం అన్నారు.

మే లో 122 శాతం ఉత్పత్తి సాధించిన మణుగూరు ఏరియా

5న రాష్ట్ర అవతరణ ఉత్సవాలు

జీఎం దుర్గం రామచందర్

నవతెలంగాణ-మణుగూరు

మే నెలలో 102 శాతం మణుగూరు ఏరియా బొగ్గు ఉత్పత్తి సాధించిందని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచంద్ర అన్నారు. గురువారం జీఎం కార్యాలయలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మే నెలలో మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 10 లక్షల 18 వేల 500 టన్నులకు గాను 12 లక్షల 40 వేల 452 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిందన్నారు. మే నెలలో బొగ్గు ఉత్పత్తి 122 శాతం సాధించి అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఏప్రిల్, నుండి మే 31 వరకు ఉత్పాదకత బొగ్గు ఉత్పత్తి 19.86 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 24.48 లక్షల టన్నుల సాధించడం జరిగిందన్నారు. మే నెలలో మణుగూరు ఏరియా 12 లక్షల 56 వేల 141 టన్నులను రవాణా చేయటం జరిగిందన్నారు. అలాగే 1 ఏప్రిల్ నుండి మే 31 వరకు ప్రోగ్రెస్సివ్‌గా 24.26 లక్షల టన్నులు రవాణా చేశామన్నారు. మే నెలలో ఓవర్ బర్డెన్ మన డిపార్ట్మెంటల్‌గా 15 లక్షల క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను 92శాతంతో 13 లక్షల 76 వేల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగిందన్నారు. అలాగే ఏప్రిల్ నుండి మే 31 వరకు 27.61 లక్షల క్యూబిక్ మీటర్ల తీయడం జరిగిందన్నారు. ఇది 92 శాతం సాధించామన్నారు.

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు మణుగూరు సింగరేణి ఆధ్వర్యంలో మే 5న ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నారన్నారు. సింగరేణి చరిత్రను తెలిపే ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రకాశం స్టేడియంలో దశాబ్ది ఉత్సవాల వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని సింగరేణి కార్మికులు పుర ప్రముఖులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సింగరేణి అధికారులు లలిత్ కుమార్ సరగల రమేష్, నర్సి రెడ్డి, వెంకట్రావు, మేరీ కుమారి, సుధారాణి అధికారులు పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నీ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ

నవతెలంగాణ-లక్ష్మీదేవి పల్లి

లక్ష్మీదేవి పల్లి మండలం ఎదురుగడ్డ పంచాయతీలో బట్టు అరుణ్ ఆధ్వర్యంలో నవీన్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ ఎమ్మెల్సీ టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో రావూరి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లాడి నరసింహారావు, జిల్లా విద్యార్థి నాయకుడు ఆజ్మీర సురేష్ నాయక్, ఉస్మాన్, భట్టు అరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మా కళాశాలలో చేరండి

ఏజెన్సీ గ్రామాల్లో ప్రభుత్వ అధ్యాపకుల అడ్మిషన్ల క్యాంపెనింగ్

నవతెలంగాణ దుమ్ముగూడెం



పాల్వంచ నాక్ "ఏ "గ్రేడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు దోస్త్ అడ్మిషన్లకు దుమ్ముగూడెం, ములకలపల్లి మండలాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ ఇంటింటికి కళాశాల కరపత్రాలను పంపిణీ చేస్తూ తమ కళాశాలలో విద్యార్థులను జాయిన్ చేయవలసిందిగా వారి తల్లిదండ్రులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య మాట్లాడుతూ.. కళాశాల గత సంవత్సరం నాక్"ఏ" గ్రేడ్ సాధించిందని త్వరలోనే అటానమస్ (స్వయం ప్రతిపత్తి) కళాశాలగా మారుతుందని, కళాశాలలో మంచి కంప్యూటర్ ల్యాబ్ ,విశాలమైన కాలేజీ గ్రౌండ్ , ఇన్ఫ్రాస్ట్రక్చర్, డిజిటల్ క్లాస్ రూమ్స్, డిజిటల్ లైబ్రరీ, జిమ్ సౌకర్యం కలదు అని తెలియజేశారు. ఈ ప్రచారంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు పారెల్లి శ్రీనివాస్, కోటగిరి రాంబాబు, పొట్లపు శ్రీనివాస్, డాక్టర్ శెట్టి స్వరూపారాణి, శ్రీదేవి ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

వర్షాలు రాక మునుపే పనులు పూర్తి చేయండి

ప్రాజెక్ట్ మరమ్మతులు పరిశీలించిన ఎమ్మెల్యే మెచ్చా

నవతెలంగాణ - అశ్వారావుపేట

వర్షాలు రాక మునుపే గేట్‌లు బిగించి నీటి వృధా నిలువరించాలని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. గుమ్మడవల్లి సమీపంలో గల పెద్ద వాగు ప్రాజెక్ట్ లో ఎమ్మెల్యే చొరవతో మంజూరైన రూ.1 కోటి 10 లక్షల నిధులతో నిర్వహిస్తున్న గేట్ ల మరమ్మత్తులను ఆయన పరిశీలించారు. అక్కడ నుండి అనంతారం చేరుకుని రైతు వేదిక వద్ద ఇటీవలే జరిగిన క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజయం సాధించిన వారికి ప్రైజ్ మని, ట్రోఫీలను అందజేసారు. అదే గ్రామంలో గల డబుల్ బెడ్ రూం లబ్దిదారులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్లు కావాలని కోరడంతో తప్పకుండా ఏర్పాటు చేస్తానని వారికి తెలిపారు.



గుమ్మడవల్లి లో నూతనంగా నిర్మించిన దేవాలయంలో అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ ఐనాల సత్యనారాయణా చార్యులు(మునకుళ్ళ) వారి ఆధ్వర్యంలో బయ్యన్న గూడెం వాస్తవ్యులు బ్రహ్మశ్రీ విశ్వనాధుని రామాచార్యులు పర్యవేక్షణలో గ్రామస్థుల నడుమ అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీశ్రీశ్రీ శీత లాంబా దేవి(బొడ్రాయి), శ్రీ గంగానమ్మ తల్లి, పోతురాజులు, జీవ ధ్వజ స్తంభం ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అదే గ్రామంలో ఒక వార్డ్ లో మంచి నీరు రావట్లేదు అని తెలపడంతో సంబంధిత అధికారితో మాట్లాడి మంచి నీరు అందే విధంగ చేస్తానని తెలిపారు. వర్షాకాలం వస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందు తగు జాగ్రత్తలు పాటించాలని ఏఎన్ఎంలకు సూచించారు. వినాయకపురం కాలనీలో దిడ్డి వీరబాబు – నాగ జయలక్ష్మి దంపతుల కుమారుడు దినేష్ వర్మ వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. ఆయన వెంట ఎం.పి.పి శ్రీరామ మూర్తి, జెడ్.పి.టి.సి వరలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మారాయిగూడెంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-దుమ్ముగూడెం

మండలంలోని మారాయిగూడెం గ్రామంలో గురువారం దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో వైద్యాధికారి పుల్లా రెడ్డి ఆధ్వర్యంలో 54 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో ఆరుగురిని జ్వరపీడితులుగా గుర్తించి వారి నుండి రక్తపూత నమూనాలు సేకరించి పరీక్షించగా నార్మల్ ఫీవర్‌గా తేలినట్లు వైద్యాధికారి తెలిపారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ దోమలు పెరిగే స్థలాలను గుర్తించి వాటి నిర్మూలన కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు, వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలపడంతో పాటు వ్యాధుల పై అవగాహన కల్పించారు. కూలర్లు, ఫ్రిజ్‌లు, ప్లాస్టిక్ తొట్లలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించడం .జరుగుతుందని ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్య శిభిరంతో పిహెచ్‌సి సిబ్బందితో పాటు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నాటి చంద్రబాబు విజన్‌నే నేటి తెలంగాణలో ఐటీ ప్రగతి

చంద్రబాబు నిర్మించిన కరకట్టే భద్రాచలానికి శ్రీరామరక్ష

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

1999 నుండి 2004 కాలంలో చంద్రబాబు ఒక విజన్‌తో హైదరాబాదులో ఐటీని స్థాపించి నేడు తెలంగాణలో ఐటీ రంగా అభివృద్ధికి బీజం వేశాడని భద్రాచలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎస్కే అజీమ్ స్పష్టం చేశారు. తెలంగాణ అవతరణ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా షేక్ అజీమ్ నవ తెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఒక విజన్ ఉన్న నేత చంద్రబాబు నాయుడు కాబట్టే ఆ రోజుల్లో హైదరాబాద్ వంటి మహానగరానికి అమెరికా అధ్యక్షుడు సైతం తీసుకొచ్చి తెలుగు రాష్ట్రాలకి ఐటీని పరిచయం చేశాడని అన్నారు. భవిష్యత్తు తరాలకు ఉద్యోగ కల్పన లక్ష్యంగా చంద్రబాబు నాయుడు పనిచేశాడని గుర్తు చేశారు. ఎప్పటికైనా భద్రాచలం ప్రాంతం ముంపుకి గురయ్యే పరిస్థితి ఉందని ముందే ఊహించిన చంద్రబాబు భద్రాచలంలో కరకట్ట నిర్మించి భద్రాచల పట్టణానికి శ్రీరామరక్ష వంటి వలయాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. ఆనాడు చంద్రబాబు నాయుడు కరకట్ట నిర్మించకపోతే ఇప్పుడున్న భద్రాచలం పట్టణం ఎప్పుడో జల సమాధి అయి ఉండేదని ఆయన ఈ సందర్భంగా అన్నారు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా చంద్రబాబు నిర్మించిన కరకట్టను ఎత్తు పొడవు పెంచి భద్రాచలం రక్షించాల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. భద్రాచలం అభివృద్ధికి వెయ్యి కోట్లు కేటాయిస్తానన్న ముఖ్యమంత్రి హామీ ఆచరణలో కనిపించడం లేదని విమర్శించారు. గత సంవత్సరం భద్రాచలం పర్యటనకు వచ్చిన చంద్రబాబు నాయుడు కరకట్టను పరిశీలించి వెంటనే కరకట్ట ఎత్తు పొడవు పెంచేందుకు ప్రభుత్వం పూనుకోవాలని డిమాండ్ చేసిన విషయం ఈ సందర్భంగా అజీమ్ గుర్తు చేశారు. రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్లో తిరిగి తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి రావటంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలుగుదేశం పార్టీ తెలంగాణ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నాయకత్వంలో ఒక నిర్ణయాత్మక శక్తిగా అవతరించబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. యువ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర దేశ రాజకీయాలలో చరిత్ర సృష్టించబోతుందని ఆయన ఈ సందర్భంగా నవతెలంగాణతో స్పష్టం చేశారు.



ఉపాధి కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

ప్రజా సంఘాల నాయకులు మర్మం చంద్రయ్య, వంశీకృష్ణ

నవతెలంగాణ-దుమ్ముగూడెం

ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మర్మం చంద్రయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గంగోలు చెరువులో పనులు నిర్వహిస్తున్న పని ప్రదేశాన్ని సందర్శించి ములకపాడు, లక్ష్మీనగరం గ్రామాలకు చెందిన ఉపాధి కూలీలతో వారు మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూలీలకు ప్రతి రోజు ఫ్లే స్లిప్‌లు అందజేయాలని, ఫోటోలు అప్‌లోడ్ చేయడంతో పాటు 333 జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా అలవెన్స్‌లు తిరిగి కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ములకపాడు సర్పంచ్ కల్లూరి దేవి, కల్లూరి లక్ష్మయ్య, పొడియం బాలరాజు, గోపాలకృష్ణ, సేటు, పాపారావు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

దళిత జాతిపై దాడిని సహించం

బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

నవతెలంగాణ-కొత్తగూడెం టౌన్

ఖమ్మంలో ఇటీవల దళిత యువకుడు చీకటి కార్తీక్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడి చేసిన బీఆర్ఎస్ గుండాలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి రోజున పాల్వంచ పట్టణానికి చెందిన దళిత యువకుడు చీకటి కార్తీక్‌పై టిఆర్ఎస్ గుండాలు విచక్షణ రహితంగా దాడులు చేశారన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి జిల్లా ఇన్‌చార్జీ మంత్రి పువ్వాడ అజయ్‌ను విమర్శించారనే నెపంతో దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. దాడి జరిగి క్షతగాత్రుడైన బాధితుడికి అండగా ఉండాల్సిన స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు విలేకరుల సమావేశం పెట్టి మంత్రి పువ్వాడ జోలికి వస్తే ఊరుకునేది లేదని చెప్పడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శమన్నారు.

తపాల కార్యాలయాల్లో ఆధార్ నమోదు

చుంచుపల్లి : ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం తపాల కార్యాలయాలలో ఆధార్ నమోదుకు అవకాశం ఏర్పాటు చేసిందని కొత్తగూడెం అసిస్టెంట్ పోస్ట సూపరింటెండెంట్ రంజిత్ కుమార్ చౌదరి గురువారం ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెం ప్రధాన తపాలా కార్యాలయం, ఇల్లందు తపాల కార్యాలయాలలో ఆధార్ నమోదు కేంద్రాలు ప్రారంబించడం జరిగిందని చెప్పారు. ఈ కేంద్రాలలో ఆధారు సవరణలు (అడ్రస్ మార్పు పుట్టిన తేదిలలో తేడాలు ఉన్నచో సరైన ఆధారాలు సమర్పించిన యెడల సరి చేసుకొనుట, ఆదార్ కార్డు లేని వారికి కొత్త ఆధార్ కార్డు నమోదు చేయుట, ఆదార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింక్ చేయుట వంటివిచేయుట జరుగుతుందని తెలిపారు. కావున ప్రజానీకం ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని రంజిత్ కుమార్ చౌదరి కోరారు.

















భోళా మానియా మొదలైంది


చిరంజీవి

చిరంజీవి ప్రస్తుతం మెహర్ రమేష్ దర్శకత్వంలో నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళా శంకర్'. రామబ్రహ్మం సుంకర అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భోళా మానియా ఈనెల 4న విడుదలయ్యే మొదటి సింగిల్‌తో ప్రారంభమవుతుంది. చిరంజీవి అల్ట్రా-మోడ్రన్ అవతార్‌లో ఉన్న స్టైలిష్ పోస్టర్ ద్వారా మేకర్స్ అనౌన్స్ చేసినట్లు నేడు (శుక్రవారం) పాట ప్రోమోను విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి మహతి స్వర సాగర్ సంగీతం అందించారు. జూన్ నెలాఖరుకు సినిమా చిత్రీకరణ మొత్తం పూర్తవుతుంది. సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఈ చిత్రంలో తమన్నా కథానాయికగా నటిస్తుండగా, చిరంజీవి సిస్టర్‌గా కీర్తి సురేష్ కనిపించనుంది. సుశాంత్ ఈ సినిమాలో లవర్ బాయ్ పాత్రలో కనిపించనున్నారు. ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది.రఘుబాబు, రావు రమేష్, మురళీ శర్మ, రవిశంకర్, వెన్నెల కిషోర్, తులసి, ప్రగతి, శ్రీముఖి, బిత్తిరి సత్తి, సత్య, గెటప్ శ్రీను, రష్మి గౌతమ్, ఉత్తేజ్, ప్రభాస్ శీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి స్క్రీన్ ప్లే, దర్శకత్వం: మెహర్ రమేష్, నిర్మాత: రామబ్రహ్మం సుంకర, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కిషోర్ గరికిపాటి, సంగీతం: మహతి స్వర సాగర్, డీవోపీ: డడ్లీ, ఎడిటర్: మార్తాండ్ కె వెంకటేష్, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, కథా పర్యవేక్షణ: సత్యానంద్, డైలాగ్స్: తిరుపతి మామిడాల, ఫైట్ మాస్టర్స్: రామ్-లక్ష్మణ్, దిలీప్ సుబ్బరాయన్, కాచే కంపాక్డీ, కొరియోగ్రఫీ: శేఖర్ మాస్టర్.



















Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886